PRAJASAKTI Regd.No. 15795/68

సిటీ◆

ప్రజాశక్తి

ప్రతి అక్షరం ప్రజల పక్షం

Published from Vijayawada, Visakhapatnam, Kurnool, Tirupathi, Rajahmundry, Srikakulam, Ongole and Ananthapuramu

సంపుటి : 45 సంచిక : 51 | విజయవాడ, ఆదివారం 21 సెప్టెంబర్ 2025 | 8 + 8 పేజీలు + స్నేహ వెల : 7.00

Vol No | Vijayawada, Sunday 21 September 2025 | Rs



మంధాన మెరుపు శతకం

- మూడో వన్డేలో టీమిండియా 43పరుగుల తేడాతో ఓటమి

8

మోహన్‌లాల్‌కు దాదా సాహెబ్ ఫాల్కే పురస్కారం



- మోడీ, విజయన్ శుభాకాంక్షలు

న్యూఢిల్లీ : మలయాళ అగ్ర కథానాయకుడు మోహన్‌లాల్‌ను అత్యంత ప్రతిష్టాత్మక దాదా సాహెబ్ ఫాల్కే అవార్డు వరించింది. సినీ రంగానికి ఆయన చేసిన సేవలను గుర్తించి కేంద్ర ప్రభుత్వం ఈ అవార్డును ప్రకటించింది. శనివారం కేంద్ర సమాచార, ప్రసారశాఖ ఈ విషయాన్ని తెలియజేస్తూ ఎక్స్ వేదికగా పోస్టు పెట్టింది. 2023 సంవత్సరానికి గానూ మోహన్‌లాల్ దాదా సాహెబ్ ఫాల్కే అవార్డు అందుకోనున్నారు. నటుడు, దర్శకుడు, నిర్మాతగా భారతీయ చలన చిత్రరంగానికి ఆదర్శవంతమైన సేవలను అందించారని పేర్కొంది. మోహన్‌లాల్ అద్భుత ప్రతిభ, వైవిధ్యం, కృషి, పట్టుదల భారతీయ సినీ చరిత్రలో సువర్ణాక్షరాలతో లిఖించదగ్గ అధ్యాయమని కొనియాడింది. ఈ నెల 23న జరిగే 71వ నేషనల్ ఫిల్మ్ అవార్డ్స్ ప్రదానోత్సవంలో మోహన్‌లాల్ ఈ అవార్డును అందుకోనున్నారు.

మోహన్‌లాల్ ఇప్పటివరకూ ఆరు జాతీయ అవార్డులు గెలుచుకున్నారు. ఉత్తమ నటుడిగా రెండు, నాలుగు విభాగాల్లో స్పెషల్ జ్యూరీ అవార్డులు కైవసం చేసుకున్నారు. నిర్మాతగా 'వానప్రస్థానం' చిత్రానికి మరో అవార్డు లభించింది. కేరళ రాష్ట్ర అవార్డులు, ఫిలిం ఫేర్ అవార్డులు ఆయనకు కొత్తేమీ కాదు. సినిమాకు చేసిన సేవలకు గుర్తుగా భారత ప్రభుత్వం పద్మశ్రీ, పద్మ భూషణ్ అవార్డులతో సత్కరించింది. ఇప్పుడు దాదా సాహెబ్ ఫాల్కే అవార్డు ఆయన గౌరవాన్ని మరింత పెంచింది.

ప్రధాని నరేంద్రమోడీ, కేరళ ముఖ్యమంత్రి పినరయి విజయన్ తదితరులు మోహన్‌లాల్‌కు శుభాకాంక్షలు తెలిపారు. మలయాళంతోపాటు తెలుగు, తమిళ, కన్నడ, హిందీ చిత్రాల్లోనూ అద్భుతమైన పాత్రలను పోషించారని, ఎంతో స్ఫూర్తిని నింపారని ప్రధాని పేర్కొన్నారు. మోహన్‌లాల్‌కు అవార్డు లభించడం మలయాళ చిత్ర పరిశ్రమకే కాకుండా దేశానికే గర్వకారణమని విజయన్ పేర్కొన్నారు.

జూన్‌కు ప్లాస్టిక్ రహిత రాష్ట్రం

2027 నాటికి పోలవరం పూర్తి చేసి జాతికి అంకితం

చెత్తనే కాదు... చెత్త రాజకీయాలనూ శుభ్రం చేయాలి

- వరికపూడిశెల పూర్తి చేసి పల్నాడు పల్లెలకు తాగు, సాగు నీరు
- 'స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర'లో సిఎం చంద్రబాబు
- పారిశుధ్య కార్మికులతో కలిసి వ్యర్థాల తొలగింపు



మాచర్లలో చెరువు గట్టు వద్ద ఉన్న చెత్తను తొలగిస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబు

ప్రజాశక్తి- పల్నాడు జిల్లా

పేదరికంలేని సమాజం, ప్రజలకు స్వచ్ఛమైన గాలి, నీరు, పౌష్టికాహారం అందజేయడమే తన లక్ష్యమని, ఇందుకోసం ప్లాస్టిక్ భూతాన్ని తరిమికొట్టి 2026 జూన్ నాటికి కాలుష్య, ప్లాస్టిక్ రహితంగా రాష్ట్రాన్ని తీర్చిదిద్దుతామని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్నారు. చెత్తనే కాదు... చెత్త రాజకీయాలనూ లేకుండా చేస్తామని ప్రకటించారు. స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో భాగంగా పల్నాడు జిల్లా మాచర్లకు శనివారం వచ్చిన ఆయనకు హెలిప్యాడ్ వద్ద మంత్రులు గొట్టిపాటి రవి కుమార్, పి.నారాయణ, ఎంపి లావు శ్రీకృష్ణ దేవరాయలు, జెడ్‌పి చైర్‌పర్సన్ హెని క్రిష్టీనా, జిల్లా కలెక్టర్ కృతిక శుక్లా, ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానంద రెడ్డి, టిడిపి పల్నాడు జిల్లా అధ్యక్షులు కొమ్మాలపాటి శ్రీధర్, టిడిపి రాష్ట్ర కార్యదర్శి నల్లపాటి రామచంద్ర ప్రసాద్ తదితరులు ఘన స్వాగతం పలికారు. అనంతరం చెరువు గట్టు, పరిసర ప్రాంతాల్లో బహిరంగంగా ఉన్న చెత్తను, గట్టు వద్ద పేరుకుపోయిన వ్యర్థాలను మున్సిపల్ కార్మికులతో కలిసి ముఖ్యమంత్రి తొలగించారు. స్టాళ్లను సందర్శించి సఫాయి కార్మికులు, వైద్య సిబ్బందితో మాట్లాడి వారి కష్టసుఖాలు అడిగి తెలుసుకున్నారు. డ్వాక్రా మహిళా సంఘాలకు రూ.52 కోట్ల మెగా చెక్కు అందజేశారు. అనంతరం ప్రజావేదిక సభలో ముఖ్యమంత్రి మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో లక్షల మెట్రిక్ టన్నుల చెత్త నిల్వలు పేరుకుపోయాయని తెలిపారు. చెత్త ఎత్తకుండా చెత్త పన్ను వేశారని విమర్శించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే చెత్త పన్ను ఎత్తివేశామని, పేరుకుపోయిన చెత్తను తొలగిస్తున్నామని తెలిపారు. 2027 నాటికి పోలవరం పూర్తి చేసి జాతికి అంకితం చేస్తామని ప్రకటించారు. వంశధార, గోదావరి, కృష్ణా, పెన్నా నదులను అనుసంధానిస్తామన్నారు. ఇప్పటికే గోదావరి, కృష్ణా నదులను అనుసంధానించామని, త్వరలో గోదావరి, వంశధార నదులను అనుసంధానం చేసి పెన్నాను కలిపి రాష్ట్రంలో ప్రతి ఎకరాకు సాగు నీరు అందిస్తామని వివరించారు. 1.25 లక్షల ఎకరాలకు సాగు నీరు, వంద గ్రామాలకు తాగునీరు అందించే పల్నాడు ప్రజల ఆరు దశాబ్దాల కలగా ఉన్న వరికపూడిశెల ఎత్తిపోతల పథకాన్ని పూర్తి చేస్తామని, పల్నాడు ప్రాంతాన్ని సస్య శ్యామలం చేస్తామని అన్నారు. మొదటి దశలో 1.54 టిఎంసిలు, 2వ దశలో 6.32 టిఎంసిల నీటి సామర్థ్యంతో నిర్మిస్తామని తెలిపారు. మిర్చి రైతుల విజ్ఞప్తి మేరకు మిర్చి బోర్డు ఏర్పాటు చేస్తామన్నారు.

2న 16 విభాగాల్లో 52 రాష్ట్ర స్థాయి, 1,421 జిల్లా స్థాయి స్వచ్ఛాంధ్ర అవార్డులు ప్రదానం

వచ్చే నెల రెండున 16 విభాగాల్లో 52 రాష్ట్ర స్థాయి, 1,421 జిల్లా స్థాయి స్వచ్ఛాంధ్ర అవార్డులు ప్రదానం చేస్తామని చంద్రబాబు తెలిపారు. చెత్త నుంచి విద్యుత్తు, కంపోస్టు తయారు చేస్తున్నామని, ఇంటింటి చెత్త సేకరణకు ఎలక్ట్రిక్ వాహనాలు ప్రవేశపెడుతున్నామని అన్నారు. విశాఖ, గుంటూరులో వేస్ట్ ఎనర్జీ ప్లాంట్లు పనిచేస్తున్నాయని, త్వరలో రాజమండ్రి, నెల్లూరు, కడప, కర్నూలులో కూడా ఇటువంటి ప్లాంట్లను ఏర్పాటు చేస్తామని ప్రకటించారు. పారిశుధ్య కార్మికుల ఆరోగ్యం కోసం సఫాయిమిత్ర సురక్షిత శిబిరాలు, సంక్షేమ పథకాలు, పట్టణ పారిశుధ్య కార్మికులకు మిగతా 7లో


'జిఎస్‌టి' తగ్గింపు సరుకుల వారీ ప్రకటించాలి

- సిపిఎం డిమాండ్

3

కొలువు వీసా @ రూ.కోటి

- హెచ్1బి ఫీజు భారీగా పెంచిన ట్రంప్
- ఏడాది రుసుం రూ.88 లక్షలు
- చెదిరిపోనున్న అమెరికా కలలు



వాషింగ్టన్ : నిపుణులైన విదేశీయులకు అమెరికా జారీ చేసే హెచ్ -1బి కేటగిరి వీసాల ఫీజులను అందనంత భారీగా పెంచేశారు. ఇప్పటి వరకు రూ.88 వేలు (వెయ్యి డాలర్లు)గా ఉన్న వార్షిక ఫీజు ఒకేసారి రూ.88 లక్షల (లక్ష డాలర్లు)కు పెంచారు. ఇందుకు సంబంధించిన కార్యనిర్వాహక ఆదేశాల దస్త్రంపై దేశాధ్యక్షులు డొనాల్డ్ ట్రంప్ శనివారం నాడు సంతకం చేశారు. కొత్త ఫీజులు 24 గంటల్లోనే అమల్లోకి వస్తాయని ఆయన తెలిపారు. వార్షిక ఫీజు రూ.88 లక్షలకు చేరడంతో మిగిలిన ఖర్చులు కనీసంలో కనీసం రూ.12 లక్షలు వేసుకున్నా..అమెరికాలో కొలువు సాధించాలనుకునే యువతకు కోటి రుపాయాలు ఖర్చు అవుతాయని నిపుణులు విశ్లేషిస్తున్నారు. ప్రస్తుతం భారత ఐటి నిపుణులు అమెరికాలో అందుకుంటున్న వార్షిక వేతనాల సగటుతో పోలిస్తే ఈ మొత్తం చాలా ఎక్కువ. దాదాపు 60 శాతం వరకు ఎక్కువే అవుతుందని నిపుణులు అంచనా. అందువల్ల ట్రంప్ నిర్ణయం కారణంగా భారత ఐటి పరిశ్రమపై పిడుగుపట్టినట్లు అయ్యిందని, ఆదాయాలు భారీగా పడిపోతాయని, అమెరికాలో ఐటి కొలువు చేయాలన్న భారత యువత కలలు చెదిరిపోతాయని వారు ఆందోళన వ్యక్తం చేశారు. వాస్తవానికి హెచ్ 1బి వీసాలు అనేవి ..ప్రపంచ దేశాల్లోని నిపుణులైన యువతను తక్కువ వేతనంతో శ్రమదోపిడి చేసేందుకు తీసుకొచ్చిన ప్రత్యేక కేటగిరి వీసాలు. వీటి కారణంగా స్థానిక అమెరికన్లకు ఉద్యోగాల్లేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఎప్పటి నుంచి వున్న ఒక వాదన. ప్రపంచ దేశాలకు చెందిన నిపుణులను ఆకర్షించడానికి హెచ్1బి వీసా కార్యక్రమం దోహద పడుతోందని ఒకప్పటి ట్రంప్ మద్దతుదారుడు, టెస్లా అధినేత ఎలన్ మస్క్ సహా పలువురు అభిప్రాయపడు తున్నారు. కాగా ఇమ్మిగ్రెంట్లకు ఫాస్ట్-ట్రాక్ వీసాలు జారీ చేయడానికి ట్రంప్ కొత్తగా 'గోల్డ్ కార్డు'లు ప్రవేశపెట్టబోతున్నారు. అయితే ఇందుకు కనీస ఫీజును మిలియన్ పౌండ్లుగా నిర్ణయించారు.

నిర్ణయం కంపెనీదే

ట్రంప్ ఆదేశాలు ఆదివారం నుంచి అమలులోకి వస్తాయి. ఇది కొత్త అభ్యర్థనలకు మిగతా 7లో

భారత ఐటి కంపెనీలపై తీవ్ర ప్రభావం

- హెచ్-1బి వీసాల ఫీజు పెంపుతో నష్టమే
- టెక్ పరిశ్రమ నాస్కామ్ ఆందోళన

7



మాట్లాడుతున్న శ్రీనివాసరావు, చిత్రంలో కెఎస్ లక్ష్మణరావు తదితరులు

మోడీ గెలుపు కోసమే..

ఓట్ల కుంభకోణంపై వి. శ్రీనివాసరావు

తొలగింపు కుట్రలను అడ్డుకోవాలని పిలుపు

ప్రజాశక్తి- గుంటూరు

బీహార్ మాదిరిగా ఓట్ల తొలగింపు ప్రమాదం ఆంధ్రప్రదేశ్‌కు, ఇతర రాష్ట్రాలకూ ఉందని, అభ్యుదయ, ప్రజాస్వామ్య శక్తులు ఐక్యంగా ఈ కుట్రలను అడ్డుకోవాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు పిలుపునిచ్చారు. మోడీ ప్రభుత్వం ఎన్నికల్లో గెలవడానికి ఓట్ల కుంభకోణానికి పాల్పడుతోందన్నారు. అంబేద్కర్, పూలే, జాషువా, పెరియార్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో శనివారం గుంటూరులోని జాషువా విజ్ఞాన కేంద్రంలో 'రాజ్యాంగం - ఎన్నికల కమిషన్ - బీహార్ ఓటు పరిణామాలు' అనే అంశంపై సభ నిర్వహించారు. ముఖ్యవక్తగా హాజరైన వి.శ్రీనివాసరావు మాట్లాడుతూ ట్రంప్ బయట నుండి దేశంపై ఆర్థిక దాడి చేస్తుంటే, మోడీ అంతర్గతంగా ప్రజాస్వామ్యంపై దాడి చేస్తున్నారని విమర్శించారు.

గతంలో వెతికివెతికి ఓటు చేర్పించిన ఎన్నికల కమిషన్ (ఇసి)... ఇప్పుడు ఓట్లు తొలగిస్తోందని, ఓటు కోసం తల్లిదండ్రుల పుట్టుపూర్వోత్తరాలు అడగడం విడ్డూరంగా ఉందని అన్నారు. బీహార్‌లో 64 లక్షల ఓట్లు తొలగించడం చూస్తే గత మూడు దఫాలుగా మోడీ ఎలా గెలిచారో అర్థం అవుతోందని వివరించారు. ఎన్నికల కమిషన్‌లో జవాబుదారీతనం లోపించిందన్నారు. ఒకవైపు వికసిత్ భారత్ అని మోడీ చెబుతున్నారని, కానీ, మోడీ చర్యలతో విధ్వంస భారత్ అవుతోందని పేర్కొన్నారు. పేదలు, వలస కార్మికులే ఎక్కువగా ఓటు హక్కు కోల్పోయారన్నారు. రాష్ట్రంలో అధికార, ప్రతిపక్ష పార్టీలు మోడీ భజన చేస్తున్నాయని, తానే ఒకప్పుడు చక్రం తిప్పానన్న చంద్రబాబు... ఇప్పుడు ఢిల్లీ చుట్టూ తిరుగుతున్నారని ఎద్దేవాచేశారు. మోడీని నమ్ముకుంటే ప్రాంతీయ పార్టీలు గల్లంతు అవుతాయనే విషయాన్ని గుర్తించాలని హితవు పలికారు.

విశ్వాస సంక్షోభం ఎదుర్కొంటున్న ఇసి

మాజీ ఎమ్మెల్సీ కెఎస్ లక్ష్మణరావు మాట్లాడుతూ ఇసి విశ్వాస సంక్షోభం ఎదుర్కొంటోందన్నారు. ఎన్నికల కమిషనర్ జ్ఞానేష్ కుమార్... మోడీ ఏజెంట్ అని విమర్శించారు. ఓటు హక్కు కోసం ఇసి 11 రకాల పత్రాలు అడగడం సరికాదన్నారు. ఓటు నమోదు పేరుతో బీహార్‌లో మోడీ, ఇసి పరోక్షంగా ఎన్ఆర్‌సి అమలు చేస్తుండడం తగదని తెలిపారు. 2024 ఎన్నికల్లో పెద్ద సంఖ్యలో సీట్లు తగ్గడానికి కారణమైన యుపి, బీహార్‌లో ఎలాగైనా గెలవాలనే ఈ విధమైన కుట్రలు చేయడం దారుణమన్నారు. పౌర హక్కుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలకా చంద్రశేఖర్ మాట్లాడుతూ మోడీ అధికారానికి వచ్చిన నాటి నుండి అనేక రంగాలను విధ్వంసం చేశారని, ఇప్పుడు ఎన్నికల వ్యవస్థ వంతు వచ్చిందన్నారు. దేశంలో యథేచ్ఛగా హక్కుల విధ్వంసం జరుగుతోందని వివరించారు. ప్రతిపక్షాల విమర్శలపై ఇసి బాధ్యతాయుతమైన సంస్థగా కాకుండా ఒక రాజకీయ పార్టీగా వ్యవహరిస్తోందని విమర్శించారు. ఐలు రాష్ట్ర కార్యదర్శి నర్రా శ్రీనివాసరావు మాట్లాడుతూ బీహార్‌లో పూర్తయిన రివిజన్‌ను మళ్లీ చేపట్టి దాదాపు తొమ్మిది శాతం ఓట్లు తొలగించడం దుర్మార్గమన్నారు.

సహజ న్యాయసూత్రాలకు విరుద్ధంగా ఇసి వ్యవహరిస్తోందని వివరించారు. ఓటు తొలగించేటప్పుడు నోటీసులు ఇవ్వలేదని, తొలగింపు జాబితాను ప్రకటించలేదని, కనీసం తొలగింపు కారణం కూడా చెప్పకపోవడం అత్యంత అప్రజాస్వామికమని అన్నారు. ఎపి ట్రాన్స్‌కో రిటైర్డ్ డిఇ ఎస్.ప్రకాష్ మాట్లాడుతూ అంబేద్కర్ రాజ్యాంగంలో కల్పించిన ఓటు హక్కును కాపాడుకోవడానికి అందరూ ఐక్యంగా పోరాడాలని కోరారు. సభకు ఫౌ విల్సన్ అధ్యక్షత వహించారు. నల్లపు నీలాంబరం తదితరులు పాల్గొన్నారు.

ఐసిడిఎస్ పరిరక్షణకు

మరో జాతీయ స్థాయి పోరాటం

- ఐక్య ఉద్యమాల ద్వారానే హక్కుల సాధన
- లబ్ధిదారుల సంఖ్య తగ్గించేందుకే ఎఫ్‌ఆర్‌ఎస్ నిబంధన : ఎఆర్ సింధు
- ఉత్తేజ భరితంగా ప్రారంభమైన అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ 11వ రాష్ట్ర మహాసభ



మహాసభలో మాట్లాడుతున్న ఎఆర్ సింధు

ప్రజాశక్తి - ఒంగోలు సిటీ

ఐసిడిఎస్ పరిరక్షణకు మరో జాతీయ స్థాయి ఐక్యపోరాటం చేపట్టాలని ఆల్ ఇండియా ఫెడరేషన్ ఆఫ్ అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ జాతీయ ప్రధాన కార్యదర్శి ఎఆర్ సింధు పిలుపునిచ్చారు. లబ్ధిదారుల సంఖ్య తగ్గించే కుట్రలో భాగంగా ఎఫ్‌ఆర్‌ఎస్‌లాంటి నిబంధనలను కేంద్ర ప్రభుత్వం తెచ్చిందన్నారు. రెండు రోజులపాటు జరగనున్న ఎపి అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ (సిఐటియు అనుబంధం) 11వ రాష్ట్ర మహాసభ ఒంగోలులోని కాపు కల్యాణ మండపంలో శనివారం ఉత్తేజభరితంగా ప్రారంభమైంది. సంఘం రాష్ట్ర అధ్యక్షులు జి.బేబీరాణి అధ్యక్షత వహించారు. మహాసభలో సింధు మాట్లాడుతూ రాష్ట్రంలో గత మూడేళ్లలో అంగన్‌వాడీలు నిర్వహించిన ఉద్యమాలు అనేక ఫలితాలు సాధించినట్టు వివరించారు. ఎస్మాలాంటి నిర్బంధాలను ఎదురొడ్డి 42 రోజులపాటు సమరశీల పోరాటం నిర్వహించి పలు జిఒలను సాధించి స్ఫూర్తిదాయకంగా నిలవడం పట్ల సంఘం ఎపి కమిటీకి అభినందనలు తెలిపారు. దేశంలోని వివిధ రాష్ట్రాల్లో నిర్వహించిన అంగన్‌వాడీల పోరాటాలను ఉదాహరించారు. జులై తొమ్మిదిన గుజరాత్‌లో పోరాడి అంగన్‌వాడీ కార్యకర్తకు రూ.26 వేలు, హెల్పర్‌కు రూ 20 వేల వేతనం సాధించుకున్నారని వివరించారు. కోర్టు ద్వారా గ్రాట్యూటీ పొందడం పోరాట ఫలితమేనని తెలిపారు. ఆంధ్రప్రదేశ్ సహా పలు రాష్ట్రాల్లో అంగన్‌వాడీలకు శ్రమకు తగ్గ వేతనం లభించడం లేదన్నారు. అంగన్‌వాడీల సమస్యల పరిష్కారంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నాయని తెలిపారు. మోడీ అధికారం మిగతా 7లో

రాష్ట్ర వ్యాప్తంగా నేడు భారీ వర్షాలు

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

దక్షిణ కోస్తాంధ్ర నుంచి మహారాష్ట్ర వరకు ద్రోణి విస్తరించి ఉన్న నేపథ్యంలో రాష్ట్ర వ్యాప్తంగా ఈ నెల 21న కొన్ని ప్రాంతాల్లో భారీ వర్షాలు పడే అవకాశం ఉందని విపత్తుల నిర్వహణ సంస్థ ఎమ్‌డి ప్రఖర్‌జైన్ శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఆదివారం ప్రకాశం, నెల్లూరు, కర్నూలు, శ్రీసత్యసాయి, వైఎస్ఆర్ కడప, అన్నమయ్య, చిత్తూరు, తిరుపతి జిల్లాల్లో అక్కడక్కడ పిడుగులతో కూడిన మోస్తరు నుంచి భారీ వర్షాలు పడే అవకాశముందని తెలిపారు. అల్లూరి సీతారామరాజు, విశాఖపట్నం, అనకాపల్లి, కాకినాడ, అంబేద్కర్ కోనసీమ, తూర్పు గోదావరి, పశ్చిమగోదావరి, ఏలూరు, కృష్ణా, ఎన్‌టిఆర్, గుంటూరు, బాపట్ల, పల్నాడు, నంద్యాల, అనంతపురం జిల్లాల్లో కొన్నిచోట్ల పిడుగులతో కూడిన తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు పడే అవకాశం ఉందన్నారు. శనివారం సాయంత్రం 6 గంటలకు కాకినాడ జిల్లా రాయభూపాలపట్నంలో 74.2 మిల్లీ మీటర్లు, రౌతులపూడిలో 57.7 మిల్లీమీటర్లు, నెల్లూరు జిల్లా ఉలవపాడులో 52, అంబేద్కర్ కోనసీమ జిల్లా సఖినేటిపల్లిలో 49.7 మీటర్లు చొప్పున వర్షపాతాలు నమోదయ్యాయి.


9 మంది ఐఎఎస్‌లకు పోస్టింగ్

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

రాష్ట్రంలో తొమ్మిదిమంది ఐఎఎస్ అధికారులను ప్రభుత్వం బదిలీ చేసింది. ఈ మేరకు శనివారం జిఓఆర్‌టి నెంబరు 1739ని విడుదల చేసింది. పోస్టింగ్ కోసం వెయింటింగ్ లో ఉన్న ఎస్ నాగలక్ష్మిని ఎపి జెన్‌కో మేనేజింగ్ డైరెక్టరుగా నియమించారు. ఆ బాధ్యతల్లో ఉన్న కెవిఎన్ చక్రధర్‌బాబును బదిలీ చేశారు. పి ప్రశాంతిని రీహాబిలిటేషన్ అండ్ రీ సెటిల్‌మెం ట్ డైరెక్టరుగా, బిఆర్ అంబేద్కర్‌ను రిజిస్ట్రేషన్ అండ్ స్టాంప్స్ ఇన్‌స్పెక్టర్ జనరల్‌గా నియమిం చారు. ఎఫ్‌ఎసిగా ఉన్న జి వీరపాండియన్‌ను అదనపు బాధ్యతల నుంచి ఉపసంహరించారు. వెయిటింగ్‌లో ఉన్న శ్రీధర్ చామకూరిని డైరెక్టర్ ఎక్సైజ్ అండ్ ప్రొహిబిషన్‌గా, అమిలినేని భార్గవతేజను ఎపిసిఆర్‌డిఎ అదనపు కమిషనరుగా నియమించారు. ఆ బాధ్యతల్లో ఉన్న మల్లారపు నవీన్‌ను కృష్ణా జిల్లా జెసిగా నియమించారు. వెయిటింగ్‌లో ఉన్న కట్టా సింహాచలంను ఖాదీ విలేజ్ ఇండస్ట్రీస్ బోర్డు సిఇఒగా, మోగిలి వెంకటేశ్వర్లును నెల్లూరు జిల్లా జెసిగా నియమించారు. బిసి వెల్ఫేర్ డైరెక్టరుగా ఉన్న మల్లికార్జున్‌ను ఎపి స్టేట్ ఎలక్షన్ కమిషన్ సెక్రటరీగా నియమించారు.

భూములిచ్చి తీరాలి!

- కుప్పంలో బలవంతపు భూసేకరణ
- 650 ఎకరాలపై డ్రోన్ 'కన్ను'
- వ్యతిరేకిస్తున్న అన్నదాతలు



పరిశ్రమల కోసం తీసుకుంటున్న భూములు

ప్రజాశక్తి - తిరుపతి బ్యూరో

కుప్పం నియోజకవర్గంలో అభివృద్ధి పేరుతో భూపందేరానికి టిడిపి కూటమి ప్రభుత్వం తెరదీసింది. 2013 భూసేకరణ చట్టానికి తూట్లు పొడుస్తూ ఎటువంటి గ్రామసభ జరపకుండానే భూములను తీసుకునేందుకు 650 ఎకరాలపై డ్రోన్ 'కన్ను' పడింది. ఉన్న భూమిని విమానాశ్రయానికి, హంద్రీనీవా కాల్వలకు ఇచ్చి త్యాగం చేశామని, మళ్లీ పరిశ్రమల కోసం భూములివ్వాలంటే ఎలా? అంటూ అన్నదాతలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.. హంద్రీ నీవా కాల్వ వచ్చిందని, తమ భూముల్లో బంగారు పండించుకోవచ్చని కలలు కన్న రైతన్నలకు ప్రభుత్వ భూసేకరణ వారి గుండెల్లో గునపాలు గుచ్చినట య్యింది.. రైతుల పట్టా భూముల పక్కనే వందల ఎకరాలు అసైన్డ్ భూములు ఉండడంతో ఈ భూము లను పరిశ్రమలకు అప్పగించాలని మిగతా 7లో

ఎలా బతకాలి?



ఇప్పటికే ఎయిర్‌పోర్టు కోసం రెండు ఎకరాల పొలం ఇచ్చాను. మిగిలిన ఎకరా పొలంలో సాగు చేసుకుంటు న్నాను. ఇందులో మూడు పంటలు పండించు కుంటూ జీవనం సాగిస్తున్నాను. మళ్లీ ఫ్యాక్టరీల కోసం 600 ఎకరాలు కావాలని డ్రోన్ సర్వే, సాయిల్ టెస్ట్ చేపడుతున్నారు. పంటలు పండే భూములు పోతే కుటుంబంతో ఎలా బతకాలి.

మునిరత్నం, వంకచేను

రోడ్డున పడతాం



రెండెకరాల పొలమే మా కుటుంబానికి జీవనాధారం. మా పొలం పక్కనే హంద్రీనీవా కాలువ వెళ్తుండడంతో సంతోషించాం. ఆ నీరు ద్వారా పంటలు పండించుకుంటున్నాం. ఇప్పుడు మా భూములు తీసుకుంటే రోడ్డున పడతాం. మా భూముల జోలికి రావద్దు.

వెంకటముని, మనేంద్రం

పరకామణి దొంగ వెనుక వైసిపి

- మంత్రి నారా లోకేష్

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

తిరుమల పరకామణి దొంగ వెనుక వైసిపి నేతలున్నారని మంత్రి నారా లోకేష్ విమర్శించారు. జగన్ ఐదేళ్ల పాలనలో అవినీతి రాజ్యమేలిందని, అరాచకం పెచ్చరిల్లిందని శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. దొంగలు, దోపిడీదారులు, మాఫియా డాన్లకు రాష్ట్రాన్ని కేరాఫ్ అడ్రస్‌గా జగన్ చేశారని ఆరోపించారు. గనులు, భూములు, అడవులు, సమస్త వనరులతోపాటు జనాన్ని దోచుకున్న జగన్ గ్యాంగ్ తిరుమల శ్రీవారి సొత్తునూ వదలలేదని విమర్శించారు. టిటిడి మాజీ ఛైర్మన్ భూమన కరుణాకర్ రెడ్డి అండదండలతో తిరుమల పరకామణిలో దొంగలు పడ్డారని పేర్కొన్నారు. ముడుపులు, హుండీలో వేసిన కానుకలు వందల కోట్లు రవికుమార్ దోచుకుని వెళ్లినప్పుడు భూమన కరుణాకర్ రెడ్డి, అతని మనుషులు ఏకంగా ఈ కేసును లోక్ అదాలత్‌లో రాజీ చేయడానికి ప్రయత్నించారని ఆరోపించారు. లడ్డూను కల్తీ చేశారని, అన్న ప్రసాదాన్ని భ్రష్టు పట్టించారని, తిరుమల దర్శనాలను అమ్మేసి సామాన్యులకు దర్శనం దుర్లభం చేశారని అన్నారు.

దసరా తర్వాత కోనసీమ కొబ్బరి తోటల పరిశీలన

- పవన్‌కల్యాణ్

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

కోనసీమ ప్రాంతంలోని శంకర గుప్తం మేజర్ డ్రైయిన్ వెంబడిఉన్న కొబ్బరి తోటల్లోకి సముద్రపు నీరు చేరి వేల ఎకరాలు దెబ్బతిన్నట్లు. దెబ్బతిన్న పంటలను దసరా తర్వాత స్వయంగా పరిశీలనకు వెళ్లనున్నట్లు డిప్యూటీ సిఎం పవన్‌కల్యాణ్ పేర్కొన్నారు. ఈమేరకు శనివారం ఒక ప్రకటన విడుదల చేశారు. కేశనపల్లి, కరవాక,గొల్లపాలెం, గోగన్నమఠం, శంకరగుప్తంతో పాటు 13 గ్రామాల రైతులు నష్టపోయినట్లు తమ దృష్టికి వచ్చిందని పవన్‌కల్యాణ్ పేర్కొన్నారు. ఈ విషయంపై రైతాంగంతోపాటు ఇరిగేషన్, వ్యవసాయ అధికారులు, కొబ్బరి పరిశోధన కేంద్రం శాస్త్రవేత్తలతో చర్చించనున్నట్లు ఆయన తెలిపారు.

దసరా కానుకగా ఉద్యోగులకు ఐఆర్, డిఎ

- ముఖ్యమంత్రికి పిడిఎఫ్ ఎమ్మెల్సీ గోపిమూర్తి విజ్ఞప్తి

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

ఉద్యోగ, ఉపాధ్యాయులకు దసరా కానుకగా ఐఆర్, డిఎలు ఇవ్వాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు పిడిఎఫ్ ఎమ్మెల్సీ బొర్రా గోపిమూర్తి విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు శనివారం గోపిమూర్తి ఒక ప్రకటన విడుదల చేశారు. గతంలో దసరా, దీపావళి, క్రిస్మస్, సంక్రాంతి పండగలు వస్తే కానుకల పేరుతో డిఎ, ఐఆర్, పిఆర్‌సి ఇచ్చేవారని తెలిపారు. ఇప్పుడు అటువంటి కానుకలు ఏమీ ఇవ్వడం లేదని పేర్కొన్నారు. ఉద్యోగ, ఉపాధ్యాయులు తనకు ఓటు వేస్తే మంచి పిఆర్‌సి ఇస్తానని, ఆ లోపు ఐఆర్, డిఎ బకాయిలు చెల్లిస్తానని హామీ ఇచ్చారని గుర్తుచేశారు. కాబట్టి ఈ దసరాకు కూటమి ప్రభుత్వం ఐఆర్, డిఎలు ఇస్తుందని ఉద్యోగ, ఉపాధ్యాయులు ఆశగా ఎదురుచూస్తున్నారని తెలిపారు. కనీసం ఐఆర్, పెండింగ్ డిఎలు దసరా కానుకగా ఇవ్వాలని ముఖ్యమంత్రిని కోరారు.

డిసిఎంఎస్ మాజీ ఛైర్మన్ చలపతిరావు అరెస్ట్

ప్రజాశక్తి- నెల్లూరు ప్రతినిధి

నెల్లూరు జిల్లా సహకార మార్కెటింగ్ సొసైటీ (డిసిఎంఎస్) మాజీ ఛైర్మన్, వైసిపి జిల్లా పార్టీ అధికార ప్రతినిధి చలపతిరావును శనివారం పోలీసులు అరెస్ట్ చేశారు. పోలీసులు తెలిపిన సమాచారం మేరకు...మాజీ మంత్రి నల్లపురెడ్డి ప్రసన్న కుమార్ రెడ్డి నివాసంలో ఆయనను కలిసి బయటకు వచ్చిన చలపతిరావు, తిరిగి తన స్వగృహానికి వెళుండగా దారిమధ్యలో పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఆయన అరెస్ట్‌పై అధికారిక కారణాలను పోలీసులు వెల్లడించకపోయినా, ఆయనపై పలు కేసులు నమోదు చేసి విచారణ జరుపుతున్నట్లు సమాచారం. చలపతిరావు అరెస్ట్ సమాచారం తెలిసిన వెంటనే ఆయన కుటుంబ సభ్యులు, అనుచరులు పోలీస్ స్టేషన్‌కు చేరుకుని నిరసన వ్యక్తం చేశారు. తక్షణమే చలపతిరావును విడుదల చేయాలని డిమాండ్ చేస్తున్నారు.

దొన్నుదొరకు హైడ్రో నిరసన సెగ

ప్రాజెక్టును వ్యతిరేకిస్తూ నిలదీసిన ఆదివాసీలు

ప్రజాశక్తి - హుకుంపేట, అనంతగిరి (అల్లూరి జిల్లా)

పాడేరు ఏజెన్సీలో హైడ్రో పవర్ ప్రాజెక్టులకు వ్యతిరేకంగా ఆదివాసీల ఉద్యమం తీవ్రరూపం దాల్చుతోంది. టిడిపి కూటమి నేతలు, అధికారులను ఎక్కడికక్కడ ప్రజలు నిలదీస్తున్నారు. హుకుంపేట మండలం భూర్జ పంచాయతీ మజ్జివలసలో హైడ్రో పవర్ ప్రాజెక్టు నిర్మాణ ప్రతిపాదిత గ్రామాల్లో పర్యటించేందుకు శనివారం టిడిపి అరకు నియోజకవర్గ ఇన్‌ఛార్జి, ఆర్‌టిసి విజయనగరం రీజనల్ ఛైర్మన్ దొన్నుదొర వచ్చారు. దీంతో ఆదివాసీలు ఆయనను చుట్టుముట్టారు. ఆదివాసీల జీవితాలను జల సమాధి చేసే హైడ్రో పవర్ ప్రాజెక్టులపై ఎందుకు నోరు విప్పడం లేదని ప్రశ్నించారు. సమాధానం చెప్పేవరకూ వదిలిపెట్టేది లేదని తేల్చిచెప్పారు. అరగంటపైనే పెద్దపెట్టున నినాదాలు చేస్తూ గిరిజనులు చుట్టుముట్టారు. హైడ్రో పవర్ ప్రాజెక్టు నిర్మాణం కోసం ఎవరైనా తమ ప్రాంతంలో అడుగుపెడితే ఊరుకునేది లేదని హెచ్చరించారు. ఈ సందర్భంగా స్థానికులు ఆయనకు వినతిపత్రం అందజేశారు. స్పందించిన దొన్నుదొర గిరిజనుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానన్నారు. అల్లూరి జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్‌కు ఫోన్ చేసి మజ్జివలస పరిసరాల్లో ప్రాజెక్టుల కోసం సర్వేలు నిర్వహించవద్దని కోరారు.



దొన్నుదొరను చుట్టుముట్టి నినాదాలు చేస్తున్న ఆదివాసీలు

జిఒ ప్రతులు దహనం

హుకుంపేట మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో పిసా మండల పోరం సమావేశం జరిగింది. హైడ్రో పవర్ ప్రాజెక్టులకు వ్యతిరేకంగా తీర్మానం చేశారు. హైడ్రో ప్రాజెక్టులకు అనుమతులు ఇస్తూ ప్రభుత్వం ఏకపక్షంగా విడుదల చేసిన జిఒ 51ని రద్దు చేయాలంటూ ఆ జిఒ ప్రతులను దగ్ధం చేశారు.

ఇపిఎస్-95 పెన్షనర్ల సమస్యలు పరిష్కరించాలి

- ఇపిఎఫ్ అడిషనల్ కమిషనర్‌కు ఎపిఆర్‌పిఎ నేతలు వినతి

ప్రజాశక్తి-న్యూఢిల్లీ బ్యూరో

ఇపిఎస్-95 పెన్షనర్ల సమస్యలు పరిష్కరించాలని ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ (ఎపిఆర్‌పిఎ) నేతలు కోరారు. శనివారం నాడిక్కడ ఇపిఎఫ్ అడిషనల్ కమిషనర్ అపరాజిత జగ్గిని ఎపిఆర్‌పిఎ నేతలు ఎం జనార్ధన్ రెడ్డి, జి నరసింహారావు కలిసి వినతిపత్రం అందజేశారు. రాష్ట్రంలో పెండింగ్‌లో ఉన్న ఇపిఎస్-95 పెన్షనర్లకు కనీస పెన్షన్ పెంపుదల చేయాలని, హయ్యర్ పెన్షన్ దరఖాస్తులు పరిశీలన చేసి గడువు పొడిగించాలని డిమాండ్ చేశారు. ఎపిఆర్‌పిఎ నేతల వినతిపై స్పందిస్తూ కేంద్ర పిఎఫ్ అదనపు కమిషనర్ అపరాధిత జగ్గి అధిక పెన్షన్ దరఖాస్తులను పరిశీలన చేసి వేగవంతంగా పరిష్కారం చేయడానికి ప్రయత్నిస్తామని అన్నారు. విశాఖపట్నం స్టీల్ ప్లాంట్ ఉద్యోగులు సకాలంలో జమ చేయలేని హయ్యర్ పెన్షన్ దరఖాస్తులను పరిశీలన చేసి వారికి మరో అవకాశం ఇవ్వడానికి పరిశీలిస్తామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా ఎపిఆర్‌పిఎ 12 వేల మందికి సంబంధించిన దరఖాస్తుల్ని అందజేశారు. హయ్యర్ పెన్షన్ డిమాండ్ లెటర్లను యాజమాన్యాలు ఆలస్యంగా ఇవ్వడంతో డబ్బులు జమ చేయలేని వారి వివరాలను తెప్పించుకుని మరో అవకాశం ఇచ్చేదానికి పరిశీలిస్తామన్నారు. గుంటూరు ప్రాంతంలోని ఎపిఎస్‌ఆర్‌టిసి, ఇతర ఉద్యోగులకు సంబంధించిన 30 దరఖాస్తులను పరిశీలన చేసి వారి సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటామన్నారు. దేశంలో కనీస పెన్షన్ రూ.1,000 తీసుకుంటున్న వారందరికీ కనీస పెన్షన్ మునుపటి కమిటీ (భగత్ సింగ్ కోషియార్ కమిటీ రూ.3,000 ప్రతిపాదించింది) సిఫార్సులకు అనుగుణంగా పెంచడానికి కేంద్ర ప్రభుత్వం పరిశీలిస్తుందన్నారు.

ఉక్కు ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా తీర్మానం చేయండి

- సిఎంకు ఉత్తరాంధ్ర అభివృద్ధి వేదిక లేఖ

ప్రజాశక్తి - విశాఖపట్నం

స్టీల్‌ప్లాంట్ ప్రయివేటీకరణ నిర్ణయాన్ని కేంద్ర ప్రభుత్వం వెనక్కు తీసుకునేలా అసెంబ్లీలో తీర్మానం చేయాలని, పెండింగ్ నీటి ప్రాజెక్టుల పూర్తి కోసం రూ.50 వేల కోట్లను కేంద్రం నుంచి రాబట్టాలని ఉత్తరాంధ్ర అభివృద్ధి వేదిక ప్రధాన కార్యదర్శి ఎ.అజశర్మ కోరారు. ఈ మేరకు ఆయన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు శనివారం ఓ లేఖ రాశారు. అసెంబ్లీ సమావేశాల్లో ఉత్తరాంధ్రపై ఈ నెల 30న చర్చించాలని నిర్ణయించి, మరలా సమావేశాలను కుదించి 27తో ముగించడం విచారకరమని తెలిపారు. బలవంతంగా కార్పొరేట్ అనుకూల విధానాలను ప్రజల నెత్తిన ప్రభుత్వాలు రుద్దుతున్నాయని పేర్కొన్నారు.

రాష్ట్ర విభజన తరువాత కూడా అభివృద్ధి కొరవడిందని, ఉత్తరాంధ్రలో పేదరికం, వలసలు పెరుగుతూ ఉండడమే దీనికి నిదర్శనమన్నారు. దీనికి తోడు ఉన్న ప్రభుత్వ రంగ పరిశ్రమలను బలహీనపరుస్తున్నారని తెలిపారు. విశాఖ స్టీల్‌ప్లాంట్‌ను అమ్మేయాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించగా టిడిపి కూటమి ప్రభుత్వం పూర్తిగా సహకరిస్తోందని విమర్శించారు. ఉత్తరాంధ్ర నీటి ప్రాజెక్టుల నిర్మాణంలో ప్రభుత్వాలు ఏ మాత్రమూ చిత్తశుద్ధి చూపడం లేదన్నారు. ఉత్తరాంధ్ర సుజల స్రవంతి సహా పలు ప్రాజెక్టుల విషయంలో ప్రభుత్వం మోసపూరిత ప్రకటనలకే పరిమితమవుతోందని పేర్కొన్నారు. ఈ ప్రాంతంలోని వ్యవసాయాధారిత జ్యూట్, సుగర్ వంటి పరిశ్రమలన్నీ దాదాపు మూతబడి ఉన్నాయని, వాటిని తెరిపించాలనే ధ్యాస కూడా ప్రభుత్వానికి లేకపోవడం విచారకరమన్నారు. రాష్ట్ర పునర్విభజన చట్టంలోని అనేక అంశాలు నేటికీ అమలు కావడం లేదన్నారు. ఆదివాసీలకు జరుగుతున్న అన్యాయాన్ని సిఎంకు తెలియజేశారు. హైడ్రో పవర్ ప్రాజెక్టులను చట్టవిరుద్ధంగా చేపడుతున్నట్టు తెలిపారు. నూతన మెడికల్ కాలేజీలను ప్రైవేటీకరించాలనే ప్రభుత్వ నిర్ణయం పూర్తిగా అభివృద్ధి నిరోధకమని పేర్కొన్నారు.

ప్రజాకోణాన్ని చూపించిన డప్పు, మేడే గీతాలు

- పుస్తకావిష్కరణలో ప్రజాశక్తి సంపాదకులు తులసీదాసు
- దోపిడీకి వ్యతిరేకంగా గొంతెత్తడంలోనే సృజన ఉంటుంది : ఎంవిఎస్ శర్మ

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

ఉదారవాద ఆర్థిక విధానాల ప్రభావంతో సమాజంలో వస్తున్న మార్పులను డప్పు, మేడే గీతాల పేరుతో ప్రచురించిన పుస్తకాలు స్పృశించాయని ప్రజాశక్తి సంపాదకులు బి.తులసీదాస్ అన్నారు. ప్రజాశక్తి సాహితీ సంస్థ నిర్వహించిన మేడే రచనలు, పాటల పోటీల్లో ఎంపిక చేసిన రచనలతో ప్రచురించిన పుస్తకావిష్కరణ, పరిచయ కార్యక్రమం శనివారం సాయంత్రం బాలోత్సవ భవనంలో జరిగింది. తొలుత వక్తలను సాహితీ స్రవంతి నాయకులు కె.సత్యరంజన్ వేదిక మీదకు ఆహ్వానించారు. ప్రస్థానం సంపాదకులు సత్యాజీ సభకు అధ్యక్షత వహించారు. మేడే గీతాలు పుస్తకాన్ని ప్రజాశక్తి బుక్‌హౌస్ సంపాదకులు ఎం.వి.ఎస్.శర్మ ఆవిష్కరించారు. డప్పు పేరుతో ప్రచురించిన కథల సంకలనాన్ని ప్రజాశక్తి సంపాదకులు బి.తులసీదాస్ ఆవిష్కరించారు. డప్పు పుస్తకాన్ని ప్రముఖ కథారచయిత్రి ఎం.ప్రగతి, పాటల సంకలనాన్ని ప్రముఖ కవి, రచయిత దేవేంద్ర విశ్లేషించారు. ప్రజల బాధల్లో నుండి మానవత్వం వెదజల్లే కవితలు పుడతాయని, ప్రస్తుత రచనలు అదే కోణంలో సామాజిక అంశాలను, దోపిడీనికి వివరించే విధంగా ఉన్నాయని తెలిపారు. దోపిడీదారులు సమాజంపై రుద్దుతున్న విపరీత ధోరణలునూ కళ్లకు కట్టినట్లు ఈ రచనల్లో ఉన్నాయని పేర్కొన్నారు. ఉదారవాద విధానాలవైపు పరిగెత్తుతూ సమాజాన్ని, ప్రజలను విస్మరించేదోరణలను ఎత్తి చూపించే ఇటువంటి కథనాలను ప్రజాశక్తి ఎప్పుడూ ముందుకు తెస్తుందని, ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకుంటుందని పేర్కొన్నారు. ప్రజాశక్తి బుక్‌హౌస్ ఎడిటర్ ఎం.వి.ఎస్.శర్మ మాట్లాడుతూ సమాజం గురించి ఆలోచించే శక్తిని నయా ఉదారవాద విధానాలు చెడగొడుతున్నాయని తెలిపారు. సమాజంలో జరుగుతున్న అన్యాయాన్ని ఎత్తి చూపడంలో నుండే సృజన పుట్టుకు వస్తుందని అన్నారు. గాజాలో ఇజ్రాయిల్ చేస్తున్న దుర్మార్గాన్ని అక్కడి ప్రజాస్వామ్యవాదులు కళారూపంలో అంతర్జాతీయ వేదికమీద నిలబెట్టారని, దోపిడీని, అన్యాయాన్ని ప్రపంచానికి కళ, రచనల ద్వారా వివరించే పని చేశారని తెలిపారు. దోపిడీ చేస్తున్న ఇజ్రాయిల్ నుండి ఒక్క రచన కూడా రాలేదని తెలిపారు.



పుస్తకాలను ఆవిష్కరిస్తున్న బి. తులసీదాస్, ఎంవిఎస్ శర్మ, ఎం ప్రగతి, దేవేంద్ర, సత్యాజీ, జి నారాయణరావు, అనిల్

దోపిడీలో సృజన ఉండదని, పోరాటంలోనూ ప్రశ్నించడంలోనూ సృజన ఉంటుందని చెప్పడానికి ఇదే ఉదాహరణ అని అన్నారు. అటువంటి రచనలను ప్రోత్సహించేందుకు ప్రజాశక్తి బుక్‌హౌస్ ఎప్పుడూ ముందుంటుందని వివరించారు. డప్పును విశ్లేషిస్తూ ప్రముఖ కథారచయిత ఎం.ప్రగతి తన అభిప్రాయాలు వెల్లడించారు. దోపిడీ, అన్యాయాలు, మతోన్మాదం, సామాజిక కోణాలతో కూడిన కథలు ఎక్కువ వచ్చాయని, రచయితలు కూడా సామాజిక కోణంలో ఆలోచించి రచనలు చేశారని, అటువంటి వాటినే డప్పు పుస్తకంలో ప్రచురించారని తెలిపారు. ప్రముఖ నాటక ప్రయోక్త రచయిత కె.దేవేంద్ర మేడే పాటల రచనను విశ్లేషిస్తూ జీవితం, దోపిడీ, దానికి కారణాలు, పరిష్కార మార్గాన్ని ఏకకాలంలో చెప్పగలిగే పాటలు వీటిల్లో ఉన్నాయని తెలిపారు. న్యాయనిర్ణేత, ప్రజానాట్యమండలి రాష్ట్ర కార్యదర్శి ఎస్.అనిల్ మాట్లాడుతూ ప్రజల కోణంలో ఉండే పాటలనే ఎంపిక చేశామని చెప్పారు. ప్రజలకు అన్ని సందర్భాల్లోనూ చైతన్యం చేసే దిశగా పాటలు ఉన్నాయని వివరించారు. అనంతరం ప్రముఖులు గోళ్ల నారాయణరావు, బి.తులసీదాసు విజేతలు ఆనందాచారి, టి.పావెల్ తదితరులను సన్మానించారు. అలాగే శ్రీధర్‌కుమార్, విజయరావు, బి.శివప్రసాదు, వీరాంజనేయులు, గంగవరపు సునీత, ములకపల్లి కోటేశ్వరరావు, ఎల్.శాంతి, రాజ్యలక్ష్మి, తులసీదాసు, ఎం.ప్రగతి సన్మానించారు. జ్యోతిస్మృతిని దేవేంద్ర, ప్రగతి, ఎం.వి.ఎస్.శర్మ, ఎస్.అనిల్ తదితరులు సన్మానించారు. రచయితలు, కవులు క్లుప్తంగా వారి అభిప్రాయాలు వెల్లడించారు. మేడు గీతాల్లో ఓ పాటను ప్రముఖ గాయకులు జగన్ ఆలపించారు.

పెన్షనర్ల హక్కులపై ఉధృత ఉద్యమం

- సివిల్ పెన్షనర్ల సంఘాల ఫోరం నేతలు వెల్లడి



మీట్ ది ప్రెస్‌లో మాట్లాడుతున్న ఫోరం నేతలు

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : పెన్షనర్ల హక్కులను మొండిగా తిరస్కరిస్తున్న కేంద్ర ప్రభుత్వ నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ ఉద్యమాలను ఉధృతం చేస్తామని సివిల్ పెన్షనర్ల సంఘాల ఫోరం నేతలు హెచ్చరించారు. జాతీయ పెన్షనర్ల సంఘాల సమన్వయ కమిటీ (ఎన్‌సిసిపిఎ), ఇతర సంస్థలతో కలిసి ఏర్పడిన ఈ ఫోరం నేతలు శనివారం విజయవాడలో మీట్ ది ప్రెస్ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా నేతలు మాట్లాడుతూ... కేంద్ర ప్రభుత్వం ఈ ఏడాది మార్చి 25న పార్లమెంట్‌లో సెంట్రల్ సివిల్ సర్వీసెస్ పెన్షన్ వాలిడేషన్ క్లాజ్‌ను చేర్చి ఆర్థిక బిల్లును ఆమోదించిందని పేర్కొన్నారు. దీంతో కేంద్ర ప్రభుత్వ పెన్షనర్లను పాత పెన్షనర్లు, కొత్త పెన్షనర్లుగా విడగొట్టబడ్డారని చెప్పారు. భవిష్యత్తులో వేతన సవరణ జరిగితే పాత పెన్షనర్లను మినహాయించి కేవలం కొత్త పెన్షనర్లకు మాత్రమే సవరణ పొందే హక్కును కల్పిస్తున్న ఈ బిల్లు రాష్ట్రపతి ఆమోదం కూడా పొందిందని చెప్పారు. మూడు దశాబ్దాలకుపైగా బ్యాంకు పెన్షనర్లకు సవరణ నిరాకరించారని, ఎల్ఐసి పెన్షనర్లు దీర్ఘకాలంగా ఇలాంటి వివక్షను ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. బిఎస్‌ఎన్ఎల్ - ఎంటిఎన్ఎల్ పెన్షనర్లకు 2017 జనవరి 1 నుండి ఎటువంటి పెన్షన్ సవరణ జరగలేదన్నారు. ఇపిఎఫ్ పెన్షనర్లు మరింత దారుణమైన పరిస్థితిలో ఉన్నారని, వారి పెన్షన్ మొత్తాలు జీవనాధార స్థాయిల కంటే చాలా తక్కువగా ఉన్నాయని పేర్కొన్నారు. ఆర్థిక వద్ధి పేరుతో కార్పొరేట్లకు, ప్రైవేట్ సంస్థలకు ఉదారంగా ప్రయోజనాలను అందిస్తూనే, దేశానికి అంకితభావంతో సేవ చేసిన సీనియర్ సిటిజన్ల గౌరవం, జీవనోపాధిని కాపాడటం కేంద్ర ప్రభుత్వ నైతిక బాధ్యతని అన్నారు. రాజ్యాంగపరమైన ఈ బాధ్యతను కేంద్రం విస్మరిస్తోందని విమర్శించారు. ఈ నేపథ్యంలో 2025 ఆర్థిక బిల్లు ద్వారా పెన్షన్ నిబంధనల్లో ప్రవేశపెట్టిన వాలిడేషన్ క్లాజును ఉపసంహరించుకొనే వరకు వివిధ రూపాల్లో పోరాడతామని చెప్పారు. ఎనిమిదవ కేంద్ర వేతన సంఘం (సిపిసి) ఏర్పాటు చేసి, దాని నిబంధనలను తెలియజేయాలని డిమాండ్ చేశారు. నకారా వర్సెస్ యూనియన్ ఆఫ్ ఇండియా కేసులో సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం ఉద్యోగ విరమణ తేదీతో సంబంధం లేకుండా అన్ని రకాల పెన్షనర్లకు సమానమైన, న్యాయమైన పెన్షన్ సవరణ హక్కులను కల్పించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. వారి గౌరవం ఆర్థిక భద్రత పునరుద్ధరణకు బిఎస్ఎన్- ఎంటిఎన్ఎల్, బ్యాంకులు, ఎల్ఐసి, ఇపిఎఫ్ పెన్షనర్లకు తక్షణ పెన్షన్ సవరణను అమలు చేయాలని డిమాండ్ చేశారు. లక్షలాది మంది పెన్షనర్ల హక్కుల కోసం ఐక్యంగా ఉద్యమిస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఫోరం అధ్యక్షు లు వి.వరప్రసాద్, కన్వీనర్ ఎన్.రామారావు, కో కన్వీనర్లు ఎన్.నాగేశ్వరరావు, ఏ.చంద్ర శేఖర్, ఎ.కోటేశ్వరరావు, ఎంఆర్ఎస్ ప్రకాశ రావు, వి.కె.ప్రసాదరెడ్డి, శివరావు, ఎస్.జమిలి రెడ్డి పాల్గొన్నారు.

రాజంపేట ఆర్‌టిసి డిపో మేనేజరు సహా ఆరుగురు సస్పెన్షన్

ప్రజాశక్తి - రాజంపేట అర్బన్

అన్నమయ్య జిల్లా రాజంపేట ఆర్‌టిసి పెట్రోల్ బంక్‌లో చోటుచేసుకున్న అక్రమాలపై విచారణ పూర్తయింది. రూ.62 లక్షల మేర అక్రమాలు జరిగినట్టు ప్రాథమికంగా నిర్ధారించిన అధికారులు.. రాజంపేట డిపో మేనేజరు సహా ఆరుగురు సిబ్బందిని సస్పెండ్ చేశారు. ఇప్పటికే 29 మందిపై పోలీసులు కేసు నమోదు చేశారు. గత ఏడాది డిసెంబర్ 7న ఈ పెట్రోల్ బంకు ప్రారంభించారు. అప్పటి నుంచి రూ.62 లక్షల నిధులు స్వాహా అయినట్లు, సాంకేతిక లోపాలను ఆసరాగా తీసుకుని అక్రమాలకు పాల్పడినట్లు అధికారులు ఫిర్యాదులో పేర్కొన్నారు. దీనిపై రాయచోటి ఆర్‌టిసి డిపిటిఒ రాము విచారణ చేపట్టి నిధులు గోల్‌మాల్ అయ్యాయని నిర్ధారించారు. అప్పటి అన్నమయ్య జిల్లా ఎస్‌పి విద్యాసాగర్ నాయుడిని కలిసి గతంలో ఫిర్యాదు చేశారు. ఎస్‌పి ఆదేశాల మేరకు పట్టణ సిఐ నాగార్జున కేసు దర్యాప్తు చేశారు. ఆర్‌టిసి పెట్రోల్ బంకు నిర్వహణ అధికారులుగా పనిచేస్తున్న డిపో క్లర్క్ పి.ఆర్.నాయుడు, అసిస్టెంట్ డిపో క్లర్క్ పి.ఎల్.నర్సారెడ్డితో పాటు బంకులో పనిచేస్తున్న మరో 27 మందిపై గతంలో పోలీసులు కేసు నమోదు చేశారు.

ప్రతి ఏటా 'గురజాడ' ఉత్సవాలు

- పాఠశాలల్లో దేశభక్తి గీతాలాపనకు చర్యలు తీసుకోండి
- ముఖ్యమంత్రికి సిపిఎం లేఖ

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

గురజాడ అప్పారావు పేరుతో ప్రతి ఏటా ఉత్సవాలు జరపాలని, స్మారక అవార్డు ఇవ్వాలని, పాఠశాలల్లో 'దేశభక్తి' గీతాలాపనకు ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని సిపిఎం రాష్ట్ర కమిటీ కోరింది. ఈ మేరకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు ఆ పార్టీ రాష్ట్రకార్యదర్శి వి శ్రీనివాసరావు శనివారం లేఖ రాశారు. తెలుగుజాతి గర్వించదగ్గ మహాకవి గురజాడ అప్పారావు అని లేఖలో ఆయన పేర్కొన్నారు. ఆయన రచనలను, జీవిత కషిని నేటి తరానికి విసతంగా అందించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకోవాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందని వివరించారు. కేంద్ర ప్రభుత్వ ఆధ్వర్యంలోని ఎన్‌సిఇఆర్‌టి చరిత్రకు మసిపూసి తప్పుడు పాఠాలు చెప్పి విషబీజాలు ఎక్కిస్తోందని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో ఇలాంటి రచయితల దేశభక్తి పాఠాలు ఈ తరానికి నేర్పడం భారతదేశ భవిష్యత్తును చక్కగా తీర్చిదిద్దడానికి తోడ్పడుతుందని సూచించారు.

తెలుగు సాహిత్యంలో వాడుక భాషకు పట్టం కట్టాలని నినదించడంతో పాటు దానికి ఒరవడి దిద్దిన గొప్ప రచయిత గురజాడ అప్పారావు అని తెలిపారు. సాహిత్యం, పాఠ్యపుస్తకాలు వాడుక భాషలోనే వుండాలని, అప్పుడే ఆ విద్యాసారం పిల్లల మనసుల్లోకి చేరి నాగరిక సమాజం ఏర్పడుతుందని ఆయన గట్టిగా అభిప్రాయపడ్డారని గుర్తుచేశారు. సామాజిక రుగ్మతలను రూపుమాపడానికి ఆయన అనేక రచనలు చేసారని తెలిపారు. ఆధునిక కాలంలో కొత్త తరహా మూఢనమ్మకాలు, అశాస్త్రీయ భావాలు పెద్ద ఎత్తున వ్యాప్తి చెందుతున్న స్థితిలో ఇలాంటి మహనీయులను స్మరించుకోవడం, వారి రచనల నుండి భావితరాలకు స్ఫూర్తిని కలిగించేలా ప్రభుత్వం చూడాలని కోరారు. దేశభక్తి గేయంలోని ప్రతి అంశం నేటికీ ఆచరణీయం, ఆదర్శమని సూచించారు. 'దేశమంటే మట్టికాదోయ్, మనుషులని' చాటిన ఆ గేయ సారాన్ని పిల్లల్లో చాటేందుకు చర్యలు తీసుకోవాలని చాలా కాలంగా రచయితలు, కవులు ప్రభుత్వాలకు విజ్ఞప్తులు చేస్తున్నారని తెలిపారు. విజయనగరంలో వివిధ రంగాలకు చెందిన ప్రముఖులు ఇందుకోసం వివిధ రూపాల్లో కృషి చేస్తున్నారని, వారి విజ్ఞాపనలను మన్నించాలని కోరారు. ప్రభుత్వం స్పందించి ఆ దిశగా చర్యలు తీసుకుంటుందని ఆశించారు.

ఈనెల 21వ తేదీన గురజాడ జయంతి సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం ఈ చర్యలు ప్రకటించాలని వి. శ్రీనివాసరావుకోరారు.

- సాహిత్యరంగంలో కషిచేసిన వారికి ప్రతి సంవత్సరం ప్రభుత్వం 'గురజాడ స్మారక అవార్డు' ఇవ్వాలి.
- ఆయన ప్రఖ్యాత రచన 'దేశభక్తి' గేయాన్ని రాష్ట్రంలోని అన్ని పాఠశాలలో ప్రతిజ్ఞ సమయంలో పిల్లలు ఆలపించేలా చూడాలి.
- పాఠ్యపుస్తకాల్లో ముందు భాగాన ఈ పద్యాల్ని ముద్రించేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి.
- విజయనగరంలోని ఆయన నివాసాన్ని సాహిత్య మ్యూజియంగా తీర్చిదిద్దాలి.

అమెరికా ఆర్థిక టెర్రరిజాన్ని ఎదుర్కోండి

- ప్రతి పట్టణంలోనూ నిరసన
- యువతకు సిపిఎం రాష్ట్ర కమిటీ పిలుపు

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

అమెరికా ట్రంప్ ఆర్థిక టెర్రరిజాన్ని ఎదుర్కోవాలని, ప్రతి పట్టణంలోనూ యువత నిరసన వ్యక్తం చేయాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి శ్రీనివాసరావు పిలుపునిచ్చారు. ఇప్పటికే ట్రంప్ కక్షపూరితంగా మన దేశంపై టారిఫ్ యుద్ధాన్ని ప్రకటించారని, ఇంకో అడుగు ముందుకేసి మన యువతకు ఉద్యోగ అవకాశాలను దెబ్బతీసి అభద్రతాభావంలోకి నెట్టారని తెలిపారు. ఈ మేరకు శనివారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. అమెరికా కంపెనీలకు హెచ్1బి వీసాలపై పనిచేస్తున్న ఉద్యోగుల భవిష్యత్తు అగమ్య గోచరంగా మారిందని, రాష్ట్రానికి వచ్చి తిరిగి వెళ్లనివారు త్రిశంకుస్వర్గంలో పడ్డారని తెలిపారు. భారతీయులు పెద్దసంఖ్యలో అమెరికా, ఆస్ట్రేలియా, కెనడా, యుకె వంటి దేశాల్లో పనిచేస్తున్నారని, వారిని చూపి విశ్వగురువుగా మారామని డాంభికాలు పలికిన ప్రధాని ఇప్పుడు విదేశాలపై ఆధారపడటం పెద్ద తప్పయిందని తలపట్టుకుంటున్నారని తెలిపారు. ఇలాంటి అవకాశవాదంతో యువతను, మభ్య పెట్టలేరని, ఇప్పటికైనా ప్రధాని, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చొరవ తీసుకుని మన ఉద్యోగులకు ఎటువంటి అభద్రత లేకుండా ఆదుకోవాలని, అమెరికాపై ఒత్తిడి తెచ్చి యువత భవిష్యత్తును కాపాడాలని కోరారు. అమెరికా ఆర్థిక టెర్రరిజానికి వ్యతిరేకంగా ఎక్కడికక్కడ నిరసన తెలియజేయాలని రాష్ట్ర ప్రజలకు ప్రత్యేకించి యువతకు శ్రీనివాసరావు పిలుపునిచ్చారు.

స్పెషల్ డిఎస్‌సిపై సిఎం హామీ నిలబెట్టుకోవాలి

- ఆదివాసి గిరిజన సంఘం

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

జీఓ నెంబరు 3 చట్టబద్ధతపై అసెంబ్లీలో తీర్మానం చేయాలని, ఏజెన్సీప్రాంతంలో స్పెషల్ డిఎస్‌సిపై సిఎం చంద్రబాబు ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని ఆదివాసి గిరిజన సంఘం రాష్ట్ర కమిటీ ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది. ఈ మేరకు శనివారం సంఘం రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శి లోత రామారావు, కిల్లో సురేంద్ర, సహాయ కార్యదర్శి ఎ.అశోక్ ఒక ప్రకటన విడుదల చేశారు. జీఓ నెంబరు 3 చట్టబద్ధత, ఏజెన్సీ స్పెషల్ డిఎస్‌సి నోటిఫికేషన్ విడుదల చేయాలని శాంతియుతంగా ఆందోళన చేస్తున్న ఆదివాసీ నిరుద్యోగులను అరెస్ట్ చేయడాన్ని తమ సంఘం తీవ్రంగా ఖండిస్తుందన్నారు. అరెస్ట్ చేసిన గిరిజన నిరుద్యోగులను తక్షణమే విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

విద్యుదాఘాతంతో రైతు మృతి

ప్రజాశక్తి- నందిగామ (ఎన్‌టిఆర్)



నాగేశ్వరరావు (ఫైల్)

విద్యుదాఘాతంతో రైతు మృతి చెందిన సంఘటన ఎన్‌టిఆర్ జిల్లా నందిగామ మండలంలో శనివారం చోటు చేసుకుంది. స్థానికుల సమాచారం మేరకు...అమాసాగరం గ్రామానికి చెందిన రైతు నాగేశ్వరరావు (55) తన పొలానికి నీరు పెట్టేందుకు వెళ్లారు. మోటార్ ఆన్‌చేస్తుండగా విద్యుత్‌షాక్‌కు గురయ్యారు. సమీప రైతులు గమనించి ఆస్పత్రికి తరలించారు. అప్పటికే మరణించినట్లు పరీక్షించిన వైద్యులు తెలిపారు. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

టిటిడి పరకామణిలో దొంగతనం కేసు రాజీపై హైకోర్టు విస్మయం

- లోక్ అదాలత్ ఉత్తర్వుల అమలు నిలిపివేత

ప్రజాశక్తి-అమరావతి

టిటిడి పరకామణి నుంచి రూ.72 వేలు విలువ చేసే 90 అమెరికన్ డాలర్లను ఓ టిటిడి ఉద్యోగి దొంగిలించిన కేసును రాజీ చేసుకోవడంపై హైకోర్టు ఆశ్చర్యం వ్యక్తం చేసింది. ఫిర్యాదుదారుగా ఉన్న టిటిడి విజిలెన్స్ అధికారి కేసును రాజీ చేసుకోవడం, ఆ తరువాత లోక్ అదాలత్ ఉత్తర్వులు జారీ చేయడాన్ని సవాల్ చేస్తూ దాఖలైన పిటిషన్‌ను హైకోర్టు విచారణ చేపట్టింది. రాజీ చేస్తూ లోక్ అదాలత్ జారీ చేసిన ఉత్తర్వుల అమలును నిలిపివేస్తూ మధ్యంతర ఉత్తర్వులను జారీ చేసింది. సిఐడిని ప్రతివాదిగా చేర్చి నోటీసులిచ్చింది. పరకామణిలో చోరీపై తిరుమల వన్ టౌన్ పోలీసులు నమోదు చేసిన కేసు రికార్డులను సీజ్ చేయాలని సిఐడికి ఉత్తర్వులిచ్చింది. దీనిపై టిటిడి బోర్డు తీర్మానాల రికార్డులను జప్తు చేయాలంది. వీటిని సీల్డ్ కవర్‌లో హైకోర్టు జ్యుడీషియల్ రిజిస్ట్రార్‌కు ఇవ్వాలని సిఐడి ఐజికి ఉత్తర్వులిచ్చింది. రాజీ చేసుకున్న టిటిడి అసిస్టెంట్ విజిలెన్స్ అండ్ సెక్యూరిటీ అధికారి వై సతీష్ కుమార్, నిందితుడు రవి కుమార్‌కు నోటీసులు జారీ చేసింది. విచారణను అక్టోబరు 19కి వాయిదా వేస్తూ జస్టిస్ గన్నమనేని రామకృష్ణ ప్రసాద్ శుక్రవారం ఆదేశాలిచ్చారు. తిరుమల పెద్దజియ్యంగార్ మఠంలో క్లర్క్ రవికుమార్ 2023 ఏప్రిల్ 29న పరకామణిలో అమెరికా డాలర్లను ప్యాంటు జేబులో పెట్టుకుని వెళుతుండగా విజిలెన్స్ అధికారులు పట్టుకున్నారు. టిటిడి విజిలెన్స్ అధికారి సతీష్ కుమార్.. పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీనిపై పోలీసులు 2023 మే 30న తిరుపతి రెండో అదనపు మెజిస్ట్రేట్ కోర్టులో చార్జిషీట్ వేశారు. అదే ఏడాది సెప్టెంబరు 9న సతీష్ కుమార్ స్వచ్ఛందంగా కేసును రాజీ ప్రతిపాదన చేయడంతో ఈ వ్యవహారం లోక్ అదాలత్‌లో రాజీ అయ్యింది. ఇది అన్యాయమంటూ తిరుపతి వార్త ఎడిటర్ ఎం శ్రీనివాసులు 2024 సెప్టెంబరులో చేసిన ఫిర్యాదుపై టిటిడి చర్యలు లేకపోవడంతో హైకోర్టులో పిటిషన్ వేశారు. పిటిషనరు అడ్వకేట్ కె శ్రీనివాసులు వాదిస్తూ.. అవినీతి, అక్రమాలను అరికట్టాల్సిన విజిలెన్స్ అధికారే కేసు రాజీ చేసుకోవడానికి ముందుకు రావడం దారుణమన్నారు.

బిసి యువతకు ఉద్యోగాల కల్పనే లక్ష్యం

- స్కోచ్ అవార్డు అందుకున్న మంత్రి సవిత

ప్రజాశక్తి-న్యూఢిల్లీ బ్యూరో, అమరావతి బ్యూరో

వెనుకబడిన తరగతులకు గౌరవ ప్రదమైన జీవనంతోపాటు రాజ్యాధికారంలో భాగస్వామ్యం కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమని బిసి, ఇడబ్ల్యుఎస్ సంక్షేమశాఖ మంత్రి ఎస్ సవిత తెలిపారు. శనివారం న్యూఢిల్లీ ఓక్ హోటల్లో జరిగిన స్కోచ్ అవార్డుల ప్రదానోత్సవంలో ఆమె పాల్గొన్నారు. పోటీ పరీక్షలకు బిసి నిరుద్యోగ యువతకు ఉచిత శిక్షణ అందజేసినందుకు సోషల్ జస్టిస్ సెక్యూరిటీ విభాగంలో బంగారు స్కోచ్ అవార్డు వరించింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... రాష్ట్రంలో బిసి నిరుద్యోగ యువతకు బిసి సంక్షేమశాఖ వివిధ పోటీ పరీక్షలకు ఉచిత శిక్షణ అందజేస్తుందన్నారు. అవార్డు స్ఫూర్తితో మరింత ఉత్సాహంగా పనిచేస్తామన్నారు. రాబోయే కాలంలో బిసి యువతకు అన్ని రకాల పోటీ పరీక్షలకు ఉచిత శిక్షణ అందిస్తున్నామన్నారు. అమరావతిలో ఐదెకరాల్లో బిసి స్టడీ సర్కిల్ నిర్మించనున్నామన్నారు. విశాఖ, రాజమండ్రి, తిరుపతి, అనంతపురంలో మెగా బిసి స్టడీ సర్కిళ్లను నిర్మించే ఆలోచన ఉందన్నారు. అంతకుముందు స్కోచ్ గ్రూప్ ఛైర్మన్ సమీర్ కొచ్చార్, ప్రొఫెసర్ మహేందర్ దేవ్ చేతులమీదుగా మంత్రి సవిత అవార్డు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో బిసి సంక్షేమశాఖ కార్యదర్శి ఎస్ సత్యనారాయణ, ఇతర అధికారులు పాల్గొన్నారు.

ఎపిఎస్ఆర్టిసికి స్కోచ్ అవార్డు

ఎపిఎస్ఆర్టిసి ఈ ఏడాది ప్రతిష్టాత్మకమైన స్కోచ్ అవార్డుకు ఎంపికైందని ఆ సంస్థ ఎమ్‌డి ద్వారకా తిరుమలరావు తెలిపారు. నిత్యం ప్రయాణికులను సురక్షితంగా గమ్య స్థానాలకు చేర్చడమే కాకుండా ఎన్నో పల్లె ప్రాంతాలను కలుపుకుంటూ పోయే ఆర్టిసికి లక్షలాది మంది ప్రయాణం సాగిస్తున్నారన్నారు. ఈ మేరకు శనివారం ఆ సంస్థ ఒక ప్రకటన విడుదల చేశారు. డిజిటల్ టిక్కెట్లు జారీ చేసే విజయవంతంగా అమలు పర్చడం ద్వారా ప్రతిష్టాత్మకమైన స్కోచ్ అవార్డుకు ఎంపికైనట్లు పేర్కొన్నారు. ఈ అవార్డును సంస్థ చీఫ్ ఇంజినీర్ (ఐటి) శ్రీనివాసరావు సంస్థ తరఫున అందుకున్నారని సంస్థ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ (అడ్మిన్) బివి దివాకర్ తెలిపారు.

స్వర్ణ నారావారిపల్లి ప్రాజెక్టుకు 'స్కోచ్' అవార్డు

తిరుపతి టౌన్ : తిరుపతి జిల్లా చంద్రగిరి మండలంలోని ఏ రంగంపేట, కందులవారిపల్లి, చిన్న రామాపురం గ్రామపంచాయతీల సమగ్ర అభివృద్ధి లక్ష్యంగా చేపట్టిన 'స్వర్ణ నారావారిపల్లె' ప్రాజెక్టుకు ప్రతిష్టాత్మక స్కోచ్ అవార్డు లభించింది. ఈ అవార్డును శనివారం న్యూఢిల్లీలోని ఇండియా హ్యాబిటాట్ సెంటర్ నందు ఎపిఎస్‌పిడిసిఎల్ ఎస్ఇ సురేంద్ర నాయుడుతో కలిసి కలెక్టర్ వెంకటేశ్వర్ అందుకున్నారు. ప్రాజెక్టు ప్రారంభించిన మొదటి సంవత్సరంలోనే 1600 గృహాలపై సౌర ఫలకాలను ఏర్పాటు చేసినందుకు స్కోచ్ గోల్డ్ పురస్కారం లభించిందని సురేంద్ర, వెంకటేశ్వర్ తెలిపారు. ప్రధానమంత్రి సూర్య ఘర్ ముఫ్త్ బిజిలీ యోజన పథకం, రాష్ట్ర ప్రభుత్వ సంపూర్ణ తోడ్పాటుతో ఈ ప్రాజెక్టులో భాగంగా 1600 గృహాలపై 20.68 కోట్ల రూపాయల ఖర్చుతో సౌర ఫలకాలను 45 రోజులలో పూర్తి ఉచితంగా ఏర్పాటు చేసినట్లు తెలిపారు.

అదాని సిమెంట్ ఫ్యాక్టరీని రద్దు చేయాలి : సిపిఎం

ప్రజాశక్తి - గాజువాక (విశాఖపట్నం)

అదాని సిమెంట్ ఫ్యాక్టరీని రాష్ట్ర ప్రభుత్వం రద్దు చేయాలని సిపిఎం విశాఖ జిల్లా కార్యదర్శి ఎం.జగ్గునాయుడు డిమాండ్ చేశారు. పార్టీ గాజువాక జోన్ కార్యాలయంలో శనివారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. పెద గంట్యాడ ఏరియాలో సర్వే నంబరు 97పి, 98, 99పిల్లో సుమారు 20 ఎకరాల భూమిలో ఈ ఫ్యాక్టరీ ఏర్పాటు చేసేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయన్నారు. ఈ ఫ్యాక్టరీ ప్రభావం పెదగంట్యాడ, గాజువాక, మల్కాపురం, ఎన్ఎడి ప్రాంతాల వరకు ఉంటుందని తెలిపారు. సుమారు పది లక్షల మంది ప్రజానీకం అనారోగ్యం బారిన పడే అవకాశం ఉందన్నారు. ఇప్పటికే అదాని గంగవరం పోర్టు కాలుష్యంతో స్థానిక ప్రజలు అనేక వ్యాధులతో ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. ఈ ఫ్యాక్టరీ విషయమై వచ్చే నెల ఎనిమిదిన జరిగే ప్రజాభిప్రాయ సేకరణలో ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని నిరసన తెలపాలని కోరారు. ఫ్యాక్టరీ రద్దయ్యేంత వరకూ పోరాటం కొనసాగుతుందని తెలిపారు. పార్టీ గాజువాక జోన్ కార్యదర్శి ఎం.రాంబాబు మాట్లాడుతూ... ఒడిశా ప్రజలు ఈ కంపెనీని తీవ్రంగా వ్యతిరేకించిన విషయాన్ని గుర్తుచేశారు. ఈ ఫ్యాక్టరీ ఏర్పాటుపై గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు నోరుమెదపడం లేదని విమర్శించారు. పార్టీ నాయకులు ఎన్.రామారావు మాట్లాడుతూ... సిమెంట్ ఫ్యాక్టరీని నివాస ప్రాంతాల మధ్య ఏర్పాటు చేయడం తగదన్నారు. పార్టీ మల్కాపురం జోన్ కార్యదర్శి పైడిరాజు మాట్లాడుతూ.. పోర్టు కాలుష్యంతో తమ ప్రాంతంలోని కాలనీ వాసులు పడిన ఇబ్బందులను తెలియజేశారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు డి.వెంకటరావు, డి.రమణ, లోకేష్, ఎల్.బంగారు నాయుడు, లక్ష్మణ మూర్తి పాల్గొన్నారు.

దంపతుల ఆత్మహత్య

ప్రజాశక్తి - విజయనగరం కంటోన్మెంట్

దీర్ఘకాలిక అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న దంపతులు ఆత్మహత్య చేసుకున్నారు. ఈ ఘటన శనివారం విజయనగరంలోని విటి అగ్రహారం వై జంక్షన్ సమీపంలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల మేరకు... విటి అగ్రహారం వై-జంక్షన్ సమీపంలో కానూరు సత్యనారాయణ (62), పార్వతీ (55) దంపతులు నివసిస్తున్నారు. వీరికి కుమారుడు, కుమార్తె ఉన్నారు. వారికి పెళ్లిళ్ల అవ్వడంతో వేరుగా ఉంటున్నారు. దంపతులిద్దరూ దీర్ఘకాలిక అనారోగ్య సమస్యలతో బాధపడుతున్నారు. చికిత్స తీసుకున్నా నయం కాకపోవడంతో జీవితంపై విరక్తి చెందారు. ఈ క్రమంలో శుక్రవారం రాత్రి పురుగుమందు తాగి ఆత్మహత్యకు పాల్పడ్డారు. శనివారం ఉదయం ఎంతకీ ఇంటి నుంచి బయటకు రాకపోవడంతో కుమారుడు రమేష్, స్థానికులు పోలీసులకు సమాచారమిచ్చారు. వారు సంఘటనా స్థలాన్ని పరిశీలించి మృతదేహాలను విజయనగరం ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. కుమారుడి ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.



ఎర్రవాగు బ్రిడ్జి పై ప్రవహిస్తున్న వరద నీటిలో నిలబడిపోయిన పిఆర్ఎల్ బస్సు



బస్సును బయటకు తీసుకువస్తున్న క్రేన్

వరద నీటిలో చిక్కుకున్న బస్సు

- ప్రయాణికులను రక్షించిన అధికారులు

ప్రజాశక్తి - ఆళ్లగడ్డ (నంద్యాల జిల్లా)

నంద్యాల జిల్లా ఆళ్లగడ్డ నియోజకవర్గం ఉయ్యాలవాడ మండలం గోవిందపల్లె గ్రామ సమీపంలో నేల బ్రిడ్జిపై ప్రవహిస్తున్న వరద నీటిలో పిఆర్ఎల్ ప్రయివేటు బస్సు చిక్కుకుపోయిన ఘటన శనివారం చోటు చేసుకుంది. స్థానికుల కథనం ప్రకారం... ఉయ్యాలవాడ మండలంలో శనివారం తెల్లవారుజామున భారీ వర్షం కురిసింది. దీంతో, గోవిందపల్లె సమీపంలోని రూపనగుడి చెరువు ఉప్పొంగి ఆ నీరంతా చెరువు అలుగు నుండి ఎర్రవాగులోకి ఉధృతంగా ప్రవహించింది. ఎర్రవాగు మీదుగా నిర్మించిన లో లెవల్ బ్రిడ్జి రహదారిపై నాలుగు అడుగుల మేర నీరు ప్రవహించింది. ఈ క్రమంలో కోవెలకుంట్ల నుంచి జమ్మలమడుగుకు వెళ్తున్న పిఆర్ఎల్ ప్రైవేట్ బస్సు 24 మంది ప్రయాణికులతో బ్రిడ్జి దాటుతుండగా వరద నీటిలో మధ్యలోనే చిక్కుకుంది. విషయం తెలియడంతో గోవిందపల్లె గ్రామస్తులు, ఎస్ఐ రామిరెడ్డి, తహశీల్దార్ ప్రసాద్ బాబు సిబ్బంది వెంటనే బ్రిడ్జి వద్దకు చేరుకున్నారు. ఒక రోప్ ఏర్పాటు చేసి ప్రయాణికులను రక్షించాలని ప్రయత్నించగా సాధ్యం కాకపోవడంతో జెసిబిలను తెప్పించి బస్సు సమీపంలోకి తీసుకెళ్లి జెసిబి బకెట్లో ప్రయాణికులను నిలబెట్టించి సురక్షితంగా ఒడ్డుకు చేర్చారు. మూడు గంటల పాటు శ్రమించి ప్రయాణికులను కాపాడారు. దీంతో, ప్రయాణికులు గ్రామస్తులకు, అధికారులకు, జెసిబి డ్రైవర్‌కు కృతజ్ఞతలు తెలిపారు. తహశీల్దార్ ప్రసాద్ బాబు, ఎస్ఐ రామిరెడ్డి సిబ్బందితో కలిసి క్రేన్ సహాయంతో బస్సును ఒడ్డుకు చేర్చారు.

400 మంది వైసిపి కార్యకర్తలపై కేసులు

ప్రజాశక్తి-మచిలీపట్నం అర్బన్

కృష్ణా జిల్లా మచిలీపట్నం పోలీస్‌స్టేషన్‌లో 40 మంది వైసిపి నేతలు, 400 మంది కార్యకర్తలపై కేసులు నమోదు చేసినట్లు మచిలీపట్నం డిఎస్‌పి చప్పిడి రాజా తెలిపారు. చలో మెడికల్ కాలేజీ పేరుతో శుక్రవారం జరిగిన నిరసనలో పాల్గొన్న మాజీ మంత్రి పేర్ని నాని, దేవినేని అవినాష్, కైలా అనిల్, సింహాద్రి రమేష్ బాబు, ఉప్పాల రాము, మొండితోక జగన్ మోహన్ రావు, డి చక్రవర్తి, పేర్ని కిట్టుతో పాటు సుమారు 400 మంది కార్యకర్తలపై కేసులు నమోదు చేసినట్లు తెలిపారు. అనుమతులు లేకపోయినా గాడేల్లి డేవిడ్ ఇంటి వద్ద భారీగా జనసమూహాన్ని పోగుచేయడం, చలో మెడికల్ కాలేజీ నిరసన కార్యక్రమంలో పాల్గొనడం, మెడికల్ కళాశాలలో పరీక్షలు జరుగుతున్నాయని, శాంతియుతంగా నిరసన తెలియజేయాలని పోలీసులు చేసిన సూచనలను వైసిపి నేతలు పాటించకపోవడంతో వారిపై కేసులు నమోదు చేసినట్లు డిఎస్‌పి తెలిపారు. ఈ మేరకు శుక్రవారం అర్ధరాత్రి ఓ ప్రకటన విడుదల చేశారు.

రద్దీ లేని సమయాల్లో విఐపి దర్శనాలు

- క్యూఆర్‌కోడ్‌తో ఫీడ్‌బ్యాక్
- రూ.500 టికెట్లు రద్దు : కలెక్టర్
- దసరా ఉత్సవాల నిర్వహణపై సమన్వయ సమావేశం



దేవి నవరాత్రుల బ్రోచర్‌ను ఆవిష్కరిస్తున్న కలెక్టర్, సిపి, ఇఒ తదితరులు

ప్రజాశక్తి - విజయవాడ సిటీ

సామాన్య యాత్రికులను దృష్టిలో ఉంచుకొని రూ. 500 టికెట్లను రద్దు చేశామని కలెక్టర్ లక్ష్మీశ తెలిపారు. రద్దీ లేని సమయాల్లో ఉదయం ఏడు నుంచి తొమ్మిది గంటల మధ్య, సాయంత్రం మూడు నుంచి ఐదు గంటల మధ్య విఐపి దర్శనాలు ఉంటాయని తెలిపారు. దసరా మహోత్సవాలు-2025పై కనకదుర్గమ్మ ఆలయం మహా మండపంలో జిల్లా కలెక్టర్ లక్ష్మీశ, సిపి ఎస్‌వి రాజశేఖరబాబు, విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర, ఆలయ ఇఒ శీనా నాయక్, ఆలయ పండితులు, అధికారులతో కలిసి సమన్వయ సమావేశం నిర్వహించారు. కలెక్టర్ మాట్లాడుతూ... అమ్మవారి దర్శనం కోసం వృద్ధులు, వికలాంగులకు సాయంత్రం నాలుగు గంటల నుంచి ఐదు గంటల వరకు ప్రత్యేక ఏర్పాట్లు చేశామన్నారు. క్యూలైన్లలో ప్రతి వంద మీటర్లకు క్యూఆర్ కోడ్‌తో ఫీడ్ బ్యాక్ తెలిపేందుకు ఏర్పాట్లు చేశామని తెలిపారు. ప్రతి 50 మీటర్లకు ఒక అత్యవసర ద్వారాన్ని ఏర్పాటు చేసినట్లు వివరించారు. మోడల్ గెస్ట్‌హౌస్‌లోని కమాండ్ కంట్రోల్ కేంద్రానికి 500 సిసిటివిలను అనుసంధానించినట్లు తెలిపారు. మొత్తం ప్రాంతాన్ని 35 సెక్టార్లుగా విభజించామని, ఒక్కో సెక్టారుకు రెవెన్యూ, విఎంసి, పోలీస్.. ఇలా వివిధ శాఖల అధికారుల బృందాలను నియమించామని వివరించారు. వంద మీటర్లు, 500 మీటర్ల పరిధిలోని సెక్టార్‌లో ఏ సమస్య ఎదురైనా ఈ బృందాలు తక్షణం స్పందించి సరిదిద్దేందుకు చర్యలు తీసుకుంటాయని, కమాండ్ కంట్రోల్ కేంద్రానికి సమాచారం అందిస్తాయని చెప్పారు. అవాంఛనీయ సంఘటనలకు తావులేకుండా భద్రతా ఏర్పాట్లు చేశామని సిపి ఎస్‌వి రాజశేఖరబాబు తెలిపారు. విఎంసి కమిషనర్ ధ్యానచంద్ర మాట్లాడుతూ... మూడు షిఫ్టుల్లో 1,600 మంది సిబ్బంది పారిశుధ్య కార్యక్రమాల్లో పాల్గొననున్నారని చెప్పారు. 405 మొబైల్ టాయిలెట్లను కూడా ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఆలయ ఇఒ శీనా నాయక్ మాట్లాడుతూ.. లడ్డూ ప్రసాదాల తయారీ, విక్రయ కేంద్రాలు, అన్న ప్రసాదం అందించేందుకు చేసిన ఏర్పాట్లు తదితరాలను వివరించారు.

గిరిజన నిరుద్యోగ యువతపై పోలీసు నిర్బంధం

- మంత్రి ఇంటి ముందు నిరసన తెలిపేందుకు వెళ్తున్న వారి అడ్డగింత
- స్పెషల్ డిఎస్‌సి సాధన కమిటీ నాయకుల అరెస్టు
- మంత్రి రాజీనామా చేయాలి : నాయకులు



నిరసన తెలిపేందుకు మంత్రి సంధ్యారాణి ఇంటికి వెళ్తున్న ఆదివాసీ స్పెషల్ డిఎస్‌సి సాధన కమిటీ నాయకులను అడ్డుకుంటున్న పోలీసులు

ప్రజాశక్తి- సాలూరు (పార్వతీపురం మన్యం జిల్లా)

మంత్రి సంధ్యారాణి ఇంటి వద్ద నిరసన తెలిపేందుకు అల్లూరి సీతారామరాజు జిల్లాకు చెందిన గిరిజన నిరుద్యోగ యువత శనివారం వస్తుండగా పోలీసులు నిర్బంధం ప్రయోగించారు. ఆదివాసీ స్పెషల్ డిఎస్‌సి నిర్వహించాలని, జిఒ 3ను పునరుద్ధరణ చేయాలని కోరుతూ పాడేరు, అరకు ప్రాంతాల నుంచి ఆదివాసీ స్పెషల్ డిఎస్‌సి సాధన కమిటీ ఆధ్వర్యాన వాహనాల్లో భారీగా తరలి వస్తున్న వారిని ఎక్కడికక్కడే అడ్డుకున్నారు. స్పెషల్ డిఎస్‌సి సాధన కమిటీ నాయకులు సాగిన ధర్మన్న పడాల్ సహా 20 మంది నిరుద్యోగ యువతీ, యువకులను పోలీసులు అరెస్టు చేశారు. మంత్రి సంధ్యారాణి ఇంటి వద్ద నిరసన తెలిపేందుకు అల్లూరి జిల్లా నుంచి గిరిజన నిరుద్యోగులు వాహనాల్లో బయలుదేరారు. సుంకీ, పి.కోనవలస చెక్‌పోస్టుల వద్ద పోలీసులు వారిని అడ్డుకొని బలవంతంగా వెనక్కి పంపేశారు. రూరల్ సిఐ రామకృష్ణ, టౌన్ సిఐ అప్పలనాయుడు ఆధ్వర్యాన మంత్రి నివాసం వద్ద, పట్టణంలోని ప్రధాన కూడళ్లలో ప్రత్యేక పోలీసు బలగాలు మోహరించాయి. పోలీసుల నిర్బంధాన్ని తప్పించుకొని సాలూరు చేరుకున్న వారిని ఎక్కడికక్కడే అరెస్టు చేశారు. తొలుత 15 మందిని, అనంతరం మరో ఐదుగురిని మంత్రి నివాసానికి వెళ్లే రహదారిలో అరెస్టు చేసి సాలూరు రూరల్, టౌన్, పాచిపెంట పోలీసు స్టేషన్లకు తరలించారు. అనంతరం వారిని విడుదల చేశారు. పోలీసులు అరెస్టు చేసిన వారిలో ఆదివాసీ స్పెషల్ డిఎస్‌సి సాధన కమిటీ నాయకులు రాజు, భాను, సిహెచ్ రావు, ప్రశాంత్ తదితరులు ఉన్నారు. విలేకర్లతో రాజు మాట్లాడుతూ ఏజెన్సీ ప్రాంత గిరిజన నిరుద్యోగ యువకులను టిడిపి కూటమి ప్రభుత్వం మోసగించిందని తెలిపారు. ఆదివాసీ స్పెషల్ డిఎస్‌సి నిర్వహిస్తామని, జిఒ 3ను పునరుద్ధరిస్తామని ఎన్నికల ముందు హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చాక నమ్మకద్రోహం చేయడం తగదన్నారు. మెగా డిఎస్‌సిలో గిరిజన యువతకు రెండు వేల ఉపాధ్యాయ పోస్టులు కేటాయించినట్లు గిరిజన సంక్షేమ శాఖ మంత్రి సంధ్యారాణి పాడేరులో ప్రకటించారని గుర్తు చేశారు. ఏజెన్సీ ప్రాంతంలోని ఉద్యోగాలన్నీ గిరిజనేతరులకే దక్కాయన్నారు. వేలాది మంది గిరిజన నిరుద్యోగ యువకులు డిఎస్‌సి రాస్తే కనీసం పదుల సంఖ్యలో కూడా ఉద్యోగాలు రాలేదని ఆవేదన వ్యక్తం చేశారు. తాము ఎన్నుకున్న గిరిజన ఎమ్మెల్యేలు, మంత్రి అసెంబ్లీలో తమ సమస్యలపై మాట్లాడకుండా మౌనంగా ఉంటున్నారని తెలిపారు. దీనిపై మంత్రి సంధ్యారాణి ఇంటి దగ్గర నిరసన తెలిపేందుకు వస్తే అరెస్టు చేయడం దారుణమన్నారు. తక్షణమే గిరిజన సంక్షేమ శాఖ మంత్రి సంధ్యారాణి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. గిరిజన నిరుద్యోగుల పోరాటానికి ఆదివాసీ గిరిజన సంఘం నాయకులు సీదరపు అప్పారావు, ఎపి వ్యవసాయ కార్మిక సంఘం సహాయ కార్యదర్శి మర్రి శ్రీనివాసరావు, సిఐటియు జిల్లా కార్యదర్శి ఎన్‌వై నాయుడు తదితరులు మద్దతు తెలిపారు.

భారత అతిపెద్ద వాణిజ్య భాగస్వామిగా చైనా

- అమెరికాకు ఎగుమతులు తగ్గడంతో మార్పు



చెన్నయ్ : భారత అతిపెద్ద వాణిజ్య భాగస్వామిగా చైనా అవతరించింది. ఈ ఏడాది ఆగస్టులో అమెరికాకు ఎగుమతులు, దిగుమతులు పడిపోవడంతో భారత్‌కు చైనా అతిపెద్ద వాణిజ్య భాగస్వామిగా మారింది. ట్రంప్ వేసిన అధిక సుంకాలు, జరిమానాలు అమలులోకి రావడంతో గడిచిన ఆగస్టులో అమెరికాకు భారత ఎగుమతులు 16.3 శాతం తగ్గి 6.7 బిలియన్ డాలర్లకు పరిమితమయ్యాయి. ఇంతక్రితం జులైలో 8 బిలియన్ డాలర్ల ఎగుమతులు నమోదయ్యాయి. యుఎస్ సుంకాలు ఏప్రిల్‌లో 10 శాతంగా ఉండగా.. ఆగస్టు 7న 25 శాతానికి, ఆ తర్వాత ఆగస్టు 27 నుంచి 50 శాతానికి పెరిగిన విషయం తెలిసిందే. దీంతో భారత్, అమెరికా మధ్య వాణిజ్యం తగ్గింది. కాగా.. ద్వైపాక్షిక వాణిజ్యంలో అమెరికాను భారత్ వెనక్కి నెట్టి.. చైనా అతిపెద్ద వాణిజ్య భాగస్వామిగా అవతరించింది. ఈ ఏడాది మే నుంచి క్రమంగా అమెరికాకు ఎగుమతులు పడిపోతున్నాయి. మేలో 8.8 బిలియన్ డాలర్లుగా ఉండగా.. జూన్‌లో 8.3 బిలియన్ డాలర్లకు, ఆ తర్వాత జూలైలో 8 బిలియన్ డాలర్లకు తగ్గిపోయాయి. అధిక సుంకాలు అమలులోకి రాగానే, ఆగస్టులో ఎగుమతులు 16.3 శాతం తగ్గాయి. మరోవైపు అమెరికా నుండి దిగుమతులు మరింత తీవ్రంగా పడిపోయాయి. ఆగస్టులో అమెరికా నుండి దిగుమతులు 20.8 శాతం తగ్గి 3.6 బిలియన్ డాలర్లకు చేరాయి. జులైలో 4.5 బిలియన్ డాలర్లుగా ఉండగా మరింత తగ్గాయి. గతేడాది ఆగస్టు నెలతో పోలిస్తే గడిచిన నెలలో దిగుమతులు 18 శాతం తక్కువగా నమోదయ్యాయి. గడిచిన ఆగస్టులో చైనా నుంచి భారత్‌కు దిగుమతులు 0.67 శాతం పెరిగి 10.9 బిలియన్ డాలర్లకు చేరాయి. భారత ఎగుమతులు 22.38 శాతం పెరిగి 1.21 బిలియన్ డాలర్లకు చేరాయి. దీంతో మొత్తం ద్వైపాక్షిక వాణిజ్యం 12.1 బిలియన్ డాలర్లకు పెరిగింది. ఈ పరిణామంతో చైనా ఆగస్టులో భారత్‌కు అతిపెద్ద వాణిజ్య భాగస్వామిగా ఎదిగింది. ట్రంప్ అధిక సుంకాలను ఇలాగే కొనసాగిస్తే రాబోయే నెలల్లో అమెరికాతో వాణిజ్యం మరింత క్షీణించనుందని నిపుణులు అంచనా వేస్తున్నారు. చైనా 2014 నుండి 2018 వరకు, మళ్లీ 2021లో, 2024లో భారత అతిపెద్ద వాణిజ్య భాగస్వామిగా ఉంది. 2022, 2023, 2025 ఆర్థిక సంవత్సరాల్లో అమెరికా అతిపెద్ద వాణిజ్య భాగస్వామిగా ఉంది. 2014కు ముందు యుఎఇ భారత అతిపెద్ద వాణిజ్య భాగస్వామిగా ఉండగా.. ఇప్పుడది మూడో స్థానంలో ఉంది.



గిగ్ వర్కర్లతో కలిసి నిరసన తెలుపుతున్న సిఐటియు రాష్ట్ర అధ్యక్షులు ఎవి.నాగేశ్వరరావు తదితరులు

విశాఖలో గిగ్ వర్కర్ల సమ్మె

ప్రజాశక్తి - కలెక్టరేట్ (విశాఖపట్నం)

విశాఖలో స్విగ్గీ, జొమాటో రైడర్ల (గిగ్ వర్కర్ల) ఆందోళన కొనసాగుతోంది. వారం రోజుల క్రితం సమ్మె చేపట్టిన రైడర్లు మళ్లీ శనివారం సమ్మెకు దిగారు. దీంతో నగరంలో వారి సేవలు బందయ్యాయి. సమ్మెలో భాగంగా డైమండ్ పార్క్ వద్ద నిరసన తెలిపారు. అక్కడ వారికి సిఐటియు రాష్ట్ర అధ్యక్షులు ఎవి.నాగేశ్వరరావు మద్దతు తెలిపి మాట్లాడారు. స్విగ్గీ, జొమాటో రైడర్లు అడుగుతున్నది కొత్తగా జీతాలు పెంచాలని కాదని, పాత రేట్లు ఇవ్వాలని అడుగుతున్నారని, ఆ డిమాండ్‌ను కూడా యాజమాన్యాలు నెరవేర్చకపోవడం దారుణమని అన్నారు. తొలగించిన రైడర్ల ఐడిలను పునరుద్ధరించాలని కోరారు. సమస్య పరిష్కారానికి రాష్ట్ర ప్రభుత్వం చొరవ చూపాలని, లేనిపక్షంలో ఈ ఆందోళన మరింత తీవ్రమై రాష్ట్ర వ్యాప్త ఉద్యమంగా మారనుందని హెచ్చరించారు. జొమాటో సంస్థ ఈ ఏడాది రూ.974 కోట్ల లాభం పొందడం వెనుక రైడర్ల కష్టం ఉందన్నారు. రైడర్ల పోరాటానికి కార్మికవర్గమంతా మద్దతుగా నిలుస్తుందని తెలిపారు. గిగ్ వర్కర్స్ యూనియన్ విశాఖ జిల్లా అధ్యక్షులు బి.జగన్ మాట్లాడుతూ శనివారం సమ్మె జయప్రదమైందని, ఆదివారమూ సమ్మె కొనసాగిస్తామని తెలిపారు. రైడర్ల పోరాటానికి సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్‌కెఎస్‌వి.కుమార్, రాష్ట్ర ఉపాధ్యక్షులు ఆర్‌వి.నరసింహులు, విశాఖ క్యాబ్ యూనియన్ ఉపాధ్యక్షులు సిఎం.శ్రీను, నాయకులు వెంకటేష్, మురళి మద్దతు తెలిపారు. కార్యక్రమంలో గిగ్ వర్కర్స్ యూనియన్ గౌరవాధ్యక్షులు కెఎం.కుమార్ మంగళం, నాయకులు పాల్గొన్నారు.

'జిఎస్‌టి' తగ్గింపు సరుకుల వారీ ప్రకటించాలి

- సిపిఎం డిమాండ్

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

జిఎస్‌టి రేట్ల తగ్గింపు నిర్దిష్టంగా సరుకుల వారీ ప్రకటించాలని సిపిఎం రాష్ట్రకమిటీ డిమాండ్ చేసింది. ఈ మేరకు ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శి వి శ్రీనివాసరావు శనివారం ఒక ప్రకటన విడుదల చేశారు. ఈనెల 22 నుండి అమల్లోకి రానున్న జిఎస్‌టి పన్ను తగ్గింపు ప్రకారం విజయ, సంగం సహకార డైరీలు తమ పాల ఉత్పత్తులపై ధరలు తగ్గిస్తూ ప్రకటించడం పట్ల ఆయన హర్షం వ్యక్తం చేశారు. ఇదే రకంగా అన్ని నిత్యావసర సరుకుల ధరలు, మందుల ధరలు, విద్యా సంబంధమైన వస్తువుల ధరలు ప్రస్తుతం మార్కెట్లో ఎంత రేటు ఉన్నది, జిఎస్‌టి తగ్గింపు తర్వాత ఎంత తగ్గనున్నది నిర్దిష్టంగా ప్రకటించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సంగం, విజయ డైరీ టెట్రా ప్యాక్ పాలు లీటరుకు రూ.5 తగ్గించగా, హెరిటేజ్ పాలు రూ.3 మాత్రమే తగ్గించటం హేతుబద్ధంగా కనిపించడం లేదని ఉదాహరణతో వివరించారు. ఈ రోజు కొన్ని దినపత్రికలలో రిలయన్స్ సహా కొన్ని కంపెనీలు ధరల తగ్గింపును ప్రకటించాయని, కానీ తగ్గింపును ఎంఆర్‌పిపై చూపించాయని పేర్కొన్నారు. పండుగ సందర్భంగా ఇచ్చే డిస్కౌంట్లను పన్ను తగ్గింపుగా ప్రచారం చేసి లాభాలు పొందాలని కార్పొరేట్ కంపెనీలు ప్రయత్నిస్తున్నాయని, ఈ మోసాన్ని అరికట్టాలని డిమాండ్ చేశారు. అన్ని కంపెనీలు తగ్గిన జిఎస్‌టిని పూర్తిగా ప్రజలకు చేరవేయాలని, రేట్లు తగ్గించని వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర అసెంబ్లీలో ముఖ్యమంత్రి ఇచ్చిన ప్రజెంటేషన్‌లో ఏ వస్తువుపై ఎంత శాతం జిఎస్‌టి తగ్గుతుందో చెప్పారు తప్ప ఏ సరుకు ధర ఎంత తగ్గుతుందో, ప్రస్తుతం మార్కెట్లో అమ్ముతున్న ధర ఈ నెల 22 తర్వాత తగ్గే ధర చెప్పలేదని పేర్కొన్నారు. అలా చెప్పకపోతే పెద్దగా ఉపయోగం ఉండదని, ఎంఆర్‌పి రేట్లపై తగ్గించినందువల్ల ప్రజలకు ఉపయోగం జరగదని తెలిపారు. ఒక మెడిసిన్ ధర ఎంఆర్‌పి రూ.100 ఉంటే దానిపై 20 శాతం డిస్కౌంట్‌తో రూ.80కు అమ్ముతారని ఉదాహరించారు. జిఎస్‌టి గతంలో రూ.12 ఉంటే ఇప్పుడు ఏడు రూపాయలు తగ్గుతుందని పేర్కొన్నారు. ఆ ప్రకారం ప్రస్తుతం అదే మందు ధర రూ.73లు ఉండాలని తెలిపారు. కానీ రూ.100లు మీద రూ.7 తగ్గిస్తే 93 రూపాయలకు అమ్మితే ధరలు పెరుగుతాయని వివరించారు. ప్రతి సరుకుపై ప్రస్తుత మార్కెట్ ధర ఆధారంగానే జిఎస్‌టి రేటు ఎంత తగ్గేది ప్రకటించాలని డిమాండ్ చేశారు.

భూములు పొంది పరిశ్రమలు స్థాపించకుండా ఉన్న కంపెనీల పేర్లు ప్రకటించాలి

రాష్ట్ర ప్రభుత్వం నుండి భూములు పొంది పరిశ్రమలు పెట్టని యజమానులకు నోటీసులు ఇస్తామని శాసనసభలో పరిశ్రమల శాఖ మంత్రి టిజి భరత్ ప్రకటించడం పట్ల సిపిఎం రాష్ట్ర కమిటీ తరపున వి శ్రీనివాసరావు హర్షం వ్యక్తం చేశారు. అయితే ఏ కంపెనీలకు నోటీసులు ఇస్తుందో నిర్దిష్టంగా పేర్లు చెప్పలేదని పేర్కొన్నారు. రాష్ట్రంలో అతి తక్కువ ప్రాంతాలలోనే గత పదేళ్లలో భూములు తీసుకున్న వారు పరిశ్రమలు పెట్టారని, అత్యధిక చోట్ల ఇప్పటికీ పనులు ప్రారంభం కాలేదని వివరించారు. దేశంలోనే అత్యంత సంపదపరుడైన అదానీ సైతం విశాఖపట్నంలో 274 ఎకరాల భూములు డేటా సెంటర్ కోసం తీసుకున్నప్పటికీ ఇంతవరకు నిర్మాణమే ప్రారంభం కాలేదని తెలిపారు. కేంద్ర ప్రభుత్వ ఆధ్వర్యంలో నిమ్జ్ సేకరించిన భూములు ప్రకాశం జిల్లాలో నిరుపయోగంగా ఉన్నాయని తెలిపారు. ఇలా అనేకచోట్ల కష్ణపట్నం, వాడరేవు, కాకినాడ ఎస్ఇజెడ్, లేపాక్షి నాలెడ్జి సెంటర్ సహా అనేక ప్రాంతాలలో ఏళ్ల తరబడి ఖాళీగా ఉండి అటు వ్యవసాయ ఉత్పత్తి జరక్క, పరిశ్రమలు స్థాపించకా, ఉపాధి లేక నిరుపయోగంగా ఉన్నాయని వివరించారు. చివరికి ఆ భూములనే బ్యాంకుల్లో తాకట్టు పెట్టి దివాళా ఎత్తినట్లు ప్రకటించి, బ్యాంకులను నష్టపరుస్తున్న కంపెనీలపై చర్య తీసుకోవాలని డిమాండ్ చేశారు. కాబట్టి నిర్దిష్టంగా రాష్ట్రంలో ఎంతెంత భూములు ఎవరెవరు తీసుకున్నారు? ఎక్కడ పరిశ్రమలు ప్రారంభించారు? ఎవరు ప్రారంభించలేదు పేర్లతో సహా ప్రకటించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు.

పని గంటల పెంపును వ్యతిరేకించండి: సిఐటియు

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

ఫ్యాక్టరీలు, షాపులు, సంస్థల్లో పని గంటల పెంపును వ్యతిరేకించాలని సిఐటియు రాష్ట్ర కమిటీ పిలుపునిచ్చింది. ఈ కార్మిక వ్యతిరేక చర్యను ఖండిస్తున్నట్లు ఆ యూనియన్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎవి నాగేశ్వరరావు, సిహెచ్ నర్సింగరావు శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఎన్‌డిఎలో భాగంగా ఉన్న టిడిపి, జనసేన, బిజెపి సభ్యులందరూ ఈ నెల 19న అసెంబ్లీలో ఫ్యాక్టరీలు, షాపులు, సంస్థల్లో పనిచేసే కార్మికుల పని గంటల పెంపును ఆమోదించారని తెలిపారు. వైసిపి అసెంబ్లీకి వెళ్లకుండా బాధ్యతారాహిత్యంగా వ్యవహరిస్తోందని విమర్శించారు. ఈ బిల్లును ఈ నెల 22న శాసనమండలిలో ఆమోదానికి పెట్టే అవకాశం ఉందని తెలిపారు. మండలిలో ఉన్న పిడిఎఫ్, వైసిపి సభ్యులు ఈ పెంపును వ్యతిరేకించాలని, బిల్లుకు వ్యతిరేకంగా ఓటు చేయాలని కోరారు. టిడిపి, వైసిపి సభ్యుల మధ్య విధానాలకు సంబంధించిన తగాదాలు కాకుండా కేవలం నువ్వెంత అంటే నువ్వెంత అనే విధంగా వాదోపవాదాలు కొనసాగుతున్నాయని పేర్కొన్నారు. వైసిపికి నిజంగా కార్మికుల మీద ప్రేమ ఉంటే మండలిలో తమకున్న బలాన్ని ఉపయోగించుకుని బిల్లును ఓడించాలని కోరారు. కర్ణాటక (2023), గుజరాత్ (2025) బిజెపి ప్రభుత్వాలు కార్మికుల పని గంటలు పెంచడాన్ని రాష్ట్ర ఎన్‌డిఎ ప్రభుత్వం ఆదర్శంగా తీసుకుందని పేర్కొన్నారు. విరామంతో కూడా కలిపి ఫ్యాక్టరీల్లో రోజుకు ఉన్న 9 గంటల పనిని 10 గంటలకు పెంచిందని తెలిపారు. 5 గంటల పని తర్వాత విశ్రాంతి ఉన్న నిబంధనను 6 గంటల పని తర్వాతకు మార్చిందని, ప్రత్యేక సందర్భాల్లో కార్మికులు రోజుకు చేయాల్సిన పని గంటలను విశ్రాంతి, విరామాలతో కూడా కలిపి 10:30 గంటలున్న దాన్ని 12 గంటలకు పెంచిందని వివరించారు. షాపులు, సంస్థల్లో పని గంటలను 8 నుంచి 10కు పెంచిందని పేర్కొన్నారు. ఫ్యాక్టరీలు, షాపులు, సంస్థల్లో రక్షణకు సంబంధించిన కొన్ని నిబంధనలు అమలు చేస్తూ మహిళలను రాత్రిపూట కూడా పని చేయడాన్ని అనుమతించారని, ఈ మార్పులను సిఐటియుగా వ్యతిరేకిస్తున్నామని పేర్కొన్నారు. కార్మిక వ్యతిరేక బిజెపి, ఎన్‌డిఎ ప్రభుత్వ విధానాలపై పోరాటం చేయాలని కార్మికులను కోరారు.

కౌలు రైతు సమస్యలకు పరిష్కారం కోరుతూ రేపు చలో అసెంబ్లీ

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

కౌలు రైతు సమస్యలకు పరిష్కారం కోరుతూ ఈ నెల 22న తలపెట్టిన చలో అసెంబ్లీ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కౌలు రైతు సంఘం రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు వై రాధాకృష్ణ, ఎం హరిబాబు పిలుపునిచ్చారు. ఈ మేరకు శనివారం ఒక ప్రకటన విడుదల చేశారు. ప్రభుత్వం రూపొందించిన ముసాయిదాను అసెంబ్లీలో పెట్టి ఆమోదించడంతోపాటు తుది రూపం ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు. విజయవాడ నుంచి జరిగే చలో అసెంబ్లీ కార్యక్రమాన్ని జయప్రదం చేసేందుకు రైతులు, సన్న, చిన్నకారు రైతులు, వ్యవసాయ కూలీలు అధ్యధిక సంఖ్యలో హాజరుకావాలని పిలుపునిచ్చారు. ఎన్నికలకు ముందు హామీనిచ్చినట్లు పాత కౌలు చట్టాన్ని రద్దుచేసి కొత్త కౌలు చట్టాన్ని ఈ అసెంబ్లీ సమావేశాల్లో తీసుకురావాలని వారు డిమాండ్ చేశారు. అన్నదాత సుఖీభవ ప్రతి కౌలు రైతుకు ఇవ్వాలని డిమాండ్ చేశారు.

క్వింటా ఉల్లిని రూ.1200లకు ప్రభుత్వమే కొనాలి

రాష్ట్ర ప్రభుత్వం ఉల్లి రైతులకు హెక్టారుకు రూ.50 వేలు ఆర్థికసాయం అందించాలని నిర్ణయించడం కంటే ఉల్లిని ప్రభుత్వమే చెప్పినట్లు క్వింటా రూ.1200లకు కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. ప్రస్తుతం మార్కెట్లో క్వింటా ఉల్లిపాయలను రూ.300 నుంచి రూ.500లకు మాత్రమే కొనుగోలు చేస్తున్నారన్నారు. ఎకరాకు సుమారు 70 క్వింటాళ్ల ఉల్లిని పండిస్తున్నారని, ప్రభుత్వం నుంచి అందే ఆర్థిక సాయంతో క్వింటాకు సుమారు మరో రూ.300 కలిసే అవకాశం ఉందన్నారు. మొత్తం కలిపితే క్వింటా ఉల్లి రూ.600 నుంచి రూ.800లకు మాత్రమే వచ్చే అవకాశం ఉందన్నారు.

12 నెలల్లో సున్నా లాభం

- మార్కెట్లలో నిరాశపర్చిన రాబడి

ముంబయి : భారత స్టాక్ మార్కెట్లు ఇన్వెస్టర్లను తీవ్ర నిరాశకు గురి చేశాయి. గడిచిన ఏడాది కాలంలో రూపాయి లాభం లేకపోగా.. పైగా నష్టాలను చవి చూశారు. గడిచిన 12 నెలల్లో సెన్సెక్స్ నష్ట రాబడిని నమోదు చేసింది. ఇది ఇతర అంతర్జాతీయ మార్కెట్లతో పోల్చినప్పుడు పేలవమైన ప్రదర్శన, కేంద్ర ప్రభుత్వం ఆదాయపు పన్ను సడలింపు, వడ్డీ రేట్ల తగ్గింపు, దేశీయ నిధుల ప్రవాహానికి తీసుకున్న అనుకూల విధానాలు మార్కెట్లను అలరించలేకపోయాయి. బలహీనమైన కార్పొరేట్ ఆదాయాలు, నిరంతర విదేశీ పోర్ట్‌ఫోలియో ఇన్వెస్టర్లు అమ్మకాలకు మొగ్గు చూపడం మార్కెట్ల నష్టాలకు ప్రధాన కారణమని నిపుణులు పేర్కొంటున్నారు. 2025లో ఇప్పటి వరకు రూ.1.4 లక్షల కోట్ల ఎఫ్ఐఐలు తరలిపోయాయి. డాలర్‌తో రూపాయి మారకం విలువ రికార్డ్ స్థాయిలో 88కి పైగా పడిపోవడం సూచీలను నిరుత్సాహపర్చింది. గతేడాది సెప్టెంబర్‌లో సెన్సెక్స్ ఓ దశలో రికార్డ్ స్థాయిలో 86వేల చేరువలో నమోదయ్యింది. శుక్రవారం సెషన్‌లో 82,626 వద్ద ముగిసింది. ఏడాదిలో దాదాపు 2.27 శాతం నష్టపోయింది.

సంపాదకీయం

శ్రమ దోపిడీ

'మా నిరసనలు ధ్వనించకుండా మీరు మా గొంతులు నులిమేస్తున్నారు. కానీ మా శ్రామిక వర్గం మౌనం అంతకు మించిన శక్తిగా మారి, మిమ్మల్ని ఎదిరించే రోజు తప్పక వస్తుంది' అని చికాగో ఉద్యమ నేత ఆగస్ట్ స్పైస్ తనను ఉరి తీయబోయే ముందు అంటాడు. వారి పోరాటం, ప్రాణత్యాగం... ప్రపంచానికి 8గంటల పని సాధించిపెట్టి దాదాపు 139 సంవత్సరాలు. ఆ పోరాట స్ఫూర్తికి, కార్మికుల హక్కులకు నేడు దేశంలో, రాష్ట్రంలో విఘాతం కలిగే పరిస్థితి తలెత్తింది. 29 కార్మిక చట్టాలను రద్దుచేసి, వాటి స్థానంలో నాలుగు లేబర్ కోడ్‌లను మోడీ ప్రభుత్వం తీసుకొచ్చింది. మేమేం తక్కువ కాదన్నట్టుగా రాష్ట్రంలోని టిడిపి కూటమి ప్రభుత్వం 13గంటల పని విధానం అమలుకు బిల్లు ఆమోదించింది. మహిళలకు వెసులుబాటుగా వున్న నిబంధనలను రద్దుచేసి, రాత్రి షిఫ్టుల్లో పనిచేసేందుకు సమ్మతించింది. వారానికి 70 గంటలు పనిచేయాలన్న ఇన్ఫోసిస్ నారాయణమూర్తి వంటి కార్పొరేట్ల పలుకులు, కార్మిక హక్కులకు మరణశాసనం రాస్తున్నాయి.

ఇవాళ్టి కార్మికుల దుస్థితిని, పాలకుల నిరంకుశ పోకడలను గమనిస్తే... మళ్లీ మేడే ఆవిర్భావం నాటి పరిస్థితులు పునరావృతం కానున్నాయా? అంటే... అవుననే సమాధానం ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ సాక్షిగా రుజువైంది. ప్రస్తుతం అమల్లో వున్న 8గంటల పని విధానాన్ని 13 గంటలకు పెంచారు. ఫ్యాక్టరీల చట్టం 1948ని రాష్ట్రానికి వర్తించేలా సవరణలు చేసే బిల్లుకు అసెంబ్లీ ఆమోదం తెలిపింది. పనిలోపనిగా రాత్రి షిఫ్టుల్లో మహిళలతోనూ పని చేయించుకునేందుకు వీలుగా చట్టంలో సవరణలు చేసేశారు. చట్టంలోని 54వ సెక్షన్ ప్రకారం కార్మికుడు పది గంటలకు మించి పని చేయరాదని పేర్కొంటూనే... ఫ్యాక్టరీ ఇన్‌స్పెక్టర్ అనుమతితో 13 గంటల వరకూ పనిచేయించుకునేందుకు అనుమతించారు. అంటే, 13 గంటల పనికి లైసెన్స్ ఇచ్చేశారు. ఉదయం 6 గంటలకు ముందు రాత్రి 7 గంటల తర్వాత ఫ్యాక్టరీల్లో పనిచేసే మహిళా కార్మికుల సమ్మతితో పనిచేయించుకోవచ్చని సెక్షన్ 66లోని సబ్‌సెక్షన్ 1(బి)లో మార్పులు చేశారు. దీంతో పోరాడి సాధించుకున్న 8గంటల పని విధానానికి తిలోదకాలిచ్చినట్లయింది. 'ఇన్‌స్పెక్టర్ అనుమతి' అనే చట్టబద్ధతతో, కార్మికుల శారీరక, మానసిక ఆరోగ్యం ప్రమాదంలోకి నెట్టబడుతోంది. అలాగే, రాత్రి షిఫ్టుల్లో మహిళలతో పనిచేయించేందుకు 'సమ్మతి' అనే పదంతో చట్టబద్ధత పొందినప్పటికీ, సామాజిక వాస్తవాలు వేరుగా వున్నాయి. పేద, అట్టడుగు వర్గాల మహిళలు అభద్రతా భావంతో తమ సమ్మతి తెలపాల్సిన పరిస్థితి ఏర్పడుతుంది. 'పనిగంటల కాలపరిమితి పెరిగితే, ఆ మేరకు కార్మికవర్గం తమ సాంఘిక జీవితాన్ని, కుటుంబ జీవితాన్ని కోల్పోతుంది' అంటారు కారల్‌మార్క్స్. కార్మికుల జీవితాలను బలిచేసి, పెంచుతున్న ఈ పని భారం, పనిగంటల పెంపుదల... స్వదేశీ, విదేశీ బడా కార్పొరేట్ల ప్రయోజనాలు నేరవేర్చేందుకేనన్నది జగమెరిగిన సత్యం.

ఎనిమిది గంటల పనికి బదులుగా ఆరు గంటల పని దినాన్ని అమలు చేయాలని, అప్పుడే ఉపాధి అవకాశాలు పెరుగుతాయని యూరోపియన్ దేశాల్లో పెద్దఎత్తున చర్చ నడుస్తోంది. తద్విరుద్ధంగా కూటమి ప్రభుత్వ ఆలోచనలు తిరోగమనంలో సాగుతున్నాయి. శాస్త్ర, సాంకేతిక పరిజ్ఞానం అభివృద్ధి చెందుతున్న క్రమంలో 8గంటల పని, ఒత్తిడి తగ్గకపోగా, 13 గంటల పని విధానం తేవడమంటే కార్మికులను శారీరకంగా, మానసికంగా అధిక ఒత్తిడికి గురిచేయడమే. ఇది కార్మిక హక్కులపై దాడి. వారి జీవన ప్రమాణాలను, కుటుంబ జీవితాన్ని నాశనం చేయడమే. 'కరోనా తర్వాత మానసిక ఆరోగ్య సమస్యలు పెరిగాయి. పనిగంటలు పెరగడం వల్ల ఈ సమస్యలు మరింత తీవ్రతరమౌతాయి' అంటారు ప్రముఖ మానసిక వైద్య నిపుణులు శివపాలన్. దీనికితోడు 'మధ్య తరగతి ప్రజలపై ఏఐ ముప్పు పెరిగిందని, దీనివల్ల జాబ్ రోల్స్ మారడం వంటి సమస్యలు ఎదుర్కొంటారని' మెకన్సీ తాజా నివేదిక వెల్లడించింది. 'కార్మికులు తమను తాము విముక్తి చేసుకోవాలంటే, ఐక్యంగా, సంఘటితంగా పోరాడాలి' అంటారు లెనిన్. 8 గంటల పని దినం సాధించిన చారిత్రక విజయం వెలుగులో... కార్మికులు, ఉద్యోగులు మరో పోరాటానికి సన్నద్ధం కావాలి. శ్రామికులు, మహిళలు తమ హక్కుల కోసం గళమెత్తాలి. చికాగో వీరులు అందించిన స్ఫూర్తిని భవిష్యత్తరాలకు అందించాల్సిన బాధ్యత ఒక్క కార్మికులపైనే కాదు...యావత్ ప్రజలపైనా వుంది.

మహనీయుల మాట



దేశమును ప్రేమించుమన్నా
మంచి అన్నది పెంచుమన్నా
వొట్టి మాటలు కట్టిపెట్టవోయ్
గట్టి మేల్ తలపెట్టవోయ్.
- గురజాడ అప్పారావు
జననం: 21.9.1862
మరణం: 30.11.1915

ముప్పేట దాడిలో మీడియా సమరం

ప్రస్తుతం




తెలకపల్లి రవి

ప్రపంచ వ్యాపితంగా 50 దేశాలలో 200 మీడియా సంస్థలు సెప్టెంబర్ మొదటి తేదీన అంతకు ముందెన్నడూ లేని రీతిలో నిరసన తెలిపాయి. మొదటి పేజీని నిరసనాత్మకంగా ప్రచురించి గాజాలో వరుసగా జర్నలిస్టులపై హత్యాకాండనూ, అణచివేతను దృష్టికి తెచ్చాయి. ఇజ్రాయిల్ అమెరికా కూటమి కుట్రలకు బలైన గాజాలోనే కాదు. ప్రపంచమంతటా కూడా మీడియా ఇదే విధమైన దాడులకు దౌర్జన్యాలకూ గురవుతున్నది. మీడియా స్వరూపం అనేక కొత్త రూపాల్లోకి మారిన నేపథ్యంలో అవన్నీ కూడా ఈ దాడికి నలిగిపోతుండడం ఇప్పటి ప్రత్యేక సవాలు. నిజానికి ఇది ప్రజాస్వామ్య సూత్రాలకే సవాలు. అమెరికా నుంచి ఆంధ్రప్రదేశ్, తెలంగాణ వరకూ ప్రతి చోటా ఇదే పరిస్థితి. భారత దేశంలో సంఘ పరివార్‌తో పాటు మోడీ ప్రభుత్వం ప్రత్యక్షంగానూ భావజాల పరంగానూ విమర్శకులపై దాడికి దిగుతుంటాయి. తెలుగు రాష్ట్రాలలో పాలకులు ప్రధాన పాలక పార్టీలూ విమర్శించే మీడియాను ఆడిపోసుకోని రోజుండటం లేదు. ఇదిగాక సినీ సాంస్కృతిక రంగాలకు సంబంధించి కూడా కార్పొరేట్ పడగనీడన ప్రగతి నిరోధక శక్తులు మీడియాను వేటాడుతున్నాయి. ఈ దాడిని మూడు రకాలుగా చూడొచ్చు. మొదటిది-అధికారంతో, రాజకీయ ప్రాబల్యంతో, రెండు-అభివృద్ధి నిరోధక ఫాసిస్టు తరహా భావజాలంతో, మూడు-కార్పొరేట్ యాజమాన్య పద్ధతులతో ప్రలోభాలతో. అధికారం వున్నవారు అరెస్టులు, కేసులు, ఆంక్షలు, అణచివేతలతో అడ్డుకుంటారు. అభివృద్ధి నిరోధక కార్పొరేట్ భావజాలానికి వ్యతిరేకంగా వెళ్లకుండా, బలమైన ప్రత్యామ్నాయ శక్తులకు చోటు కల్పించకుండా దిగ్బంధం చేస్తారు.

ట్రంప్ వేషాల మధ్య...

ఈ సమయంలోనే చూడండి-అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ నేరుగా మీడియాపై విరుచుకుపడటమే గాక డెమోక్రాట్లను బలపర్చిన న్యూయార్క్ టైమ్స్‌పై పరువు నష్టం కేసు వేశారు (కాకపోతే కోర్టు కొట్టివేసింది). మీడియా గోష్టులలో నేరుగా విలేకరులపై వ్యంగ్య వ్యాఖ్యలు, బెదిరింపులు చేస్తున్నారు. అమెరికా సైనిక కేంద్రమైన పెంటగాన్ నుంచి వార్తలు, సమాచారం సేకరించేవారు తాము నిబంధనలు పాటిస్తామని ముందే హామీ పత్రం రాసివ్వాలనీ, ఆ సమాచారాన్ని ఎలా వాడుకోవాలో కూడా ఆంక్షలు అనుసరించాలని ఆదేశాలు జారీ అయ్యాయి. ప్రపంచాధిపత్యం కోసం అమెరికా అందులోనూ ట్రంప్ ఉన్మాదాహంకార పాలనలో కుట్రలూ కుత్సితాలతో చెలరేగిపోతుంటే ఆ విషయాలు ప్రపంచానికి తెలియకుండా బహిరంగ విధానమే తీసుకున్నారన్నమాట. మరో పెద్ద విపరీతం ఏమంటే ట్రంప్ రక్షణ శాఖకు యుద్ధ శాఖ అని పేరు మారుస్తున్నారు. 1949 వరకూ ఆ పేరే వుంటే తర్వాత మార్చారు. కాని నేరుగా యుద్ధ శాఖ అనడమంటే ఎవరో ఒకరిమీద యుద్ధం చేయడం, యుద్ధాలను రెచ్చగొట్టడమే విధానమని ప్రకటించుకోవడమే కదా. వీటన్నిటికీ కేంద్రం పెంటగాన్ గనకే ఈ ఇనుపతెర. ప్రపంచంలో మొదటి ప్రజాస్వామ్య దేశమని తమకు తామే కితాబిచ్చుకుని పత్రికా స్వాతంత్ర్యం కోసం తొలి రాజ్యాంగ సవరణ తెచ్చామనే చోటనే ఇంత ప్రత్యక్ష దాడిని ఎలా చూడటం? అమెరికా మీడియా మొత్తంగా మితవాదం గుప్పిట్లోకి పోయిందని గార్డియన్ ఇటీవల పతాక శీర్షిక ప్రచురించింది. సిబిఎస్ దానికి అనుబంధమైన పారమౌంట్ సంస్థలు నేరుగా ట్రంప్‌కు వంత పాడుతుంటే రూపర్ట్ మర్డోక్ ఫ్యాక్స్ న్యూస్ కూడా అటూ ఇటూ తిరిగి ఆ వైపే మొగ్గుతున్నాయి. ఏమంటే ట్రంప్ వచ్చాక వారి షేర్ల ధరలు 40 శాతం పెరిగాయట. న్యూయార్క్ టైమ్స్ మొన్నటి ఎన్నికల్లో కూడా నేరుగా కమలా హారిస్‌ను బలపర్చింది గానీ విధానాల పరంగా ఆ పరిధికి భిన్నమేమీ కాదు. మొత్తంపైన వేల మంది పాత్రికేయుల తొలగింపు, ఆంక్షలు భారాల పెంపు, హామీల రద్దు వంటి వాటితో కూడా కార్పొరేట్ సంస్థలు లొంగదీసుకుంటున్నాయని రిపోర్టర్స్ శాన్స్ బార్డర్స్ (సరిహద్దులు లేని విలేకరులు) అనే సంస్థ సవివరంగా ప్రకటించింది. భారతీయులతో సహా ట్రంప్ తాకిడికి గురవుతున్న తీరు చూస్తున్నాం గానీ ఈ కొత్త ఆంక్షల్లో సోషల్ మీడియా ఖాతాల వివరాలు కూడా ఇవ్వాలని ఆదేశించడం గమనించదగింది. గాజాలో జర్నలిస్టులు నేరుగా పోస్టులు పెట్టి ప్రాణాలు కోల్పోతుంటే పట్టలేదు గానీ అమెరికా వెళ్లిన భారతీయ విద్యార్థులు బుద్ధి జీవులు పాలస్తీనాకు సంఘీభావం చెప్పడాన్ని నిషేధించడం చూస్తున్నాం.



> వాస్తవానికి భారత ప్రధాన మంత్రిగా మోడీ ఇంతవరకూ ఒక్క మీడియా గోష్టి కూడా జరిపింది లేదు. ఆయన గుజరాత్ ముఖ్యమంత్రిగా వుండగా 2002 జాతి హత్యాకాండ గురించి గట్టిగా అడిగినందుకు టీవీ ఇంటర్వ్యూ నుండి లేచిపోయారు. దానినుంచి మీరు నేర్చుకున్న గుణపాఠమేమిటని ఎవరో అడిగితే మీడియా మేనేజ్‌మెంట్ బాగా చేసి వుండాల్సిందన్నారు. అంతేగానీ మత రాజకీయాలు, పాలనలో ప్రజాస్వామ్యం వంటి వాటి జోలికి పోలేదు. ప్రధాని అయ్యాక మోడీ ఆ పాఠమే అమలు చేసి నిర్దాక్షిణ్యంగా నిక్కచ్చిగా మీడియా మేనేజ్‌మెంట్ మొదలెట్టారు. అస్మదీయ మీడియాకు రూ.వేల కోట్ల అడ్వర్టయిజ్‌మెంట్లు ఇస్తూ గోడీ మీడియాను సృష్టించుకున్నారు. టీవీ ఛానళ్లు, పత్రికలు మొత్తంగా గుప్పిట్లోకి తెచ్చుకున్నారు. సోషల్ మీడియాలో సంఘపరివార్ సామ్రాజ్యమే ఏర్పాటు చేసుకున్నారు. ప్రత్యర్థులపై, ప్రగతిశీల శక్తులపై విష విద్వేష ప్రచారానికి వాటిని పనిముట్టుగా మార్చుకున్నారు. ఈ అదుపాజ్ఞలు, నియంత్రణలు, ప్రలోభాల మధ్య మీడియా మోడియాగా మార్చివేయబడింది. ఇందుకు కార్పొరేట్ శక్తుల అండదండలు పుష్కలం.

మోడీ మేనేజ్‌మెంట్‌లో..

ఇక స్వదేశానికి వస్తే మోడీ సర్కారు మీడియాపై ఉక్కు పిడికిలి అంతకంతకూ బిగిస్తున్న పరిస్థితి. మీడియా స్వేచ్ఛకు సంబంధించిన సూచికలో మన దేశం 180 దేశాలలో 151 స్థానంలో వుంది. ఈ విషయమై ఆర్.జె.డి సభ్యుడు మనోజ్ కుమార్ పార్లమెంట్‌లో ప్రశ్న వేస్తే సమాచార పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి ఎల్.మురుగన్ సమాధానమే దాటేశారు. దేశంలో 1,54,000 ప్రచురణలు నడుస్తున్నాయనీ, 700 ప్రైవేటు టీవీ ఛానళ్లు వున్నాయనీ, అసంఖ్యాకమైన యూట్యూబ్ ఛానళ్లున్నాయని ఏవేవో లెక్కలతో సరిపెట్టారు. 1995 కేబుల్ టీవీ నెట్‌వర్క్, 2021 ఐ.టి చట్టం దేశంలో మీడియాకు వర్తిస్తాయని పైపైనే జవాబిచ్చారు. అంతేగాని మీడియా స్వేచ్ఛకు సంబంధించి ఎందుకు వెనకబడి పోయామన్నది మాత్రం మాట్లాడలేదు. ఎమర్జెన్సీ యాభై ఏళ్ల సందర్భంలో అప్పటి సెన్సార్ షిప్‌ను అప్రజాస్వామిక పోకడలను ఖండించేప్పుడు ప్రస్తుత పరిస్థితి అంతకన్నా అధ్వాన్నంగా వుందని మీడియా విమర్శకులు సోదాహరణంగా చెబుతున్నారు. వాస్తవానికి భారత ప్రధాన మంత్రిగా మోడీ ఇంతవరకూ ఒక్క మీడియా గోష్టి కూడా జరిపింది లేదు. ఆయన గుజరాత్ ముఖ్యమంత్రిగా వుండగా 2002 జాతి హత్యాకాండ గురించి గట్టిగా అడిగినందుకు టీవీ ఇంటర్వ్యూ నుండి లేచిపోయారు. దాని నుంచి మీరు నేర్చుకున్న గుణపాఠమేమిటని ఎవరో అడిగితే మీడియా మేనేజ్‌మెంట్ బాగా చేసి వుండాల్సిందన్నారు. అంతేగానీ మత రాజకీయాలు, పాలనలో ప్రజాస్వామ్యం వంటి వాటి జోలికి పోలేదు. ప్రధాని అయ్యాక మోడీ ఆ పాఠమే అమలు చేసి నిర్దాక్షిణ్యంగా నిక్కచ్చిగా మీడియా మేనేజ్‌మెంట్ మొదలెట్టారు. అస్మదీయ మీడియాకు రూ.వేల కోట్ల అడ్వర్టయిజ్‌మెంట్లు ఇస్తూ గోడీ మీడియాను సృష్టించుకున్నారు. టీవీ ఛానళ్లు, పత్రికలు మొత్తంగా గుప్పిట్లోకి తెచ్చుకున్నారు. సోషల్ మీడియాలో సంఘపరివార్ సామ్రాజ్యమే ఏర్పాటు చేసుకున్నారు. ప్రత్యర్థులపై, ప్రగతి శక్తులపై విష విద్వేష ప్రచారానికి వాటిని పనిముట్టుగా మార్చుకున్నారు. ఈ అదుపాజ్ఞలు, నియంత్రణలు, ప్రలోభాల మధ్య మీడియా మోడియాగా మార్చివేయబడింది. ఇందుకు కార్పొరేట్ శక్తుల అండదండలు పుష్కలం. అదానీ మిగిలిన రంగాలను ఆక్రమించడంతో పాటు మీడియాలోనూ 40 శాతం కైవశం చేసుకున్నారు. ఎన్‌డిటివి కన్నా ఇందుకు మరో ఉదాహరణ వుండదు. ఇంత చేసినా కొరకరాని కొయ్యలా ప్రజాస్వామ్యం, లౌకిక భావజాలం, సామ్రాజ్యవాద వ్యతిరేక చైతన్యం అనే మీడియాను అణచివేసేందుకు రాజ్యబలాన్ని ధనబలాన్ని విచ్చలవిడిగా ప్రయోగించడం పరిపాటిగా మారింది. న్యూస్ క్లిక్, వైర్ వంటి వాటి విషయంలో జరిగిందేమిటో దేశమంతా చూసింది.

రెండు శిబిరాలుగా...

తెలుగు మీడియాలోనూ ఈ లక్షణాలు మనం ఇప్పుడు ప్రత్యక్షంగా చూస్తున్నాం. ప్రముఖంగా వెలువడే పత్రికలు ప్రసారమయ్యే ఛానళ్లలో ప్రాంతీయ పార్టీల చుట్టూ తిరగడమే గానీ దేశాన్ని పాలించే బిజెపికి, మోడీ సర్కారుకు వ్యతిరేకంగా విమర్శనాత్మక కథనాలు నామ మాత్రంగా మారిపోతున్నాయి. వాటి యాజమాన్య స్వరూపంలోనూ మార్పులు వచ్చేశాయి. చెప్పాలంటే ఒక ప్రముఖ పత్రికలో ఎడిట్ పేజీ వ్యాసాలు కూడా అభిప్రాయ ప్రకటనలుగా గాక కాలక్షేప సాధనాలుగా మారాయి. మొత్తం 16 లేదా 20 పేజీలలో రాజకీయేతర సమాచారం, కథలు, కబుర్లు పెద్ద భాగం ఆక్రమిస్తున్నాయి. ఇక ఆ పత్రికలు, ఛానళ్ల ప్రాంతీయ పార్టీల పట్ల తమ అనుకూల ప్రతికూలతలను బట్టి అస్మదీయ తస్మదీయ పాత్ర పోషిస్తుంటాయి. ఒకరు ఏం చేసినా తప్పు పట్టడం, ఒకరు ఏం చేసినా పొగడటం వాటి ఏకైక సూత్రం. జాతీయంగా మోడీ మోతే. ఏవో కొన్ని స్వల్ప మినహాయింపులు లేవని కాదుగానీ ప్రజా సమస్యల విస్తృత కోణం మాత్రం మాయమై పోవడం ప్రత్యక్షంగా కనిపిస్తున్న సత్యం. ఎ.పి లో మాజీ ముఖ్యమంత్రి జగన్ ప్రమాణ స్వీకార వేదిక నుంచే నచ్చని మీడియాపై దాడి ఎక్కుపెట్టారు. తర్వాత సోషల్ మీడియా పైనా కేసులు, అరెస్టులు నడిచాయి. ఇప్పుడు చూస్తే టిడిపి కూటమిలోనూ అందుకు పెద్ద భిన్నమైన పరిస్థితి కాదు. డబుల్ ఇంజన్ సర్కార్ అంటూ కేంద్ర పద్ధతులను ఇక్కడ అమలు చేస్తూ ప్రత్యర్థి మీడియాపై కేసులు నడిపిస్తున్న స్థితిపై ఇండియన్ న్యూస్ పేపర్ సొసైటీ (ఐ.ఎన్.ఎస్) ఎడిటర్స్ గిల్డ్ వంటివి కూడా నిరసన చెబుతున్నాయి. మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణ, విశాఖ స్టీల్‌ప్లాంట్ అమ్మకం పథకాల వంటి వాటి పైన కూడా ఈ మీడియాల కథనాలు వాటి వాటి కోణంలో వుంటున్నాయే తప్ప విశాల ప్రజా ఉద్యమ ప్రతిధ్వనులుగా లేవు. టిటిడి తో సహా ఆలయాలు, మత వ్యవహారాల పైన కూడా ఇదే ద్వంద్వవైఖరి. తెలంగాణలో బిఆర్ఎస్, కాంగ్రెస్ మధ్య కూడా ఇదే ఘర్షణ ప్రతిధ్వనులు మీడియాలో చూస్తుంటాం. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిట్ చాట్ సంప్రదాయంతో కొంత సమాచారం పంచుకోవడానికి ప్రయత్నించడం గతంలో కెసిఆర్ అనుసరించిన పద్ధతికి భిన్నంగా నడుస్తున్నది కానీ మీడియా లక్షణాలలో పెద్ద తేడా లేదు. బిజెపి జాతీయంగా పోషించే పాత్ర ఇక్కడా చూపించడంతో పాటు వీలు చిక్కినప్పుడల్లా మతతత్వ కోణాలు తీసుకురావడం, కేంద్రం అధికారాన్ని ఇక్కడ ప్రదర్శించడం అదనం. రెండు చోట్లా కూడా సమస్యలపై విధానపరమైన అంశాల కన్నా వ్యక్తిగత దూషణలు, చవకబారు సవాళ్లు మీడియా చర్చలను ఆక్రమించడం రివాజుగా మారిపోయింది. మీడియాలోనూ సోషల్ మీడియా లోనూ ప్రజాస్వామిక లౌకిక భావుకులు, సంస్థలూ తమ పాత్ర నిర్వహిస్తున్నా అవకాశవాద ధోరణులు కూడా తొంగి చూస్తుంటాయి. ఆ ముసుగులో పార్టీలకు వంత పాడటం, స్వప్రయోజనాలు సాగించుకోవడం, రకరకాల పిల్లిమొగ్గలతో దారితప్పించడం చూస్తుంటాం. అన్ని కోణాలూ ఒకే చోట పరిశీలించడం సాధ్యం కాని పని. అయితే ప్రజావరణంలో మీడియా భావ స్వేచ్ఛను కాపాడుకోవడం, ఇందుకోసం పని చేసేవారికి రక్షణ వుండేలా చూడటం మాత్రం అత్యవసరం. ఆ పైన ఎవరు ఎందుకు ఏం చెబుతున్నారు చూపిస్తున్నారనేది ప్రజలు అప్రమత్తంగా నిర్ణయించుకోగలరని విశ్వసించాలి. ఆ అవగాహనా పెంచాలి. ★

పిపిపి నుండి ఆస్పత్రిని కాపాడుకున్న రాంచీ ప్రజలు

అమన్

> ప్రపంచ బ్యాంక్, ఐఎఫ్‌సి కలిసి ప్రతిపాదించిన ప్రైవేటీకరణ ప్రణాళిక ప్రజా ఉద్యమ బలంతో స్పష్టంగా వెనక్కు నెట్టబడింది. రాంచీ యొక్క అతి పెద్ద ప్రజా ఆసుపత్రిని ప్రజలు కాపాడుకోగలిగారు. భారతదేశంలో ఆరోగ్య సేవలను ప్రైవేటీకరించి తీరాలని ప్రపంచబ్యాంకు నిర్దేశిస్తోంది. అయితే, విస్తృత వర్గాలకు చెందిన ప్రజలు ఐక్యంగా ఈ తరహా ప్రయత్నాలను అడ్డుకోవచ్చని, అంతర్జాతీయ సంస్థలను కూడా వెనక్కి నెట్టవచ్చని రాంచీ అనుభవం తెలియచేస్తోంది. విజ్ఞప్తులు, సంతకాల సేకరణ, వీధి సమావేశాలు, ధర్నాలు, న్యాయపరమైన చొరవ వంటి సాధారణ కార్యక్రమాలతో పాటు నిరంతరాయంగా వాటిని కొనసాగించడం, ఐక్యతను నిలుపుకోవడం ద్వారా రాంచీ ప్రజలు ఈ విజయాన్ని సాధించారు.

రాంచీ లోని రెడ్ బ్రిక్ లేడీ ఇర్విన్ ఆస్పత్రి ఇప్పుడు విస్తృతంగా అభివృద్ధి చెందుతోంది. ఈ ఆస్పత్రిని 1933లో చోటా నాగ్‌పూర్ ప్రాంతంలో ఏకైక స్త్రీరోగ, ప్రసూతి వైద్యశాలగా స్థాపించారు. తరువాత, బిర్లా గ్రూపు దాదాపు 210 ఎకరాల భూమిని దానం చేయడంతో, ఇది బిర్లా ఆసుపత్రిగా ప్రాచుర్యం పొందింది. అప్పటి నుంచి ఈ ప్రాంతంలోని పేదలు, గిరిజన ప్రజలకు ముఖ్యంగా ప్రసూతి సంబంధ వైద్య సహాయం కోసం ఇది ఏకైక ఆశగా నిలిచింది. కాలక్రమేణా రాంచీ సదర్ ఆస్పత్రిగా మారి... రేబిస్, క్షయ వ్యాధి, చిన్న గాయాలు, ఇతర సాధారణ వ్యాధుల చికిత్స కోసం ప్రసిద్ధి చెందింది.

అయితే, 2014 మధ్యలో, జార్ఖండ్ ప్రభుత్వం ప్రకటించిన ఒక ప్రణాళిక ఈ ఆస్పత్రిపై తీవ్ర ప్రభావం చూపింది. ఆ ప్రణాళికలో రాంచీ సదర్ హాస్పిటల్ లోని ప్రధాన సేవలను పబ్లిక్, ప్రైవేట్, పార్టనర్‌షిప్ (పిపిపి) ద్వారా ప్రైవేటీకరించాలనేది లక్ష్యంగా ప్రభుత్వం ప్రకటించింది. పిపిపి ద్వారా సమర్థత పెరుగుతుందని, ఆధునీకరణ జరుగుతుందని ప్రభుత్వం పేర్కొంది. కానీ, సామాన్య ప్రజలు, ఉద్యమకారులు, ఆరోగ్య కార్యకర్తలల్లో మాత్రం వెంటనే ఆందోళన మొదలైంది. అల్పాదాయ వర్గాల ప్రజలకు అందుబాటులో వైద్యం లభిస్తుందా? లేక ప్రభుత్వ వైద్యసేవలు కార్పొరేట్ నియంత్రణలోకి వెళ్లిపోతాయా? అన్నదే ఆ ఆందోళన.

2014లో సీఎం రఘువర్ దాస్ నేతృత్వంలోని బిజెపి ప్రభుత్వం ఆ ప్రతిపాదన చేసింది. ఇది ప్రపంచ బ్యాంక్ ప్రైవేట్ రంగ పెట్టుబడి విభాగమైన ఇంటర్నేషనల్ ఫైనాన్స్ కార్పొరేషన్ సహకారంతో రూపుదిద్దుకుంది. ఈ ప్రణాళిక ప్రకారం, పిపిపి మోడల్‌లో డయాగ్నస్టిక్ సర్వీసులు, పాథాలజీ ల్యాబ్‌లు, పలు నాన్-క్లినికల్ కార్యకలాపాలను ప్రైవేట్ కంపెనీలకు అప్పగించాలనుకున్నారు. ప్రైవేట్ పెట్టుబడి వస్తే మెరుగైన సౌకర్యాలు ఏర్పడతాయి, ఆలస్యాలు తగ్గుతాయి, నిర్వహణ మెరుగు పడుతుందని పిపిపి అప్పగించడానికి కారణాలుగా ప్రభుత్వం చెప్పింది. అయితే ఉద్యమకారులు చెప్పిన విషయాలు వేరే. ఇలాంటి ప్రైవేటీకరణకు సాధారణంగా వైద్య సేవల ఖర్చు పెరుగుతుందని, తక్కువ ఆదాయం ఉన్న వర్గాల వారు ఆస్పత్రి నుండి బయటకు గెంటివేయబడతారని, సామాజిక బాధ్యత గణనీయంగా తగ్గిపోతుందని వారు వాదించారు.

వాస్తవానికి, ఇంటర్నేషనల్ ఫైనాన్స్ కార్పొరేషన్ (ఐఎఫ్‌సి) తన వెబ్‌సైట్‌లో రాంచీ సదర్ హాస్పిటల్‌ను పిపిపి లోకి మార్పు చేయల్సిన ప్రాజెక్టుగా పేర్కొంది. ఈ ప్రాజెక్ట్‌కు ఐఎఫ్‌సిని అధికారికంగా ట్రాన్సాక్షన్ అడ్వైజర్‌గా నియమించారు. ఈ మార్పు ప్రణాళికను ప్లానింగ్ చేయడం, ప్రతిపాదనను మార్కెట్ చేయడం, బిడ్ డాక్యుమెంట్లు సిద్ధం చేయడం, కాంట్రాక్ట్ కుదిరే వరకు బిడ్డింగ్ ప్రక్రియలో ప్రభుత్వానికి సహకరించడం వంటి బాధ్యతలు ఈ సంస్థకు అప్పగించారు. రాష్ట్ర ప్రభుత్వం-ప్రైవేట్ హెల్త్ కార్పొరేషన్ల మధ్య పబ్లిక్, ప్రైవేట్, పార్టనర్‌షిప్ ద్వారా రూ.100 కోట్లు వ్యయంతో ఈ ప్రాజెక్ట్‌కు బ్లూప్రింట్ సిద్ధం చేశారు. తర్వలోనే మెదాంతా, అపోలో, ఎస్కార్ట్స్ వంటి ఆసుపత్రుల సిఇఓలు ఈ ఒప్పందం కోసం రాంచీకి పరుగెత్తుకొచ్చారు. మరో మాటలో చెప్పాలంటే, రాంచీ లోని కీలక ప్రభుత్వ ఆసుపత్రి నిర్వహణను కార్పొరేట్ సంస్థలకు అప్పగించడానికి ప్రపంచ బ్యాంక్ ఏజెన్సీ చక్కగా సిద్ధం చేసిన ప్రణాళిక ఇది.

ప్రజా ప్రతిఘటన ఇలా ప్రారంభమైంది

రాంచీలోని పలు సామాజిక సంస్థలు ఈ విధానంలో ఉన్న ప్రమాదాన్ని గ్రహించాయి. రాంచీ సదర్ హాస్పిటల్ కేవలం ఒక సాధారణ ఆస్పత్రి కాదు. ఇది మొత్తం జార్ఖండ్ లోని లక్షలాది మంది పేదలకు ఉన్న ఏకైక ఆధారం. దీన్ని ప్రైవేటీకరించడం వలన ఫీజులు భరించలేని వారికి అవసరమైన వైద్యం అందుబాటులో ఉండదు.

పలు సివిల్ సొసైటీ సంస్థలు, ప్రజా విజ్ఞాన సంస్థలు, మహిళా, యువజన, గిరిజన సంఘాలు, వృత్తి-వాణిజ్య సంఘాలు, వీధి వ్యాపారులు, వైద్యులు, పారామెడిక్స్, రాజకీయ పార్టీలు, అలాగే పి.పి.వర్మ, ఫాదర్ స్టాన్ స్వామి, ప్రొ. ప్రభాత్ సింగ్, దయమణి బార్లా, డా.కరుణా ఝా తదితర మేధావులు ప్రైవేటీకరించాలన్న ప్రభుత్వ నిర్ణయానికి వ్యతిరేకంగా నిలబడ్డారు. జన్ స్వాస్థ్య అభియాన్‌తో సహా విస్తృతమైన సంస్థలు, వ్యక్తులు చేతులు కలిపారు. 'సదర్ ఆస్పత్రాల్ బచావో ఆందోళన్' పేరుతో సంయుక్త వేదికను ఏర్పాటు చేసి, ప్రభుత్వ ఆధ్వర్యంలో నడుస్తున్న సదర్ ఆసుపత్రిని ప్రైవేటీకరణ నుంచి రక్షించే ఉద్యమాన్ని ప్రారంభించారు.

ఈ ఉద్యమం సామాన్య ప్రజలను ఆకర్షించింది. వారు ఈ వేదిక చేపట్టిన నిరసన కార్యక్రమాల్లో పాల్గొనడం ప్రారంభించారు. ఎస్‌యుసిఐ, సిపిఐ, సిపిఎం, ఆర్‌జెడి వంటి రాజకీయ పార్టీలు కలిసివచ్చాయి. పలువురు సామాజిక కార్యకర్తలు, గిరిజన నాయకులు ఆ ఉద్యమానికి మద్దతు ఇచ్చారు. గవర్నర్, ముఖ్యమంత్రి, జార్ఖండ్ ఆరోగ్య కార్యదర్శికి పిటిషన్లు, విజ్ఞప్తులు అందాయి. ఈ ప్రతిఘటనలో ప్రజా స్థాయిలో మొదటి ముఖ్యమైన అడుగు 2014 జులై 28న పడింది. ఆ రోజున ఈ వేదిక ముఖ్యమంత్రికి ఒక విజ్ఞప్తిని సమర్పించింది. ఆ విజ్ఞప్తిలో ఆసుపత్రిని ప్రైవేట్ రంగానికి అప్పగించాలన్న ప్రతిపాదనను స్పష్టంగా వ్యతిరేకిస్తున్నట్లు పేర్కొన్నారు. ఆసుపత్రి ప్రభుత్వ నిర్వహణలోనే కొనసాగాలని డిమాండ్ చేశారు. దీని తరువాత, 2014 ఆగస్టు 3న రాంచీలోని అత్యంత రద్దీగా ఉండే ఫిరయాలాల్ చౌక్ వద్ద సంతకాల సేకరణ కార్యక్రమం ప్రారంభమైంది. ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా సంతకాలు చేయాలని ఈ ఉద్యమం సాధారణ ప్రజలకు పిలుపునిచ్చింది. ఈ ప్రచారం వేగంగా ఊపందుకుంది. నగరమంతా వ్యాప్తి చెందింది. తమకు తెలియకుండా, తమ ఆస్పత్రికి సంబంధించిన ఒక ముఖ్యమైన నిర్ణయం తీసుకున్నారన్న అవగాహన ప్రజల్లో పెరిగింది. తర్వాతి కాలంలో వీధి సమావేశాలు, పాంప్లెట్ల పంపిణీ, బహిరంగ కార్యకలాపాలు వంటి చర్యలు చేపట్టారు. ప్రభాత్ ఖబర్, దైనిక్ భాస్కర్ వంటి పత్రికలు ఈ నిరసనల గురించి వార్తలు రాశాయి.

విస్తృత ఐక్యతతో ముందుకు

ఈ ఉద్యమం విస్తృత సామాజిక, రాజకీయ సంస్థలు, గ్రూపులు ఆధారంగా జరిగింది. వివిధ వామపక్ష, సామాజిక పార్టీలు, సంస్థలు, చివరకు ఆరోగ్య సిబ్బంది, ప్రభుత్వ వైద్యులు కూడా ఈ ఆందోళనకు మద్దతు తెలిపారు. ప్రభుత్వ నిర్ణయాన్ని బాహాటంగా వ్యతిరేకించారు. 2015 జూన్‌లో ఒక ప్రతినిధి బృందం గవర్నర్‌ను కలిసి తమ డిమాండ్లను వివరించింది. సదర్ ఆసుపత్రిలోని అన్ని శాఖలు ప్రభుత్వ నిర్వహణలో ఉండాలి. పడకల సంఖ్య పెంచాలి. ఆస్పత్రిని ప్రైవేటీకరించే బదులు మరింతగా బలపర్చడానికి ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని గవర్నర్‌ను కోరారు.

2015 జూన్‌లో ధర్నా నిర్వహించారు. దీనిలో 8-పాయింట్ల డిమాండ్ చార్టర్‌ను ప్రకటించారు. దీంతో అప్పటి వార్తాపత్రికల్లోని వార్తల ప్రకారం పిపిపి పద్ధతిలో ఆస్పత్రిని అప్పగించడానికి ఎటువంటి ప్రక్రియ ప్రారంభం కాలేదని ప్రభుత్వం ప్రకటించింది. నిరంతర ప్రజా ఒత్తిడి ప్రభుత్వంపై ప్రభావం చూపుతోందనడానికి ఒక స్పష్టమైన సంకేతం ఈ ప్రకటన. ఆ తరువాత ప్రైవేటీకరణ ప్రణాళిక నిలిచిపోయింది. వివిధ రూపాల్లో నిరంతరం కొనసాగిన ప్రజా ఆందోళనలు తన నిర్ణయాన్ని ఉపసంహరించుకునేలా ప్రభుత్వంపై ఒత్తిడి పెంచాయి.

అసాధారణంగా, ధార్మికవేత్త అయిన ఒక వ్యాపారవేత్త పిపిపి నిర్ణయానికి వ్యతిరేకంగా రాష్ట్ర హైకోర్టులో పిల్ దాఖలు చేశారు. సదర్ ఆసుపత్రి బచావో ఆందోళన్ దీనిలో ఇంప్లీడ్ అయ్యింది. రాంచీ సిటిజన్స్ ఫోరమ్ చైర్మన్, ప్రముఖ న్యాయవాది ఎంకె హబీబ్, రాంచీ సిటిజన్స్ ఫోరమ్ సెక్రటరీ డా.ప్రభాత్ సింగ్ కూడా జోక్యం చేసుకున్నారు. హబీబ్ మార్గదర్శకత్వంలో సదర్ ఆస్పత్రి బచావ్ ఆందోళన్ తరపున వాదనలు వినిపించిన అడ్వకేట్ జయంత్ పాండే మెదాంతా, అపోలో వంటి కార్పొరేట్ సంస్థల భాగస్వామ్యం కారణంగా వైద్య ఖర్చులు ఎలా పెరుగుతాయో డాక్యుమెంట్లతో సహా కోర్టులో వివరించారు ఉచిత వైద్యసేవల వసతి నిలిచి పోతుందని కూడా నిరూపించడానికి ఆయన ప్రయత్నించారు. సంబంధిత డేటా సమర్పించడం ద్వారా, పిపిపి కారణంగా జార్ఖండ్ లోని ఏకైక ప్రైవేటు ఆసుపత్రికన్నా ఎక్కువ చార్జీలు చెల్లించాల్సి ఉంటుందని న్యాయస్థానంలో నిరూపణ అయ్యింది. అంతేకాదు, సాధారణ వ్యాధుల ప్రాథమిక చికిత్సను కూడా పక్కన బెడతారని, ఖరీదైన చికిత్సలపైనే దృష్టి పెడతారని తేలింది. కోర్టు రాష్ట్ర ప్రభుత్వ ఆరోగ్య కార్యదర్శితో పాటు ఆరోగ్య మంత్రికి కూడా సమన్లు జారీ చేసింది. అడ్వకేట్ జయంత్ పాండే వాదనలు, ప్రజా నిరసన డాక్యుమెంట్లను కోర్టు సానుకూలంగా తీసుకుంది. దీంతో రఘువర్ దాస్ నేతృత్వంలోని రాష్ట్ర ప్రభుత్వం, ఇంటర్నేషనల్ ఫైనాన్స్ కార్పొరేషన్లు డాక్యుమెంటరీ సాక్ష్యానికి వ్యతిరేకంగా బలమైన ఆధారాలను కోర్టులో చూపలేకపోయారు.



ప్రజల విజయం

కోర్టు రాష్ట్ర ప్రభుత్వానికి ప్రైవేటీకరణ ప్రతిపాదనలను రద్దు చేయమని ఆదేశాలు జారీ చేసింది. అలాగే పిపిపి కాంట్రాక్టులో పేర్కొన్న అన్ని బాధ్యతలను పూర్తిచేయడానికి స్వీయ బాధ్యత తీసుకోవాలని కూడా ప్రభుత్వాన్ని ఆదేశించింది. దీంతో ప్రభుత్వం వెనక్కు తగ్గింది. ప్రజల సమ్మతి లేకుండా ఎటువంటి ప్రైవేటీకరణ పనులు జరగవని రాష్ట్ర ఆరోగ్యశాఖ మంత్రి ప్రకటించారు. ప్రపంచ బ్యాంక్, ఐఎఫ్‌సి కలిసి ప్రతిపాదించిన ప్రైవేటీకరణ ప్రణాళిక ప్రజా ఉద్యమ బలంతో స్పష్టంగా వెనక్కు నెట్టబడింది. రాంచీ యొక్క అతి పెద్ద ప్రజా ఆసుపత్రిని ప్రజలు కాపాడుకోగలిగారు. భారతదేశంలో ఆరోగ్య సేవలను ప్రైవేటీకరించి తీరాలని ప్రపంచబ్యాంకు నిర్దేశిస్తోంది. అయితే, విస్తృత వర్గాలకు చెందిన ప్రజలు ఐక్యంగా ఈ తరహా ప్రయత్నాలను అడ్డుకోవచ్చని, అంతర్జాతీయ సంస్థలను కూడా వెనక్కి నెట్టవచ్చని రాంచీ అనుభవం తెలియచేస్తోంది. విజ్ఞప్తులు, సంతకాల సేకరణ, వీధి సమావేశాలు, ధర్నాలు, న్యాయపరమైన చొరవ వంటి సాధారణ కార్యక్రమాలతో పాటు నిరంతరాయంగా వాటిని కొనసాగించడం, ఐక్యతను నిలుపుకోవడం ద్వారా రాంచీ ప్రజలు ఈ విజయాన్ని సాధించారు. ఇప్పుడు జార్ఖండ్ ప్రభుత్వం మరోసారి ఆరు జిల్లా ఆసుపత్రులను పిపిపి పద్ధతిలో ప్రైవేటీకరించాలని ప్రణాళిక రూపొందిస్తోంది. దీనికి వ్యతిరేకంగా రాష్ట్ర వ్యాప్త ప్రచారానికి జార్ఖండ్ స్వాస్థ్య అభియాన్ సిద్ధమౌతోంది.

/ వ్యాసకర్త జార్ఖండ్ విద్యార్థి /

అరకులోయలో కుండపోత

అరకులోయ: పర్యాటక కేంద్రమైన అరకులోయ పరిసర ప్రాంతాల్లో శనివారం సాయంత్రం కుండపోత వర్షం కురిసింది. సుమారు రెండు గంటల పాటు ఎడతెరిపి లేకుండా వర్షం కురవడంతో పర్యాటకులు వాహన చోదకులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. గిరిజన రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. అరకులోయ, అనంతగిరి, విశాఖ ప్రధాన రహదారి అయిన ఘాట్ రోడ్‌లో కూడా కుండ పోత కురవడంతో వాహన చోదకులు తీవ్ర ఇబ్బందులకు గురయ్యారు.

అప్పటి వరకు ఎస్ఐఆర్ వాయిదా

- ఇసికి కేరళ రాజకీయ పార్టీల వినతి
- తాజా ఓటర్ల జాబితానే బేస్ డాక్యుమెంట్‌గా తీసుకోవాలని సూచన

తిరువనంతపురం : స్థానిక సంస్థల ఎన్నికలు ముగిసేవరకు ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్)ను వాయిదా వేయాల్సిందిగా ఎన్నికల కమిషన్‌ను కేరళలోని రాజకీయ పార్టీలు విజ్ఞప్తి చేశాయి. ఎస్ఐఆర్‌ను చేపట్టే సమయంపై తీవ్ర ఆందోళన వ్యక్తం చేశాయి. పైగా ఓటర్ల జాబితా సవరణకు బేస్ డాక్యుమెంట్‌గా 2002 నాటి ఓటర్ల జాబితాను ఉపయోగించుకోవాలనుకోవడాన్ని కూడా పార్టీలు అభ్యంతరం వ్యక్తం చేశాయి. దానికి బదులుగా తాజా జాబితాను ఉపయోగించుకోవాలని కోరాయి. కేరళ చీఫ్ ఎలక్టోరల్ ఆఫీసర్ రతన్ యు.కేల్కర్ ఏర్పాటు చేసిన సమావేశానికి రాష్ట్రంలోని గుర్తింపు పొందిన రాజకీయ పార్టీలు హాజరయ్యాయి. కేరళలో ఎస్ఐఆర్‌ను నిర్వహించడంపై ప్రజల్లో వ్యతిరేక భావన నెలకొందన్నారు.

అయినా ఈ ఏడాది స్థానిక సంస్థల ఎన్నికలు జరిగేంతవరకు ఈ ప్రక్రియను నిలిపివేయాలని కోరాయి. రేషన్ కార్డును కూడా చెల్లుబాటు అయ్యే గుర్తింపు పత్రంగా చేర్చాలని కోరాయి. 23ఏళ్ళ నాటి పాత ఓటర్ల జాబితా బదులుగా గతేడాది లోక్‌సభ ఎన్నికలకు ఉపయోగించిన ఓటర్ల జాబితాను బేస్ డాక్యుమెంట్‌గా పరిగణించాలని ప్రధాన పార్టీలు కోరాయి.

కేరళకు ఎస్ఐఆర్ షెడ్యూల్‌ను ఇసి ఇంకా ప్రకటించనప్పటికీ, ప్రజల్లో, పార్టీల్లో వున్న ఆందోళనలను తొలగించే ప్రయత్నంలో భాగంగా కేల్కర్ రాష్ట్ర స్థాయి సమావేశాన్ని ఏర్పాటు చేశారు.

ఇప్పుడు అవసరమా ? : సిపిఎం

"అయినా ఫోటో గుర్తింపు కార్డులు (ఎపిక్) వుండి, తాజా ఓటర్ల జాబితాలో వారి పేర్లు వుండి, పైగా గత ఐదు ఎన్నికల్లోనూ ఓటు వేసిన వారు మళ్ళీ ఓటరు దరఖాస్తు ఫారాలు నింపాల్సిన అవసరం ఏమిటి?" అని సిపిఎంకి చెందిన ఎం.వి.జయరాజన్ ప్రశ్నించారు. 2002కి బదులుగా ఎన్నికలు 2024 లోక్‌సభ ఓటర్ల జాబితాను ఉపయోగించాల్సిందని ఇసికి విజ్ఞప్తి చేశారు. బీహార్ నమూనా ఎస్ఐఆర్‌ను కేరళలో ఎంత మాత్రమూ ఆమోదించేది లేదని స్పష్టం చేశారు.

2002 నాటి ఓటర్ల జాబితాను ఉపయోగించుకోవాలనుకోవడాన్ని 'కాలం చెల్లిన డేటా మ్యాపింగ్'గా కాంగ్రెస్ ఎంఎల్‌ఎ పి.సి.విష్ణునాథ్ విమర్శించారు. రేషన్ కార్డులను గుర్తింపు కార్డుగా పరిగణించాలని కోరారు. ఓటర్ల జాబితా సమస్యలకు ఎస్ఐఆర్‌ను ఒక పరిష్కారంగా చూడరాదని కేరళ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ప్రధాన కార్యదర్శి లిజూ విమర్శించారు.

బిజెపి ఈ చర్యను స్వాగతించగా, యుడిఎఫ్ వ్యతిరేకిస్తుందని సతీశన్ చెప్పారు. తాజా ఓటర్ల జాబితాలనే ఇసి బేస్ డాక్యుమెంట్‌గా తీసుకోవాలని ఐయుఎంఎల్ రాష్ట్ర కార్యదర్శి సి.పి.చెరియ మహ్మద్, సిపిఐ మాజీ మంత్రి కె.రాజు, ఆర్ఎస్‌పికి చెందిన ప్రసన్న కుమార్, కేరళ కాంగ్రెస్‌కు చెందిన జాయ్ అబ్రహం, కేరళ కాంగ్రెస్(ఎం)కు చెందిన ఆనంద్‌కుమార్‌లు కూడా విజ్ఞప్తి చేశారు.

రహదారిపై వరినాట్లు

- రాకపోకలకు అంతరాయం - స్పందించిన తహశీల్దార్



ప్రజాశక్తి-పెనుకొండ

తన భూమిలో దారి వదిలేదేదు అంటూ ఓ రైతు ఏకంగా వాహనదారులు, ప్రజలు, కార్మికులు తిరిగే దారిని దున్ని వరినాట్లు వేసిన ఘటన పెనుకొండ మండలం మునిమడుగు పంచాయతీ చిన్నపరెడ్డి పల్లిలో చోటు చేసుకుంది. మునిమడుగు రెవెన్యూ పొలం సర్వే నెంబర్ 577–3,579 లో అనంతజెట్ సంస్థ వేర్ హౌస్ నిర్మాణం చేసింది. వేర్ హౌస్ మధ్యలో చిన్నపురెడ్డి పల్లి నుంచి గుట్టూరుకు వెళ్లే ప్రాస్ దారి ఉంది. దీంతో భూమి కొనుగోలు చేసిన వారు వేర్ హౌస్ పక్కనే దారి వదిలారు. చిన్నపరెడ్డి పల్లి గ్రామానికి చెందిన తిప్పన్న నరేష్ అనే రైతుకు సర్వే నెంబర్ 579లో 0.41ఎకరాల భూమి ఉంది. వీరి భూమిలో దారి ఉందని శుక్రవారం సాయంత్రం ట్రాక్టర్ సహాయంతో దున్ని వరినాట్లు వేయడంతో పాటు ఆ దారి నాట్లు వేసేందుకు పూనుకున్నారు. ఈ విషయంపై చిన్నపరెడ్డిపల్లి గ్రామస్తులు కియా పోలీస్ స్టేషన్, తహశీల్దారుకు ఫిర్యాదు చేశారు. తక్షణం స్పందించిన తహశీల్దార్ స్వాతి తన సిబ్బందితో వరి నాట్లు వేస్తున్న దారిలోకి వెళ్లారు. రైతులు వరి నాట్లు వేస్తున్న భూమిని సర్వే చేయించారు. రైతు భూమి మరోచోట ఉన్నట్లు గుర్తించారు. తక్షణం రోడ్డును వదిలివేయాలని అతనికి ఆదేశించారు. సోమవారం పూర్తిస్థాయిలో సర్వే చేసి హద్దులు గుర్తిస్తామని తహశీల్దార్ తెలిపారు. అనంతరం జెసిబి సహాయంతో దారి పునర్‌నిర్మాణం చేపట్టారు. తెలుగుదేశం నాయకులు రాము తన సొంత నిధులతో రోడ్డుపై మట్టిని వేయించారు.

డియుఎస్‌యు ఎన్నికల్లో

పెరిగిన ఎస్ఎఫ్ఐ బలం

ప్రజాశక్తి-న్యూఢిల్లీ బ్యూరో

ఢిల్లీ యూనివర్సిటీ విద్యార్థి సంఘం (డియుఎస్‌యు) ఎన్నికల్లో ఎస్ఎఫ్ఐ ఒక బలమైన శక్తిగా ఆవిర్భవించింది. గత మూడేళ్లలో డియుఎస్‌యులో ఎస్ఎఫ్ఐ బలం పెరిగిందని, ఎన్నికల్లో అది ప్రతిభింబించిందని ఎస్ఎఫ్ఐ ఢిల్లీ రాష్ట్ర కమిటీ ఒక ప్రకటనలో పేర్కొంది. జాకీర్ హుస్సేన్ ఢిల్లీ కాలేజ్ (ఈవినింగ్), ఢిల్లీ స్కూల్ ఆఫ్ సోషల్ వర్క్‌లో కాలేజ్ యూనియన్ ఎన్నికల్లో విజయం సాధించిందని తెలిపింది.

ఎబివిపి, ఎన్ఎస్‌యుఐ అంగబలం, అర్థబలం రాజకీయాలకు వ్యతిరేకంగా డియుఎస్‌యులోని ఎస్ఎఫ్ఐ - ఎఐఎస్ఎ కూటమి పోరాడాయి. ఎస్ఎఫ్ఐ కార్యదర్శి అభ్యర్థి అభినందన ప్రత్యాషికి 9,535 ఓట్లు లభించాయి. ఇటీవల కాలంలో ఏ వామపక్ష విద్యార్థి సంఘం అభ్యర్థికి ఇన్ని ఓట్లు రాలేదు. ఉపాధ్యక్ష అభ్యర్థి సోహన్ కుమార్ 4,163 ఓట్లను సాధించారు. ఎన్నికల్లో ఎస్ఎఫ్ఐ, వామపక్ష విద్యార్థి సంఘాల అభ్యర్థులపై నమ్మకాన్ని ప్రదర్శించినందుకు విద్యార్థి లోకానికి ఎస్ఎఫ్ఐ కృతజ్ఞతలు తెలిపింది.

"యూనివర్సిటీ పరిపాలన విభాగం - ఎబివిపి కలిసిపోయిన సవాళ్లు ఉన్నప్పటికీ, య ఎబివిపి, ఎన్ఎస్‌యుఐ రాజకీయాలతో నిరాశ చెందిన విద్యార్థులు ఎస్ఎఫ్ఐ నేతృత్వంలోని వామపక్ష విద్యార్థి సంఘాల పక్షాన నిలబడ్డారు. దీంతో మూడో కూటమిగా వామపక్ష విద్యార్థి సంఘాలు అవతరించాయని ఫలితాలు స్పష్టం చేస్తున్నాయి" అని ఎస్ఎఫ్ఐ ఢిల్లీ రాష్ట్ర కార్యదర్శి ఐషీఘోష్ పేర్కొన్నారు. విద్యార్థులకు వ్యతిరేకంగా ఉన్న జాతీయ విద్యా విధానం (ఎన్ఇపి)ని నిరసిస్తూ పోరాటం కొనసాగించాలని, విశ్వవిద్యాలయాల్లో విద్యార్థులందరినీ ఐక్యం చేసి ఉద్యమించాలని ఎస్ఎఫ్ఐ ఢిల్లీ యూనివర్సిటీ కమిటీ నిర్ణయించిందని తెలిపారు.



మూడేళ్లలో పెరిగిన ఓటింగ్

డియుఎస్‌యు ఎన్నికల్లో 2023లో పోటీ చేసిన అదితి త్యాగి 5,151 ఓట్లను, 2024లో స్నేహ అగర్వాల్ 8,806 ఓట్లను సాధించారు. ఈ ఎన్నికల్లో అభినందన ప్రత్యాశి 9,585 ఓట్లను సాధించారని ఎస్ఎఫ్ఐ పేర్కొంది.

విద్యార్థులకు కృతజ్ఞతలు : అభినందన

కులాలకు అతీతంగా మద్దతిచ్చిన వేలాదిమంది విద్యార్థులకు డియుఎస్‌యు ఎస్ఎఫ్ఐ కార్యదర్శి అభ్యర్థి అభినందన ప్రత్యాశి కృతజ్ఞతలు తెలిపారు. సమస్యలపై ప్రతి క్యాంపస్‌లోనూ ఎస్ఎఫ్ఐ పోరాడుతుందని, విద్యార్థులంతా ఆ పోరాటాల్లో భాగస్వాములు కావాలని కోరారు.

ఉద్యోగాలిప్పిస్తామన్న

ట్రాప్‌లో పడొద్దు : కేంద్రం

న్యూఢిల్లీ : విదేశాల్లో ఉద్యోగాలు ఇప్పిస్తామని ఆశపెట్టి.. మోసాలకు పాల్పడుతున్న ఘటనల పట్ల దేశ ప్రజానీకం అప్రమత్తంగా ఉండాలని, ఇలాంటి ప్రలోభాల వలలో చిక్కుకోకుండా జాగ్రత్త వహించాలని భారత విదేశాంగ శాఖ హెచ్చరించింది. ఈ మేరకు విదేశాంగశాఖ ప్రతినిధి రణధీర్ జైశ్వాల్ శనివారం నాడు ఒక ప్రకటన విడుదల చేశారు. 'భారత పౌరులకు ఉద్యోగం ఇప్పిస్తామని, ఇరాన్ వెళ్లమని.. ప్రలోభాలకు గురిచేసిన కేసులు ఇటీవల కొన్ని వెలుగు చూశాయి. ఇరాన్‌కు చేరుకున్నాక వారిని క్రిమినల్ ముఠాలు కిడ్నాప్ చేశాయి. వారిని విడుదల చేయాలంటే డబ్బులు ఇవ్వాలని బాధిత కుటుంబాలను డిమాండ్ చేస్తున్నాయి. ఇలాంటి ఉద్యోగ ఆఫర్ల విషయంలో కచ్చితమైన అప్రమత్తత పాటించాలని ప్రజలను కోరుతున్నాం. పర్యాటక ప్రయోజనాల కోసం మాత్రమే ఇరాన్ ప్రభుత్వం భారతీయులకు వీసా రహిత ప్రవేశాన్ని అనుమతిస్తోందనే విషయాన్ని గమనించాలి. ఉపాధి లేదా ఇతర ప్రయోజనాల కోసం ఇరాన్ వెళ్లాలని సూచించే ఏజెంట్‌లు క్రిమినల్ ముఠాలతో కుమ్మక్కై ఉండవచ్చు. కాబట్టి వారి ట్రాప్‌లో పడకుండా.. అప్రమత్తంగా ఉండాలని కోరుతున్నాం' అని పేర్కొన్నారు. ఆస్ట్రేలియాలో ఉద్యోగం వస్తుందనే ఆశతో వెళ్లిన కేరళకు చెందిన ఓ వ్యక్తిని ఇరాన్‌లో ఓ ముఠా కిడ్నాప్ చేసిన సంగతి తెలిసిందే.

60 రోజుల్లోగా వెళ్లిపోండి !

- సిరియన్లకు అమెరికా ఆదేశాలు

వాషింగ్టన్ : వలసదారులపై కక్ష సాధింపు చర్యలకు దిగుతున్న అమెరికా ప్రభుత్వం తాజాగా సిరియన్లపై కఠిన నిర్ణయం తీసుకుంది. సిరియా వలసదారులకు కల్పిస్తున్న తాత్కాలిక రక్షణ హోదా (టిపిఎస్)ను రద్దు చేసింది. టిపిఎస్ కింద రక్షణ పొందుతున్న వారంతా 60 రోజుల్లోగా దేశం విడిచి వెళ్లిపోవాలని ఆదేశించింది. లేదంటే అరెస్టులు చేస్తామని హెచ్చరించింది. 2012 నుంచి దాదాపు ఆరు వేల మంది పైగా సిరియా వలసదారులు టిపిఎస్ కింద రక్షణ పొందుతున్నట్లు అంచనా. ఈ క్రమంలో వారి బహిష్కరణపై అమెరికా కీలక నిర్ణయం తీసుకుంది. అక్కడ నెలకొన్న పరిస్థితులు వారిని తిరిగి స్వదేశానికి వెళ్లకుండా నిరోధించలేవని డిపార్ట్‌మెంట్ ఆఫ్ హోంల్యాండ్ సెక్యూరిటీ అధికార ప్రతినిధి ట్రిసియా మెక్లాఫ్లిన్ స్పష్టం చేశారు. దాదాపు రెండు దశాబ్దాలుగా ఉగ్రవాదం, ఉగ్రకార్యకలాపాలకు సిరియా కేంద్రంగా మారిందని, తమ దేశ ప్రయోజనాలకు విరుద్ధంగా అక్కడి వారిని తమ దేశంలో ఉండేందుకు అనుమతించడం కుదరదని ట్రిసియా పేర్కొన్నారు. 60 రోజుల గడువులోగా స్వచ్ఛందంగా దేశం వీడాలని, లేదంటే సంబంధిత చట్టాల కింద అరెస్టు, డిపోర్టేషన్ చేస్తామన్నారు.

మధ్యాహ్నం రెండు గంటలైనా సచివాలయం మూతే..!

ప్రజాశక్తి బత్తలపల్లి

ప్రభుత్వ అధికారులు, సిబ్బంది సమయానికి కార్యాలయాల్లో ఉండి ప్రజలకు అందుబాటులో ఉండాలని ఉన్నతాధికారులు నిత్యం ఆదేశాలు జారీ చేస్తుంటారు. క్షేత్రస్థాయిలో పరిస్థితి అందుకు భిన్నంగా ఉంది. మండలంలోని పలు సచివాలయాల్లో మధ్యాహ్నం వరకు తలుపులు తెరవని పరిస్థితి కన్పిస్తోంది. బత్తలపల్లి గ్రామ సచివాలయం-2 శనివారం మధ్యాహ్నం రెండు గంటల అయినా తలుపులు తెరవలేదు. కార్యాలయానికి వివిధ పనుల నిమిత్తం వచ్చిన వారు అధికారుల కోసం ఎదురుచూసి నిరాశతో వెనుదిరిగారు. క్షేత్రస్థాయి పర్యటనకు వెళ్లే ఉద్యోగులు తప్పనిసరిగా మూమెంట్ రిజిస్టర్లో వివరాలు నమోదు చేసి వెళ్లాలి. ఏ పని మీద వెలుతున్నాం... ఎప్పుడు సచివాలయానికి తిరిగి వస్తాం.. అనే వివరాలు అందులో నమోదు చేయాల్సి ఉంటుంది. అయితే ఇవేవి బత్తలపల్లి-2 సచివాలయంలో అమలు కావడం లేదు. ఈ విషయమై ఎంపిడిఒ నరసింహానాయుడును వివరణ కోరేందుకు ఆయనకు ఫోన్ చేయగా అందుబాటులోకి రాలేదు.

పిడుగుపాటుకు గిరిజన మహిళ మృతి

ప్రజాశక్తి- శృంగవరపుకోట

ఎస్.కోట పంచాయతీ డంపింగ్‌యార్డు వెనుక శనివారం సాయంత్రం పిడుగుపాటుకు గిరిజన మహిళ మృతి చెందారు. సింబోయిన చెల్లమ్మ (40) శుద్ధగరువు ప్రాంతంలో పోడు వ్యవసాయం చేస్తుండగా ఒక్కసారిగా వర్షం కురిసింది. ఆమెకు సమీపంలో పిడుగుపడడంతో ఆమె పొలంలోనే మరణించారు. ఇంటికి రాకపోవడంతో భర్త గొట్టయ్య పొలంలోకి వెళ్లి పరిశీలించారు. అక్కడ ఆమె విగత జీవికి ఉన్నారు.

బంగ్లా సంచలనం

సూపర్-4లో శ్రీలంకపై 4వికెట్ల తేడాతో గెలుపు



దుబాయ్: సూపర్-4లో బంగ్లాదేశ్ జట్టు పటిష్ట శ్రీలంకను చిత్తుచేసింది. లీగ్ దశలో లంక చేతిలో ఓడిన బంగ్లాజట్టు.. నిర్ణయాత్మక సూపర్-4 మ్యాచ్‌లో లంకపై 4వికెట్ల తేడాతో సంచలన విజయం సాధించింది. దుబాయ్ ఇంటర్నేషనల్ స్టేడియంలో శనివారం జరిగిన తొలి సూపర్-4 మ్యాచ్‌లో తొలిగా బ్యాటింగ్‌కు దిగిన శ్రీలంక జట్టు నిర్ణీత 20 ఓవర్లలో 7వికెట్ల నష్టానికి 168పరుగులు చేసింది. లంక జట్టులో శనక(64) అర్ధసెంచరీకి తోడు వికెట్ కీపర్ కుశాల్ మెండీస్(34), నిస్సంక(22), కెప్టెన్ అసలంక(21) బ్యాటింగ్‌లో రాణించారు. బంగ్లాదేశ్ బౌలర్లు ముస్తాఫిజుర్ రెహ్మన్‌కు మూడు, మెహిదీ హసన్‌కు రెండు, తస్కిన్ అహ్మద్‌కు ఒక వికెట్ దక్కాయి. అనంతరం బంగ్లాదేశ్ జట్టు తొలి వికెట్‌ను ఒక్క పరుగువద్ద కోల్పోయినా.. కెప్టెన్ లింటన్ దాస్(23)కి తోడు మరో ఓపెనర్ సైఫ్ హసన్(61) అర్ధసెంచరీతో ఆదుకున్నారు. వీరిద్దరి నిష్క్రమణ తర్వాత తౌహిద్ హృదయ్ (58నాటౌట్) అర్ధసెంచరీతో రాణించి మ్యాచ్‌ను ముగించాడు. చివరి ఓవర్లో విజయానికి 5పరుగులు చేయాల్సిన బంగ్లా జట్టు శనక వేసిన తొలి బంతికే జాకెల్ అలీ ఫోర్ కొట్టి స్కోర్‌ను సమం చేశాడు. ఆ తర్వాత ఇద్దరు బ్యాటర్లు ఔట్ కాగా.. ఒక బంతికి పరుగు రాలేదు. దీంతో ఐదో బంతికి నసుమ్ అహ్మద్ సింగిల్ తీసి మ్యాచ్‌ను ముగించాడు. దీంతో బంగ్లా అభిమానులు సంబరాలు చేసుకోగా.. శ్రీలంక అభిమానులు నిరాశకు గురయ్యారు. లంక బౌలర్లు శనక, హసరంగకు రెండేసి, ఛమీర, తుషారా ఒక్కో వికెట్ పడగొట్టారు. 24న బంగ్లా జట్టు భారత్‌తో, 23న పాకిస్తాన్‌తో శ్రీలంక జట్టు తలపడనున్నాయి. ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ సైఫ్ హసన్‌కు దక్కింది.

స్కోర్‌బోర్డు...

శ్రీలంక ఇన్నింగ్స్: నిస్సంక (సి)సైఫ్ హసన్ (బి)తస్కిన్ అహ్మద్ 22, కుశాల్ మెండీస్ (సి)సైఫ్ హసన్ (బి)మెహిదీ హసన్ 34, కమిల్ మిశ్రా (బి)మెహిదీ హసన్ 5, కుశాల్ పెరీరా (సి)లింటన్ దాస్ (బి)ముస్తాఫిజుర్ 16, శనక (నాటౌట్) 64, అసలంక (రనౌట్) తౌహిద్ హ్రిదయ్/లింటన్ దాస్ 21, కమిందు మెండీస్ (సి)లింటన్ దాస్ (బి)ముస్తాఫిజుర్ 1, హసరంగ (సి)తైహిద్ హసన్ (బి)ముస్తాఫిజుర్ 2, వెల్లలాగే (నాటౌట్) 0, అదనం 3. (20ఓవర్లలో 7వికెట్ల నష్టానికి) 168 పరుగులు.

వికెట్ల పతనం: 1/44, 2/58, 3/65, 4/97, 5/154, 6/156, 7/158

బౌలింగ్: షోరిఫుల్ ఇస్లామ్ 4-0-49-0, నసుమ్ అహ్మద్ 4-0-36-0, తస్కిన్ అహ్మద్ 4-0-37-1, మెహిదీ హసన్ 4-0-25-2, ముస్తాఫిజుర్ 4-0-20-3

బంగ్లాదేశ్ ఇన్నింగ్స్: సైఫ్ హసన్ (సి)వెల్లలాగే (బి)హసరంగ 61, తంజిద్ హసన్ (బి)తుషారా 0, లింటన్ దాస్ (సి)నిస్సంక (బి)హసరంగ 23, తౌహిద్ హృదయ్ (ఎల్‌బి) ఛమీర 58, షమీమ్ హొసైన్ (నాటౌట్) 14, జాకెర్ అలీ (బి)శనక 9, మెహిదీ హసన్ (సి)కుశాల్ మెండీస్ (బి)శనక 0, నసుమ్ అహ్మద్ (నాటౌట్) 1, అదనం 3. (19.5ఓవర్లలో 6వికెట్ల నష్టానికి) 169పరుగులు.

వికెట్ల పతనం: 1/1, 2/60, 3/114, 4/159, 5/168, 6/168

బౌలింగ్: తుషార 4-0-42-1, ఛమీర 4-0-32-1, వెల్లలాగే 4-0-36-0, హసరంగ 4-0-22-2, శనక 2.5-0-21-2, కమిందు మెండీస్ 1-0-16-0

పట్నా, హర్యానా గెలుపు

● ప్రొ కబడ్డీ సీజన్-12



జైపూర్: ప్రొ కబడ్డీ సీజన్-12 పోటీలు ఉత్కంఠ భరితంగా సాగుతు న్నాయి. ఎస్ఎంఎస్ ఇండోర్ స్టేడియంలో శనివారం జరిగిన లీగ్ పోటీల్లో పట్నా పైరెట్స్ జట్టు దబాంగ్ ఢిల్లీపై, హర్యానా స్టీలర్స్ జట్టు తమిళ్ తలైవాస్‌పై విజయం సాధించాయి. హోరాహోరీగా సాగిన తొలి మ్యాచ్‌లో పట్నా పైరెట్స్ 33-30పాయింట్ల తేడాతో దబాంగ్ ఢిల్లీని చిత్తుచేసింది. పట్నా జట్టు కెప్టెన్ అంకిత్(6పాయింట్లు), రైడర్ అయాన్(5)కి తోడు అంకిత్ కుమార్(12) రైడ్ పాయింట్లతో సత్తా చాటాడు. ఇక దబాంగ్ ఢిల్లీ జట్టులో నీరజ్ నర్వాల్(8) రాణించగా.. అంకిత్ పవార్(4), ఆశు మాలిక్(6) ఫర్వాలేదనిపించారు. ఇక హర్యానా స్టీలర్స్, తమిళ్ తలైవాస్ జట్ల మధ్య పోటీ కూడా హోరాహోరీగానే సాగింది. ఈ మ్యాచ్‌లో హర్యానా 38-36పాయింట్ల తేడాతో గెలిచింది. స్టీలర్స్ రైడర్లు శివమ్(9), వినయ్(7)కి తోడు సాహిల్ ఆల్‌రౌండ్ ప్రదర్శన కనబరిచాడు.

ప్రొ కబడ్డీలో నేడు..

గుజరాత్ జెయింట్స్ × బెంగళూరు బుల్స్ (రాత్రి 8.00గం॥లకు)

తమిళ్ తలైవాస్ × యుపి యోథాస్ (రాత్రి 9.00గం॥లకు)

కరేబియన్ లీగ్ ఫైనల్‌కు నైట్‌రైడర్స్



● సెయింట్ లూసియాపై

56 పరుగుల తేడాతో గెలుపు

గయానా: కరేబియన్ లీగ్-2025 ఫైనల్‌కి ట్రిబాంగో నైట్‌రైడర్స్ జట్టు దూసుకెళ్లింది. శుక్రవారం రాత్రి జరిగిన రెండో సెమీస్‌లో నైట్‌రైడర్స్ జట్టు 56పరుగుల తేడాతో సెయింట్ లూసియా కింగ్స్‌ను చిత్తు చేసింది. టాస్ ఓడి తొలుత బ్యాటింగ్‌కు దిగిన నైట్‌రైడర్స్ నిర్ణీత 20 ఓవర్లలో 4 వికెట్ల నష్టానికి 194 పరుగులు చేసింది. అలెక్స్ హేల్స్ (58నాటౌట్; 44బంతుల్లో 2ఫోర్లు, 4 సిక్సర్లు), కెప్టెన్ పూరన్ (50; 32 బంతుల్లో 5ఫోర్లు, 4సిక్సర్లు) అర్ధసెంచరీలతో రాణించారు.. ఆఖర్లో పోలార్డ్ (35; 26బంతుల్లో 4సిక్సర్లు), రోసో (28; 12బంతుల్లో ఫోర్, 3 సిక్సర్లు) వేగంగా ఆడారు. లూసియా కింగ్స్ బౌలర్లలో ఆల్జరీ జోసెఫ్, ఖారీ పియెర్, రోస్టన్ ఛేజ్ తలో వికెట్ తీశారు. 195 పరుగుల భారీ లక్ష్య ఛేదనలో లూసియా కింగ్స్ ఓపెనర్ టిమ్ సీఫర్ట్ (57; 8ఫోర్లు, సిక్స్) ఒంటరి పోరాటం మినహా.. మిగతా ఆటగాళ్లంతా నిరాశపరిచారు. జాన్సన్ ఛార్లెస్ 17, టిమ్ డేవిడ్ 28, రోస్టన్ ఛేజ్ 16, ఆరోన్ జోన్స్ 12, టైమాల్ మిల్స్ 6 పరుగులు చేయగా... మిగతా ఆటగాళ్లు సింగిల్ డిజిట్‌కే పరిమితమయ్యారు. నైట్‌రైడర్స్ స్పిన్నర్లు సునీల్ నరైన్(3/18), ఉస్మాన్ తారిక్ (4/35) లూసియా కింగ్స్ బ్యాటర్ల నడ్డి విరిచారు. నిర్ణీత 20 ఓవర్లలో 8 వికెట్ల నష్టానికి 138 పరుగులు మాత్రమే చేసిన కింగ్స్ 56 పరుగుల తేడాతో ఘోర పరాజయం పాలైంది. ఫైనల్లో ట్రిబాంగో నైట్‌రైడర్స్ జట్టు గయానా అమెజాన్ వారియర్స్‌తో టైటిల్ కోసం పోటీపడుతుంది.

నిలకడగా గోదావరి వరద

ప్రజాశక్తి - కుక్కునూరు రూరల్

గత పది రోజులుగా పెరుగుతూ తగ్గుతూ వస్తున్న గోదావరి వరద గత మూడు రోజులుగా నిలకడగా ఉంది. భద్రాచలంలో శుక్రవారం 36 అడుగులు ఉన్న గోదావరి వరద శనివారం కూడా అదేవిధంగా నిలకడగా ఉంది. ఓ వైపు గోదావరి వరద ఏమాత్రం తగ్గకుండా నిలకడగా ఉండటం మరో వైపు ముంపు మండలాల్లోని మిర్చి సాగు చేసే రైతులు అదును దాటుతుండటంతో ఈ ఏడాది మిర్చి పంట సాగు విరమించుకునేలా ఉన్నారు. ధైర్యం చేసి అత్యంత పెట్టుబడితో కూడిన మిర్చి పంటను సాగు చేసినా మళ్లీ గోదావరి పెరిగి పంటను ముంచెత్తితే తీవ్ర నష్టాల ఊబిలో కూరుకు పోవాల్సిన పరిస్థితి ఏర్పడుతుందని దిక్కుతోచని స్థితిలో ముంపు మండలాల రైతాంగం ఉన్నారు. ఇప్పటికే గత 11 రోజులుగా కుక్కునూరు-దాచారం మధ్య గుండేటి వాగు కాజ్ వే ముంపులోనే ఉండటంతో వాగు అవతల ఉన్న 12 గిరిజన గ్రామాలకు రాకపోకలు నిలిచిపోయాయి.

జలజల 'చెలిమి చేను' జలపాతం

ప్రజాశక్తి - రామకుప్పం: పచ్చదనంతో నిండుగున్న ఎత్తయిన కొండలు, చల్లని గాలి హోయలు, పక్షుల కిలకిల రావాలు, చిక్కని పాల ప్రవాహం పరవళ్లు తొక్కుతూ ప్రవహిస్తోందన్న రీతిలో గలగల పారుతూ ప్రవహిస్తోంది సెలయేరు. ప్రకృతి ప్రేమికుల మనసులను కొళ్లగొట్టే ఈ సుందర రమణీయ దృశ్యాలు కేవలం 'చెలిమి చేను' జలపాతం సొంతం. చిత్తూరు జిల్లా రామకుప్పం మండలంలోని అటవీ ప్రాంతమైన వీర్లపల్లి సమీపంలోని చెలిమి చేను జలపాతం ప్రస్తుతం కురుస్తున్న వర్షాల ధాటికి హొయలొలుకుతూ జాలువారుతోంది.

బలహీనమైన ప్రధాని ఉన్నాడు : రాహుల్‌గాంధీ

న్యూఢిల్లీ : ప్రధాని మోడీపై లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్‌గాంధీ మరోసారి విమర్శలు చేశారు. మన దేశం ఒక బలహీనమైన ప్రధానిని కలిగి ఉన్నదని ఆయన తన సోషల్ మీడియా ఎక్స్ వేదికగా పోస్టు చేశారు. 'ఐ రిపీట్, ఇండియా హాజ్ ఎ వీక్ పీఎం' అని ఆ పోస్టులో పేర్కొన్నారు. 2017లో కూడా హెచ్1బీ వీసా అంశాన్ని అప్పటి అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ముందు ప్రధాని ప్రస్తావించక పోవడాన్ని రాహుల్ తప్పు పట్టారు. 'ఇండియా హాజ్ ఎ వీక్ పీఎం' అని అప్పట్లో పోస్టు పెట్టారు. తాజాగా హెచ్1బీ వీసాలకు లక్ష డాలర్ల మేర ఫీజు విధిస్తున్నట్లు ట్రంప్ ప్రకటించారు. దీనిపై కూడా ప్రధాని మోడీ మౌనంగా ఉంటున్నారని రాహుల్‌గాంధీ విమర్శించారు. 'ఐ రిపీట్, ఇండియా హాజ్ ఎ వీక్ పీఎం' అని పోస్టు పెట్టి, 2017లో అని తాను పెట్టిన పోస్టును గుర్తుచేశారు.

ఇజ్రాయిల్ దాడులకు 50 మందికి పైగా మృతి



గాజా : గాజాపై ఇజ్రాయిల్ మారణహోమం కొనసాగిస్తోంది. తాజాగా జరిపిన దాడుల్లో మరో 51 మంది ప్రాణాలు కోల్పోయారు. శనివారం తెల్లవారుజాము నుంచి జరిపిన దాడుల్లో మరణించిన వారిలో 43 మంది గాజా నగరానికి చెందిన వారే. ఆగస్టులో ఇజ్రాయిల్ దాడులు ప్రారంభించినప్పటి నుంచి గాజానగర జనాభాలో దాదాపు సగం మంది పాలస్తీనియన్లు ఈ ప్రాంతం నుండి పారిపోయారని పాలస్తీనియన్ సివిల్ డిఫెన్స్ తెలిపింది. అక్టోబర్ 2023 నుంచి ప్రారంభమైన ఇజ్రాయిల్ దాడుల వల్ల ఇప్పటివరకు 65,208 మంది ప్రాణాలు కోల్పోయారు. 166,271 మంది గాయాలపాలయ్యారు.

16 ఎర్రచందనం దుంగలు స్వాధీనం

● 18 మంది స్మగ్లర్ల అరెస్టు

ప్రజాశక్తి-తిరుపతి (మంగళం): శేషాచలం అటవీ పరిధి కడప జిల్లా ప్రొద్దుటూరు-జమ్మలమడుగు మార్గంలో వాహనాల తనిఖీలు నిర్వహించిన టాస్క్‌ఫోర్స్ పోలీసులకు 16 ఎర్రచందనం దుంగలు, రెండు కార్లు, గొడ్డళ్లతో పాటుగా 18మంది స్మగ్లర్లను అరెస్టు చేసినట్టు టాస్క్ ఫోర్స్ పోలీసులు తెలిపారు. కడప సబ్ కంట్రోల్‌కు చెందిన ఆర్ఎస్ఐ ఎం.మురళీధర్ రెడ్డి బృందం శుక్రవారం ప్రొద్దుటూరు - జమ్మలమడుగు మార్గంలో వాహనాల తనిఖీ చేపట్టారు అధికారులు తెలిపారు. పెద్దశెట్టిపల్లి వద్ద రెండు కార్లు వేగంగా వస్తూ వాహనాల తనిఖీ చేస్తున్న టాస్క్ ఫోర్స్ పోలీసులను చూసి కారును ఆపి దిగిపోయే ప్రయత్నం చేశారన్నారు. వెంటనే అప్రమత్తమైన టాస్క్ ఫోర్స్ పోలీసులు వారిని వెంబడించి 18 మంది స్మగ్లర్లను అదుపులోకి తీసుకున్నట్లు మన్నారు. పట్టుబడిన వారంతా తమిళనాడు రాష్ట్రానికి చెందినవారుగా గుర్తించారన్నారు. ఈ సంఘటనపై టాస్క్ ఫోర్స్ ఎస్సై రఫీ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారన్నారు.

SBI స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
హోమ్‌లోన్ సెంటర్ (ఆర్ఏసిపిసి), డోర్ నెం.26-1-52, కన్నావారితోట, గుంటూరు-522004

సంక్షిప్త డిమాండ్ నోటీసు
(సెక్యూరిటైజేషన్ అండ్ రీకనస్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం 2002 సెక్షన్ 13(2) క్రింద - జారీ చేయబడిన నోటీసు)

I) ఋణగ్రహీతల పేరు మరియు చిరునామా : 1. శ్రీమతి అంగిరేకుల భానుమతి, భర్త: అంగిరేకుల బాపిరాజు, సమీప డోర్ నెం.17-14-8, సుద్దపల్లి డొంకకు దక్షిణం వైపు, సిటీ పబ్లిక్ స్కూల్ దగ్గర, విజయశాంతి నగర్, పాత గుంటూరు, గుంటూరు - 522001. 2. శ్రీ అంగిరేకుల గోపి, తండ్రి : అంగిరేకుల బాపిరాజు, సమీప డోర్ నెం.17-14-8, సుద్దపల్లి డొంకకు దక్షిణం వైపు, సిటీ పబ్లిక్ స్కూల్ దగ్గర, విజయశాంతి నగర్, పాత గుంటూరు, గుంటూరు - 522001.

II) లోన్ ఖాతా మరియు అకౌంట్ నెం : హోమ్ లోన్ : 42359626211

III) చెల్లించవలసిన బాకీ మొత్తము: తేది.18-08-2025 నాటికి రూ.40,80,884/- (అక్షరాల నలభై లక్షల ఎనభై వేల ఎనిమిది వందల ఎనభై నాలుగు రూపాయలు మాత్రమే) + కాంట్రాక్ట్యువల్ రేటు ప్రకారం భవిష్య వడ్డీ, వ్యయాలు, ఛార్జీలు, ఇతర ఖర్చులు మొదలైనవి.

IV) డిమాండ్ నోటీసు తేది : 18-08-2025 ఎన్‌పిఏ తేది: 14-08-2025

V) ఆస్తి వివరములు: శ్రీమతి అంగిరేకుల భానుమతి, భర్త : అంగిరేకుల బాపిరాజు గారికి చెందిన ఆస్తి: గుంటూరు జిల్లా, గుంటూరు సబ్-డిస్ట్రిక్ట్, గుంటూరు మున్సిపల్ కార్పొరేషన్ ఏరియా పరిధి, సుద్దపల్లి డొంకకు దక్షిణం వైపున, పాత గుంటూరు, గుంటూరు సిటీ, గుంటూరు గ్రామ డి.నెం.995/1 లోని 216 చ॥గ॥ల స్థల విస్తీర్ణంతో గల ప్లాట్ నెం.74 లోని దక్షిణం వైపున 108 చ॥గ॥ల స్థలం, దీనిలో 3 చ॥గ॥ల స్థలం రోడ్డు వెడల్పు కొరకు విడిచిపెట్టబడినది, రోడ్డు వెడల్పు కొరకు విడిచిపెట్టిన తరువాత మిగిలిన స్థల విస్తీర్ణం 105 చ॥గ॥లు, దీనిలో నిర్మించిన సమీప డోర్ నెం.17-14-8తో గల ఆర్‌సిసి భవనం. హద్దులు: తూర్పు: మున్సిపల్ కార్పొరేషన్ రోడ్డు - 18'0", దక్షిణం : ప్లాట్ నెం.75కు చెందిన ఆస్తి - 52'6", పడమర : ప్లాట్ నెం.101కు చెందిన ఆస్తి - 18'6", ఉత్తరం : ఉల్చి అనిల్ కుమార్ గారికి చెందిన ప్లాట్ నెం.74 ఉత్తరం వైపున గల ఆస్తి - 52'6". ఈ హద్దులలోని విస్తీర్ణం 105 చ॥గ॥లు లేదా 87.79 చ॥మీ॥ల స్థలం, అందు నిర్మించిన ఆర్‌సిసి భవనం. (రిజిష్టర్డు సేల్ డీడ్ డాక్యుమెంట్ నెం.12297/2013, తేది.30-10-2023 ప్రకారం)

పైన చెప్పబడిన ఋణగ్రహీతలు స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, పట్టాభిపురం బ్రాంచ్ (10279), గుంటూరు వారి నుండి ఋణం పొంది ఉన్నారు. సదరు ఋణమునకు పైన పేర్కొన్న ఆస్తిని హామీగా ఇచ్చియున్నారు. ఋణము యొక్క నియమ నిబంధనల ననుసరించి సకాలంలో చెల్లించకపోవుటచే సదరు ఖాతాను రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వారి నియమనిబంధనల ప్రకారము నిరర్థక ఖాతాగా పరిగణింపబడినది. బ్యాంకు వారు రిజిష్టర్ పోస్టుద్వారా పంపించిన డిమాండు నోటీసు తిరిగి వచ్చినందున/ ఋణగ్రహీతల సంతకములు సరిగా లేనందున పత్రికా మూలకముగా మీకు మరల నోటీసు జారీ చేయడమగుచున్నది. కావున సదరు ఋణగ్రహీతలు పైన పేర్కొన్న మొత్తములను ఈ ప్రచురణ తేది నుండి 60 రోజులలోగా, వడ్డీ మరియు ఇతర ఖర్చులతో సహా చెల్లించవలసినదిగా కోరడమైనది. లేని పక్షంలో పైన పేర్కొన్న చట్టము ప్రకారము బ్యాంకు బకాయిని రాబట్టుకొను నిమిత్తం తదుపరి చర్యలు గైకొనుట దిగువ సంతకందారునికి అనివార్యమవుతుంది.

తేది : 18-08-2025 అధీకృత అధికారి
ప్రదేశం : గుంటూరు స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

8x14_PRAJASAKTI_GNT EDITION_MATERIAL

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా — UMFB గుడివాడ బ్రాంచి (01461)
10/52-1, గౌరీశంకరపురం, గుడివాడ-521301.

స్వాధీనత ప్రకటన (స్థిరాస్తుల కొరకు)
Schedule-6 (Rule 8(1)) of Security Interest (Enforcement) Rules 2002

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ (రెండవ) చట్టం, 2002 (2002 యొక్క యాక్ట్ నెం.54) ప్రకారము యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, UMFB గుడివాడ బ్రాంచి (01461) యొక్క అధీకృత అధికారి అయిన ఈ దిగువ సంతకందారు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 నందలి సెక్షన్ 13(12)కు అనుబంధమైన రూల్ 9 ప్రకారము సంక్రమించిన అధికారములతో ఋణగ్రహీతలు: 1. శ్రీ వల్లభనేని భాను ప్రకాష్, తండ్రి: సుబ్రహ్మణ్యేశ్వరరావు, గుడ్లవల్లేరు (గ్రామం & మండలం), కృష్ణాజిల్లా-521356. 2. శ్రీ పాలడుగు రామ్ ప్రసాద్, తండ్రి: సత్యనారాయణ రావు, డి.నెం.8/330ఏ, రాజేంద్రనగర్, గుడివాడ, కృష్ణాజిల్లా-521301. 3. శ్రీమతి కోనేరు శ్రీ రాజ్య విజయ చాముండేశ్వరి దేవి, భర్త: కోనేరు లీలా ప్రసాద్, ప్రాతినిధ్యం వహిస్తున్న కొడాలి నాగేశ్వరరావు, తండ్రి: కె. అర్జున్ రావు (జిపిఏ హోల్డర్), డి.నెం.10-154-డి-4, రాజేంద్రనగర్, గుడివాడ, కృష్ణాజిల్లా-521301 వారు చెల్లించవలసిన బకాయి మొత్తం రూ. 1,54,07,344/- (అక్షరాలా ఒక కోటి యాభై నాలుగు లక్షల ఏడు వేల మూడు వందల నలభై నాలుగు రూపాయలు మాత్రమే) అకౌంట్స్ శ్రీ వల్లభనేని భాను ప్రకాష్ (01461310002078), తండ్రి: సుబ్రహ్మణ్యేశ్వర రావు మరియు శ్రీ పాలడుగు రామ్ ప్రసాద్, తండ్రి: సత్యనారాయణ రావు (01461310002087) + వడ్డీ, ఇతర ఖర్చులు, నోటీసు అందిన తేది నుండి 60 రోజులలోగా తిరిగి చెల్లించవలసినదిగా తేది. 02-01-2014న డిమాండ్ నోటీసు జారీ చేయబడింది.

ఋణగ్రహీతలు బకాయి సొమ్మును తిరిగి చెల్లించుటలో విఫలమైనందున ఈ దిగువ సంతకందారు సదరు చట్టంలోని సెక్షన్ 13(4)కు అనుబంధమైన సదరు రూల్స్ నందలి రూల్ 9 ప్రకారము తేది. 18-09-2025న దిగువ పేర్కొన్న ఆస్తిని స్వాధీనము చేసుకోవడమైనదని ప్రత్యేకంగా ఋణగ్రహీత మరియు సాధారణ ప్రజానీకమునకు ఇందుమూలముగా తెలియజేయునది.

ఈ ఆస్తి విషయమై ఎవరు ఎటువంటి లావాదేవీలు జరుపరాదని, ఎటువంటి లావాదేవీలైనా యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, UMFB గుడివాడ బ్రాంచి (01461) వారికి చెల్లించవలసిన బకాయి మొత్తం రూ. 1,54,07,344/- (అక్షరాలా ఒక కోటి యాభై నాలుగు లక్షల ఏడు వేల మూడు వందల నలభై నాలుగు రూపాయలు మాత్రమే) + డి.01.01.2014 నుండి వడ్డీ మరియు ఇతర ఖర్చులతో ఛార్జీకి లోబడి వుండునని ఇందు మూలముగా ప్రత్యేకించి ఋణగ్రహీతలు మరియు సాధారణ ప్రజానీకానికి హెచ్చరించడమైనది.

తనఖా పెట్టిన సదరు ఆస్తుల విమోచనకు ఋణగ్రహీతలు వారికి నిర్దేశించిన కాల వ్యవధి సదరు చట్టములోని సెక్షన్ 13కు అనుబంధమైన సబ్ సెక్షన్(8) ప్రకారం కలిగియుందురనీ తెలియజేయడమైనది.

స్థిరాస్తుల వివరములు

అదనపు సెక్యూరిటీ: ఐటమ్ నెం-1: కృష్ణాజిల్లా, గుడివాడ మున్సిపల్ ఏరియా, గుడివాడ సబ్-రిజిస్ట్రార్, కోతి బొమ్మ సెంటర్ సమీపంలోని ఆర్.ఎస్.నెం. 191/3, డోర్ నెం. 16/366-ఎ-1 దగ్గరలో గల మొత్తం 455 చదరపు గజాల విస్తీర్ణంలోని స్థలం శ్రీమతి కొనేరు శ్రీ రాజ్యలక్ష్మి విజయ చాముండేశ్వరి దేవి గారికి చెందినది. ఆస్తికి హద్దులు: ఉత్తరం: గుడివాడ నుండి పామర్రు రోడ్డు మార్జిన్ - 39", దక్షిణం: కొడాలి వింధ్య రాణి గారి స్థలం - 39", తూర్పు: వట్టెం ప్రేమ్ కిరణ్ మొదలైన వారి స్థలం మరియు కొడాలి శ్రీ వెంకటేశ్వర రావు గారి స్థలం, పడమర: శ్రీ రాజ్యలక్ష్మి విజయ చాముండేశ్వరి దేవి గారి స్థలం - 105".

ఐటమ్ నెం-2: కృష్ణాజిల్లా, గుడివాడ మున్సిపల్ ఏరియా, గుడివాడ సబ్-రిజిస్ట్రార్, కోతి బొమ్మ సెంటర్ సమీపంలోని ఆర్.ఎస్. నెం. 191/3, డోర్ నెం. 16/366-ఎ-1 దగ్గరలో గల మొత్తం 315 చదరపు గజాల విస్తీర్ణంలోని స్థలం శ్రీమతి కొనేరు శ్రీ రాజ్యలక్ష్మి విజయ చాముండేశ్వరి దేవి గారికి చెందినది. ఆస్తికి హద్దులు: ఉత్తరం: బందరు-తిరువూరు రోడ్డు మార్జిన్, దక్షిణం: కొడాలి వింధ్య రాణి గారి స్థలం - 27", తూర్పు: వట్టెం నాగ ప్రసాద్ రావు గారి స్థలం - 105", పడమర: పుట్టెపు దుర్గా రావు గారి స్థలం - 105".

తేది: 18-09-2025 అధీకృత అధికారి
ప్రదేశము: గుడివాడ యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా — అస్సెట్ రికవరీ బ్రాంచి (79170)
4వ అంతస్తు, ఆంధ్రాబ్యాంక్ బిల్డింగ్, ఆర్ ఆర్ అప్పారావు వీధి, విజయవాడ, ఏ.పి.-520001. Email: arb.vijayawada@unionbankofindia.bank

స్వాధీనత ప్రకటన (స్థిరాస్తి పై)
రూలు 8(1) సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 ప్రకారం

సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ (2వ) యాక్ట్, 2002 (యాక్ట్ 54 ఆఫ్ 2002) ప్రకారం యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, అసెట్ రికవరీ బ్రాంచి (79170), విజయవాడ యొక్క అధీకృత అధికారి అయిన దిగువ సంతకందారుడు సదరు చట్టంలోని సెక్షన్ 13(2)కు అనుబంధమైన సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 నందలి రూలు 3 ప్రకారం సంక్రమించిన అధికారాలను వినియోగిస్తూ ఋణగ్రహీత : శ్రీ మల్లిపెద్ది కార్తీక్, తండ్రి : మల్లిపెద్ది వి.ఆర్. ప్రసాద్ (అభ్యర్థి), నివాసము : డి.నెం.3-499, ఉండవల్లి మెయిన్ రోడ్, టెలిఫోన్ ఎక్స్‌ఛేంజ్ ప్రక్కన, తాడేపల్లి మండలం, ఉండవల్లి రూరల్, తాడేపల్లి, గుంటూరు జిల్లా, ఆంధ్రప్రదేశ్-522501 గార్లను బకాయి సొమ్ము రూ.35,22,120.98 పై॥ (అక్షరాల ముప్పైఐదు లక్షల ఇరవైరెండు వేల నూట ఇరవై రూపాయలు మరియు తొంభైఎనిమిది పైసలు మాత్రము) నోటీసు అందిన 60 రోజులలోగా చెల్లించవలసినదిగా ది.05-09-2024న డిమాండు నోటీసు జారీచేయడమైనది.

బకాయిసొమ్ము చెల్లించడంలో ఋణగ్రహీతలు విఫలమైనందున సదరు చట్టంలోని సెక్షన్ 13(4) తో అనుబంధమైన సదరు రూల్స్ నందలి రూలు 8 ప్రకారం సంక్రమించిన అధికారములను వినియోగిస్తూ దిగువ పేర్కొన్న ఆస్తిని ది.20-09-2025న స్వాధీనం చేసుకోవడమైనదని ఋణగ్రహీతలకు మరియు సాధారణ ప్రజానీకానికి ఇందుమూలముగా తెలియజేయడమైనది.

సదరు ఆస్తికి సంబంధించి ఎటువంటి లావాదేవీలు జరుపరాదని, ఎటువంటి లావాదేవీలైనా బకాయి పడిన సొమ్ము రూ.35,22,120.98 పై॥ (అక్షరాల ముప్పైఐదు లక్షల ఇరవైరెండు వేల నూట ఇరవై రూపాయలు మరియు తొంభైఎనిమిది పైసలు మాత్రము) మరియు తదుపరి జమకూడు వడ్డీ, ఛార్జీలు మరియు ఇతర ఖర్చులు యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, అసెట్ రికవరీ బ్రాంచి(79170), విజయవాడ వారి ఛార్జీకి లోబడి ఉంటాయని ఇందుమూలముగా ముఖ్యముగా ఋణగ్రహీతలను మరియు సాధారణ ప్రజానీకాన్ని హెచ్చరించడమైనది.

సదరు చట్టంలో సెక్షన్ 13 యొక్క సబ్ సెక్షన్ (8) ప్రకారం ఋణగ్రహీత తనఖా ఆస్తిని గడువులోపల విడిపించుకొనుటకు గాను దృష్టిసారించవలసి ఉన్నది.

స్థిరాస్తి వివరములు

ప్రైమరీ/ కొల్లాటరల్ సెక్యూరిటీ : షెడ్యూలు-ఎ : కృష్ణా జిల్లా, కంచికచర్ల మండలం, కంచికచర్ల గ్రామము మరియు పంచాయతీ, ఆర్.యస్.నెం.503/1, అసెస్మెంట్ నెం.71, డోరు నెం.1-73, సమీప డోరు నెం.1-47/14 నందు మొత్తం ఎక్కువ విస్తీర్ణము 676.00 చ॥గ॥ల (ఐటమ్-1 : 371.38 చ॥గ॥లు మరియు ఐటమ్-2 : 304.00 చ॥గ॥లు) గల స్థలములో అవిభాజ్యపు మరియు అనిఅర్దేశ్యపు భాగమైన 30.00 చ॥గ॥ల విస్తీర్ణముగల ఇంటి స్థలమునకు సంబంధించిన యావదాస్తి. ఐటమ్-1 యొక్క 371.38 చ॥గ॥లు విస్తీర్ణమునకు హద్దులు: తూర్పు: ఐటమ్-2 యొక్క ఆస్తి, దక్షిణం: రాజ వీధి, పడమర: పుల్లగూర తిరుపతమ్మ యొక్క ఆస్తి, ఉత్తరం: పుల్లగూర లక్ష్మయ్య యొక్క ఆస్తి.

ఐటమ్-2 యొక్క 304.00 చ॥గ॥లు విస్తీర్ణమునకు హద్దులు: తూర్పు: బుద్ది ప్రకాశరావు మరియు పుల్లగూర నాగేశ్వరరావు యొక్క ఆస్తి, దక్షిణం: రాజ వీధి, పడమర: ఐటమ్-1 యొక్క ఆస్తి, ఉత్తరం: పుల్లగూర లక్ష్మయ్య యొక్క ఆస్తి.

షెడ్యూలు-బి : షెడ్యూలు-ఎ ఆస్తి లోని ఎక్కువ విస్తీర్ణము గల ఆల్ఫా టవర్స్ పేరునగల గ్రూప్ హౌస్‌కు చెందిన 2వ అంతస్థు, ప్లింత్ ఏరియా 1200 చ॥అ॥ల విస్తీర్ణముగల ఫ్లాట్ నెం.యస్‌యఫ్-4 కు చెందిన కారు పార్కింగ్ ఏరియా 80 చ॥అ॥లు అందులోని ఉమ్మడి అవసరాలైన ఒవర్ వాటర్, డ్రైనేజీ, నడకమార్గం, లిఫ్ట్, ఒపెన్ టెర్రాస్ మరియు మెట్లు మొ॥న వాటితో సహాగల ఫ్లాట్‌కు సంబంధించిన యావదాస్తి. దీనికి హద్దులు: తూర్పు: శూన్యాకాశము మరియు బాల్కాని, దక్షిణం: ఫ్లాట్ నెం.205, పడమర: ఉమ్మడి వరండా, ఉత్తరం: శూన్యాకాశము.

తేది : 20-09-2025 సం/- అధీకృత అధికారి
స్థలం : విజయవాడ యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, అసెట్ రికవరి బ్రాంచి, విజయవాడ.

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
అసెట్ రికవరీ బ్రాంచ్, డోర్ నెం.26-15-150, ఆంధ్రాబ్యాంక్ బిల్డింగ్, చెంగలరావుపేట, విశాఖపట్నం, ఎ.పి. ఫోన్: 0891-2537792. ఇ-మెయిల్: ubin0817295@unionbankofindia.bank

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 యొక్క రూలు 6(2)/8(6) క్రింద అమ్మకం గురించి (30 రోజుల నోటీసు) తెలియచేస్తూ ఋణగ్రహీతకు నోటీసు

టు:
(1) మెస్సర్స్. యమ్ యస్ కన్‌స్ట్రక్షన్స్, ప్రాతినిధ్యం వహిస్తున్న మేనేజింగ్ పార్ట్‌నర్ శ్రీ మహబూబ్ సుభానీ ఖాన్, చిరునామా-1: హెడ్ ఆఫీస్: డి.నెం. 5-5-17/1, ముస్తఫా నగర్, ఖమ్మం-507001, తెలంగాణ. చిరునామా-2: బ్రాంచ్ ఆఫీస్: డి.నెం.10-27-2/3, వాల్తేర్ అప్‌ల్యాండ్స్, ఫోర్ పాయింట్స్ హోటల్ దగ్గర, విశాఖపట్నం-530003. 2. శ్రీ మహబూబ్ సుభానీ ఖాన్ (మేనేజింగ్ పార్టనర్ & హామీదారు), చిరునామా -1: హెడ్ ఆఫీస్: డి.నెం. డి.నెం. 5-5-17/1, ముస్తఫా నగర్, ఖమ్మం-507001, తెలంగాణ. చిరునామా-2: బ్రాంచ్ ఆఫీస్: డి.నెం.10-27-2/3, వాల్తేర్ అప్‌ల్యాండ్స్, ఫోర్ పాయింట్స్ హోటల్ దగ్గర, విశాఖపట్నం-530003. చిరునామా-3: నివాస చిరునామా: డి.నెం.10-51-12-7, ఫ్లాట్ 1సి, ప్రగతి రాయల్ అపార్ట్‌మెంట్, లతా హాస్పిటల్ దగ్గర, కైలాసమెట్ట, విశాఖపట్నం-530003. 3. శ్రీమతి ముక్తియార్ బేగం (పార్టనర్ & హామీదారు), చిరునామా -1: హెడ్ ఆఫీస్: డి.నెం. 5-5-17/1, ముస్తఫా నగర్, ఖమ్మం-507001, తెలంగాణ. చిరునామా-2: బ్రాంచ్ ఆఫీస్: డి.నెం.10-27-2/3, వాల్తేర్ అప్‌ల్యాండ్స్, ఫోర్ పాయింట్స్ హోటల్ దగ్గర, విశాఖపట్నం-530003. చిరునామా-3: నివాస చిరునామా: డి.నెం.: 6-165, ఉయ్యూరు, కృష్ణా జిల్లా-521165.

డియర్ సార్/మేడమ్,

విషయం: సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్టు, 2002 క్రింద బ్యాంక్‌కు చెల్లించవలిసిన బకాయి వసూలు కొరకు శ్రీ మహబూబ్ సుభానీ ఖాన్ & శ్రీమతి ముక్తియా బేగంకు చెందిన ఆస్తులు అమ్మకం.

బ్యాంకు వారికి చెల్లించవలసిన బకాయి మొత్తములను నోటీసులో తెలిపిన నిర్ణీతకాలంలోగా చెల్లించవలసినదిగా సెక్యూరిటైజేషన్ అండ్ రీకనస్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 యొక్క 13(2) సెక్షన్ క్రింద యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, దాబాగార్డెన్స్ బ్రాంచ్, విశాఖపట్నం సెక్యూర్డ్ క్రెడిటార్ వారు మీకు డిమాండ్ నోటీసు తేది 30.01.2023న జారీచేసినారు. అయినప్పటికీ మీరు సదరు నోటీసులో సూచించిన నిర్ణీత కాలంలోగా బకాయి మొత్తము చెల్లించుటలో విఫలమైనందున సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్సు-2002 యొక్క 8వ రూలుతో కూడిన సదరు చట్టం 13(4) సెక్షన్ క్రింద స్థిర సెక్యూర్డ్ ఆస్తులను అధీకృత అధికారి గారు ఆస్తులను తేది 17.08.2023 & 19.08.2023 న స్వాధీన పరుచుకున్నారు.

సెక్యూర్డ్ ఆస్తులు స్వాధీన పరచుకున్న తరువాత కూడా మీరు బ్యాంకు యొక్క బకాయి మొత్తము చెల్లించలేదు. అందువలన ఈ నోటీసు స్వీకరణ తేదీ నుండి 30 రోజులు తరువాత బహిరంగ ఇ-వేలం నిర్వహించుట ద్వారా ఆన్‌లైన్ పద్ధతిలో దిగువ తెలిపిన ఆస్తులను విక్రయించవలసిన అవసరం ఉంటుంది. ఇ-వేలం తేదీ మరియు సమయంతో పాటు ఆస్తి యొక్క రిజర్వుధర మరియు ఇ-వేలం నిర్వహించు సర్వీస్ ప్రొవైడర్ వివరములు మీకు విడిగా తెలియజేయబడతాయి. కాబట్టి, అమ్మకం ప్రకటన ప్రచురణ తేదీకి ముందుగా మీరు బ్యాంకు వారికి చెల్లించవలసిన బకాయి మొత్తముతో పాటు దానిపై తదుపరి వడ్డీ, బ్యాంకు వారికి సంభవించిన ఖర్చులు, ఛార్జీలు మరియు వ్యయాలు చెల్లించినచో, అస్తి అమ్మకంపైన తదుపరి చర్యలు చేపట్టబడవు మరియు సదరు చట్టం 13(8) సెక్షన్ పరిధిలో మీ తనఖా ఆస్తులను మీరు విడిపించుకోవచ్చును.

షెడ్యూలు ఆస్తుల వివరములు

ఆస్తి-1: విశాఖపట్నం-530003, కైలాష్ మెట్ట, వార్డ్ నెం.19, బ్లాక్ నెం. 9, ప్లాట్ నెంలు. 5, 6 & 7, డి.నెం. 10-51-12/7 వద్ద మొత్తం 1999.98 చ॥గ॥ల లేదా 1672.243 చ॥మీ॥ల విస్తీర్ణంలో అవిభాజ్యపు మరియు అనిర్దేశ్యపు 45 చ॥గ॥ లేదా 37.625 చ॥మీ॥ల భూమి వాటాతో ప్రగతి రాయల్ అపార్ట్‌మెంట్, గ్రౌండ్ ఫ్లోర్ (లెవల్-1) లోని 1325 చ॥అ॥ల నిర్మాణపు ఏరియా (బాల్కనీలు, వరండా అనుపాత వాటా మరియు ఇతర ఉమ్మడి ఏరియాలు కలుపుకొని) కలిగిన రెసిడెన్షియల్ ఫ్లాట్ నెం. 1C. టైటిల్ డీడ్ నెం. 4833/2004 లో పేర్కొన్న విధంగా షెడ్యూల్: షెడ్యూల్-ఎ: విశాఖపట్నం రిజిస్ట్రేషన్ సబ్ జిల్లా మరియు విశాఖపట్నం మున్సిపల్ కార్పొరేషన్ పరిధి, వాల్తేర్ వార్డు, టి.యస్.నెం. 78, బ్లాక్ నెం. 9, ప్లాట్ నెం. 5, 6 & 7 లో మొత్తం 1999.98 చ॥గ॥ లేదా 1672.243 చ॥మీ॥ల విస్తీర్ణంలో స్థలం మరియు హద్దులు: తూర్పు: లత హాస్పిటల్ రోడ్డు, దక్షిణం: 40' అ॥ వెడల్పు రోడ్డు, పడమర: ఫ్లాట్ నెం.4, ఉత్తరం: ఇతరుల బిల్డింగ్. షెడ్యూలు "బి": షెడ్యూల్-ఎ స్థలం లోని రాయల్ నందు గ్రౌండ్ ఫ్లోర్ (లెవల్-1) లో 1325 చ॥అ॥ల విస్తీర్ణం (బాల్కనీలు, వరండా అనుపాత వాటా మరియు ఇతర ఉమ్మడి ఏరియాలు కలుపుకొని) లో ఉన్న ఫ్లాట్ నెం. 1C మరియు హద్దులు: తూర్పు: బహిరంగ ప్రదేశం, దక్షిణం: రోడ్డుకు ఎదురుగా ఉన్న బహిరంగ ప్రదేశం, పడమర: బహిరంగ ప్రదేశం, ఉత్తరం: ప్రవేశ ద్వారం మరియు ఉమ్మడి వరండా. అవిభాజ్యపు మరియు అనిర్దేశ్యపు వాటా 45 చ॥గ॥ లేదా 37.625 చ॥మీ॥. (రిజిస్టర్డ్ సేల్ డీడ్ నెం. 4833/2004 తేదీ 04.11.2004 ప్రకారం శ్రీ మహబూబ్ సుభానీ ఖాన్, తండ్రి: శ్రీ ఇస్మాయిల్ ఖాన్ గారికి చెందినది).

ఆస్తి-2: కృష్ణా జిల్లా, విజయవాడ జిల్లా రిజిస్ట్రార్, పటమట సబ్-రిజిస్ట్రార్, రఘు గార్డెన్ రోడ్డు, విజయవాడ, పటమట, ఫరూక్ నగర్, ఆర్.ఎస్.నెం. 229/2, ప్రస్తుత డోర్ నెం. 74-31/3-10, మొత్తం 302.58 చ॥గ॥ లేదా 6230.00 చ॥లింకులు లేదా 0.0253 హెక్టార్స్ స్థలంలోని ఆర్‌సిసి రూఫ్ బిల్డింగ్. మొత్తం ప్లింత్ ఏరియా 2092 చ॥అ॥ ((గ్రౌండ్ ఫ్లోర్ 777 చ॥అ॥ + 1వ అంతస్తు 777 చ॥అ॥ + 2వ అంతస్తు - 538 చ॥అ॥). టైటిల్ డాక్యుమెంట్ నెం. 1137/1978 తేది. 27.03.1978 ప్రకారం హద్దులు: తూర్పు: ధనేకుల విమలమ్మ పక్కన ఉమ్మడి బోదె కాలువ, దక్షిణం: అమ్మకందారు మిగతా భూమి, పడమర: రజియా బీకి అమ్మిన భూమి, ఉత్తరం: షేక్ ఆలీ భూమి. ఇంజినీర్ వాల్యూషన్ రిపోర్టు ప్రకారం ప్రస్తుత హద్దులు: తూర్పు: ధనేకుల విమలమ్మ ఆస్తి, దక్షిణం: రోడ్డు, పడమర: 20.0 అ॥ వెడల్పు రోడ్డు, ఉత్తరం: షేక్ ఆలీ ఆస్తి. (రిజిస్టర్డ్ సేల్ డీడ్ నెం. 1137/1978 తేదీ 27.03.1978 ప్రకారం శ్రీమతి ముక్తియా బేగం, భర్త: శ్రీ ఇస్మాయిల్ ఖాన్ కు చెందినది)

ఆస్తి-3: కృష్ణా జిల్లా, ఉయ్యూరు, కృష్ణా జిల్లా సబ్-రిజిస్ట్రార్, ఉయ్యూరు నగర పంచాయితీ మరియు మండలం, డోర్ నెం. 7-164, ఆర్.ఎస్.నెం. 1026/3, మొత్తం 672.60 చ॥గ॥ లేదా 562.30 చ॥మీ॥ మరియు అందులోని ఎసి షీట్ షెడ్. హద్దులు: తూర్పు: పంచాయితీ రోడ్డు - 78.60 అ॥, దక్షిణం: మేరుగ కోదండరామ కోటేశ్వరరావు స్థలం -75.60 అ॥, పడమర: గడ్డం సుబ్బారావు మొ॥ స్థలం - 85.60 అ॥, ఉత్తరం: గట్టా లక్ష్మీ సుజాత స్థలం - 72.20 అ॥. (రిజిస్టర్డ్ సేల్ డీడ్ నెం. 2480/2010 తేదీ 07.06.2010 ప్రకారం శ్రీ మహబూబ్ సుభానీ ఖాన్, తండ్రి: శ్రీ ఇస్మాయిల్ ఖాన్ కు చెందినది)

తేది: 16.09.2025, స్థలం: విశాఖపట్నం సం/- అధీకృత అధికారి, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

కర్ణాటక బ్యాంక్ లిమిటెడ్
మీ కుటుంబ బ్యాంక్, భారతదేశం అంతటా

అస్సెట్ రికవరీ మేనేజ్‌మెంట్ బ్రాంచ్, 1వ అంతస్తు, ప్లాట్ నెం. 50, శ్రీనగర్ కాలనీ, రోడ్ నెం. 3, బంజారాహిల్స్, హైదరాబాద్-500073.
ఫోన్: 040-23755686/23745686
ఇ-మెయిల్: hyd.arm@ktkbank.com
వెబ్‌సైట్: www.karnatakabank.com
CIN: L85110KA1924PLC001128

స్థిరాస్తుల యొక్క అమ్మకపు ప్రకటన

స్థిరాస్తుల అమ్మకానికి 2002 నాటి సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) నిబంధనలలోని నిబంధన 8(6) అంశాలతో చదువుకొనేలా 2002 నాటి సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ క్రింద ఇవ్వబడిన ఇ-వేలం అమ్మకం ప్రకటన.

రుణదాతకు మార్టిగేజి చేసిన/చార్జి చేసిన దిగువ వివరించిన స్థిరాస్తులను కర్ణాటక బ్యాంక్ లిమిటెడ్ అధీకృత అధికారిచే 20.05.2025 (అస్తి నెం. 3)న నిర్మాణాత్మకంగా స్వాధీనం చేసుకోబడినదని, సదరు ఆస్తులను రుణదాతచే "ఎక్కడ ఉన్నది అక్కడే" "ఉన్నది ఉన్నట్లే" మరియు యదాతథం" ప్రాతిపదికపై 17.10.2025 తేదీన విక్రయించబడును. ఋణగ్రహీతలు/హామీదారులు/సహపూచీదారులు: 1) మెస్సర్స్ జెబిఆర్ కన్‌స్ట్రక్షన్స్ ప్రైవేట్ లిమిటెడ్, ప్రతినిధిగా దాని డైరెక్టర్లు: 1. శ్రీ రవి కుమార్ రెడ్డి బి, 2. శ్రీ జనార్ధన్ రెడ్డి బి, 3. శ్రీ విజయ భాస్కర్ రెడ్డి బి, చిరునామా: ఫ్లాట్ నెం. 109, రాజహంస ప్యాలెస్, అపార్ట్‌మెంట్స్, క్రాంతి హాస్పిటల్/ఆర్‌టిసి బస్‌స్టాండ్ దగ్గర, అనంతపూర్-515001, ఆంధ్రప్రదేశ్. 2) శ్రీ రవి కుమార్ రెడ్డి బి, తండ్రి ఆది నారాయణ రెడ్డి బి, చిరునామా: ఫ్లాట్ నెం. 916, బి బ్లాక్, ఎఆర్‌కె టవర్స్, మయూరి నగర్, మియాపూర్-500081, శేరిలింగంపల్లి, హైదరాబాద్, తెలంగాణ రాష్ట్రం ఇంకా ఇక్కడ కూడా డి.నెం. 1-1135-17-5సి, అడపాల స్ట్రీట్, కదిరి-515591, అనంతపూర్ జిల్లా, ఆంధ్రప్రదేశ్, 3) శ్రీ జనార్ధన్ రెడ్డి బి, తండ్రి ఆది నారాయణ రెడ్డి బి, చిరునామా: డి.నెం. 1-330, గ్రౌండ్ ఫ్లోర్, నీలిమ థియేటర్ దగ్గర, ద్వారకానగర్, అనంతపూర్, ఆంధ్రప్రదేశ్-515001. 4) శ్రీ విజయ భాస్కర్ రెడ్డి బి తండ్రి ఆది నారాయణ రెడ్డి బి, చిరునామా: డి.నెం. 1-1302జి, పియర్‌సన్ సాహెబ్ మంజిల్, ఎడిసిసి బ్యాంక్ కాలనీ, 4వ టౌన్ పోలీస్ స్టేషన్ దగ్గర, అనంతపూర్-515001, ఆంధ్రప్రదేశ్. 5) శ్రీ వేణుగోపాల్ రెడ్డి జి తండ్రి కొండా రెడ్డి జి, చిరునామా: ఎంఐజి-II, ఇం.నెం. 5/156, ఎపిహెచ్‌బి కాలనీ, గోపవరం, ప్రొద్దుటూర్-516360, కడప జిల్లా, ఆంధ్రప్రదేశ్ ఇంకా ఇక్కడ కూడా డి.నెం. 24/601, ఫ్లాట్ నెం. 206, వసంతపేట, ప్రొద్దుటూర్-516360, కడప జిల్లా, ఆంధ్రప్రదేశ్, 6) శ్రీ వాక సుబ్బా రెడ్డి తండ్రి వాక కోటి రెడ్డి, చిరునామా: కేరాఫ్ ఐబిఎల్ సిపిఎల్, ఫ్లాట్ నెం. 502, రాజహంస ప్యాలెస్ అపార్ట్‌మెంట్స్, ఆర్‌టిసి బస్టాండ్ దగ్గర, అనంతపూర్-515001, ఆంధ్రప్రదేశ్ ఇంకా ఇక్కడ కూడా ఉప్పాలపాడు గ్రా॥, నుజెన్‌ప్లా మండలం, గుంటూరు-522613, ఆంధ్రప్రదేశ్. 7) శ్రీ మదన్ మోహన్ రెడ్డి యు, తండ్రి శ్రీ ఉమ్మడి రామి రెడ్డి, 8) శ్రీమతి ఉమ్మడి శకుంతలమ్మ భర్త శ్రీ ఉమ్మడి రామి రెడ్డి, 9) శ్రీ ఉమ్మడి నాగసుందర్ రెడ్డి తండ్రి శ్రీ ఉమ్మడి రామి రెడ్డి & 10) శ్రీ ఉమ్మడి విజయ్ భాస్కర్ రెడ్డి తండ్రి శ్రీ ఉమ్మడి రామి రెడ్డి, క్ర.సం. 7,8 & 9 ల చిరునామా: డి.నెం. 1-16, ఎ నారాయణపురం గ్రా॥, అనంతపురం మం॥-515001, ఆంధ్రప్రదేశ్ మరియు క్ర.సం 10 చిరునామా: డి.నెం. 1-16, ఎ నారాయణపురం గ్రా॥, అనంతపురం మం॥-515004, ఆంధ్రప్రదేశ్, నుండి కర్ణాటక బ్యాంక్ లిమిటెడ్, అనంతపూర్ బ్రాంచ్ (08554-277515 (జి), 244226 (బిఎం), 9573764578 (బిఎం), 9573765187 (ఎబిఎం)) లకు బకాయిపడిన మొత్తం రూ. 5,44,60,307.39 (రూపాయలు ఐదు కోట్ల నలభై నాలుగు లక్షల అరవై వేల మూడు వందల ఏడు మరియు పైసలు ముప్పై తొమ్మిది మాత్రమే) వివరములు ఈ క్రింది తెలుపబడిన విధముగా

స్వభావం & ఖాతా నెం	రావలసిన బకాయి (రూ.)	వడ్డీ కలుపుకోవలసిన తేదీ నుండి
PSOD ఖాతా నెం. 0257000600184001	4,91,53,310.15	01.09.2025
PSTL ఖాతా నెం. 0257001800059001	53,06,997.24	11.09.2025
మొత్తం	5,44,60,307.39	

మరియు ఖర్చులు మొ॥గు॥ వాటితో సహా మొత్తాన్ని వసూలు చేయుటకై సదరు ఆస్తులు విక్రయించబడుచున్నవనీ సాధారణ ప్రజలకు మరియు ముఖ్యంగా ఋణగ్రహీత(లు) మరియు హామీదారు(లు) కు ఇందుమూలముగా తెలియజేయడమైనది.

స్థిరాస్తుల వివరణ:

ఆస్తి నెం. 3: శ్రీ వాక సుబ్బా రెడ్డి మరియు శ్రీ రవి కుమార్ రెడ్డి లకు చెందిన ఆస్తి. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం, గుంటూరు జిల్లా, నర్సారావుపేట్ మున్సిపాలిటీ, ప్రకాష్ నగర్, బస్‌స్టాండ్ నుండి రైల్వే స్టేషన్ వెళ్ళు రోడ్డు, స్వామి రెసిడెన్షియల్ స్కూల్ ఎదురుగా 456 చ॥గ॥ల విస్తీర్ణము కలిగిన డి.నెం. 340/3బి (పాతది) & టిఎస్ నెం. 2472ఎ & 2272/ఎ, వార్డు నెంలు. 4 (పాతది) & 9 (కొత్తది), అసెస్‌మెంట్ నెం. 3304, డోర్ నెం. 12-14-19 గా గల నివాస ఖాళీ స్థలం యావదాస్తి. డీడ్/వాస్తవ ప్రకారం ఆస్తి సరిహద్దులు: తూర్పు: కె. రాజమల్లచారి యొక్క ఆస్తి 68'-00", పడమర: జె. ఎలిజబెత్ యొక్క ఆస్తి 84'-00", ఉత్తరం: మున్సిపల్ రోడ్డు 54'-00" మరియు దక్షిణం: ఎం. మొహిద్దున్ యొక్క ఆస్తి 54'-00". లొకేషన్: అక్షాంశము & రేఖాంశము: 16°229863' N & 80°042178' E.

రిజర్వు ధర: రూ. 1,40,00,000.00 (రూపాయలు ఒక కోటి నలభై లక్షలు మాత్రమే) (టిడిఎస్ కలుపుకొని)
బయానా: రూ. 14,00,000.00 (రూపాయలు పధ్నాలుగు లక్షలు మాత్రమే)

గమనిక-1: పైన పేర్కొన్నవి కాకుండా, మీలోని నెం. 1) మెస్సర్స్ జెబిఆర్ కన్‌స్ట్రక్షన్స్ ప్రైవేట్ లిమిటెడ్, ప్రతినిధిగా దాని డైరెక్టర్లు మీలోని నెం. 2) శ్రీ బి. రవి కుమార్ రెడ్డి, మీలోని నెం. 3) శ్రీ బి. జనార్ధన్ రెడ్డి, మీలోని నెం. 4) శ్రీ బి. విజయ భాస్కర్ రెడ్డి ఈ క్రింద క్రెడిట్ సదుపాయాలను పొందినారు.
I) రుణ ఖాతా నెం. 0257001400038201కు సంబంధించిన తేది: 16.10.2023న CGTMSE కవరేజ్ ద్వారా PDPN ఖాతాకు రూ. 150.00 లక్షలు మంజూరు అయినది.
ii) ఖాతా నెం. 0257001800057701కు సంబంధించి తేది: 10.02.2021న CAT 424B2Backhoe లోడర్ తనఖాపెట్టుట ద్వారా PSTL ఖాతాకు రూ. 24.45 లక్షలు మంజూరు అయినది.
పైన పేర్కొన్న ఖాతాల కోసం ప్రత్యేక రికవరీ చర్యను ప్రారంభించడానికి బ్యాంకు హక్కు కలిగి ఉంటుంది.
గమనిక 2: రూ. 250.00 లక్షల పరిమితితో బ్యాంక్ గ్యారెంటీ సౌకర్యం క్రింద కంటింజెంట్ బాధ్యత కలిగి ఉంటుంది. అటువంటి బ్యాంక్ గ్యారెంటీలను ఇన్‌ఒకేషన్ చేసిన సందర్భంలో బకాయిల రికవరీ కోసం తగిన రికవరీ చర్య/చట్టపరమైన చర్యలను ప్రారంభించే హక్కు బ్యాంక్ కలిగి ఉంటుంది.
(సెక్షన్ 13 సబ్ సెక్షన్ (8) చట్టం ప్రకారము ఋణగ్రహీతలు/తనఖాదారులు తమ తనఖా ఆస్తులను విడిపించుకోవటానికి ఉన్న కాల వ్యవధిని వినియోగించుకోగలరు). (సెక్యూరిటీ ఇంటరెస్ట్ ఎన్‌ఫోర్స్‌మెంట్ రూల్స్, 2002 యొక్క రూల్ (8) సబ్ రూల్ (6) క్రింద ఋణగ్రహీత/హామీదారులకు దీనిని నోటీసుగా కూడా పరిగణించబడుతుంది).
అమ్మకానికి సంబంధించిన సవివరమైన నియమ నిబంధనల కొరకు కర్ణాటక బ్యాంక్ లిమిటెడ్ యొక్క వెబ్‌సైట్ లింక్ అనగా www.karnatakabank.comలో "mortgaged assets for sale" హెడ్ క్రింద సందర్శించండి.
ఇ-వేలము 17.10.2025న ఉ. 11.00 గం॥ల నుండి ఉ. 11.20 ని॥ల వరకు www.auctionbazaar.com పోర్టల్ ద్వారా 5 నిమిషాల అపరిమిత పొడిగింపుతో నిర్వహించబడును. ఉద్దేశించిన బిడ్డర్ తమ పేరును మెస్సర్స్ ఆర్క ఈమార్ట్ ప్రైవేట్ లిమిటెడ్ యొక్క వెబ్‌సైట్ www.auctionbazaar.com నందు నమోదు చేసుకొని, యూజర్ ఐడి మరియు పాస్‌వర్డ్‌ను ఉచితంగా పొందండి మరియు ఇ-వేలంపై శిక్షణను (తాత్కాలికంగా 16.10.2025న) ఆన్‌లైన్ ద్వారా మెస్సర్స్ ఆర్కా ఈమార్ట్ ప్రైవేట్ లిమిటెడ్, 7-1-28/1/ఎ/1, పార్క్ ఎవెన్యూ 1, అమీర్‌పేట, సికింద్రాబాద్, తెలంగాణ-500016, వెబ్‌సైట్: www.auctionbazaar.com. సంప్రదించవలసిన నెంలు. 9603716999, 9581498999, 8370969696, ఇ-మెయిల్ ఐడి: contact@auctionbazaar.com, support@auctionbazaar.com నుండి పొందవచ్చును.

తేది: 19.09.2025, సం/- అధీకృత అధికారి,
ప్రదేశం: హైదరాబాద్, కర్ణాటక బ్యాంక్ లిమిటెడ్


బ్రసెల్స్‌లో ప్రయాణికుల అవస్థలు

ఐరోపా విమానాశ్రయాలపై సైబర్ దాడులు

- లండన్, బ్రస్సెల్స్, బెర్లిన్‌లో నిలిచిన సర్వీసులు

లండన్ : యూరప్‌లో వివిధ నగరాల్లోని విమానాశ్రయాలకు సంబంధించిన సర్వర్లపై సైబర్ నేరగాళ్లు ఏకకాలంలో దాడులకు పాల్పడ్డారు. దీంతో లండన్‌లోని హీత్రో, బెల్జియంలోని బ్రసెల్స్, జర్మనీలోని బెర్లిన్ సహా పలు యూరోపియన్ విమానాశ్రయాల్లో విమాన సర్వీసులకు శనివారం తీవ్ర ఆటంకం కలిగింది. సైబర్ నేరగాళ్లు సర్వీస్ ప్రొవైడర్లను లక్ష్యంగా చేసుకోవడంతో చెక్-ఇన్, బోర్డింగ్ వ్యవస్థలు వంటి సేవలు నిలిచిపోయినట్లు విమానాశ్రయ అధికారులు వెల్లడించారు. విమానాశ్రయ సేవల్లో అంతరాయం నెలకొనడంతో అనేక విమానాలు ఆలస్యం కాగా.. పలు విమానాలు రద్దయినట్లు స్థానిక మీడియా పేర్కొంది. దీంతో వివిధ దేశాలకు వెళ్లాల్సిన వేలాది మంది ప్రయాణికులపై ప్రభావం పడింది. ప్రస్తుతం సిస్టమ్‌ను సరిచేసేందుకు తమ సాంకేతిక బందం శ్రమిస్తోందని..త్వరలో సమస్యను పరిష్కరిస్తామని అధికారులు అన్నారు. ఇప్పటికే విమానాశ్రయానికి చేరుకున్న ప్రయాణికుల సౌకర్యార్థం పలు ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు.

యుద్ధమొస్తే.. అండగా సౌదీ

- పాక్ రక్షణ మంత్రి వెల్లడి

ఇస్లామాబాద్ : భారత్‌తో ఉద్రిక్తతల నేపథ్యంలో ఇరుదేశాల మధ్యన యుద్ధమంటూ వస్తే తమకు అండగా సౌదీ అరేబియా పోరాడుతుందని పాకిస్థాన్ రక్షణ మంత్రి ఖవాజ్ ఆసిఫ్ అన్నారు. ఇటీవల పాక్ – సౌదీ అరేబియా మధ్య రక్షణ ఒప్పందం జరిగిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో ఓ వార్తా సంస్థకు ఇచ్చిన ఇంటర్వ్యూలో ఆసిఫ్ మాట్లాడారు. పాక్– భారత్ మధ్య ఉద్రిక్తతలు తలెత్తినప్పుడు సౌదీ దళాలు మీకు తోడుగా నిలబడతాయా అన్న ప్రశ్నకు 'కచ్చితంగా.. అందులో ఎలాంటి సందేహం లేదు' అని ఆయన బదులిచ్చారు. 'పాక్, సౌదీ ఏ దేశాన్ని దురాక్రమణదారుగా పేర్కొనలేదు. ఈ ఒప్పందం కేవలం ఇరువైపుల ఒక రక్షణగోడ లాంటిది. ఇరుదేశాల్లో దేని మీదైనా.. మరో దేశం దురాక్రమణకు పాల్పడితే సంయుక్తంగా కలిసి పరిష్కరించుకుంటాం. ఈ ఒప్పందం దురుద్దేశంతో చేసుకున్నది కాదు. కానీ, ఎవరైనా తమను బెదిరించాలని చూసినప్పుడు కూడా ఇది అమల్లోకి వస్తుంది' అని ఆసిఫ్ పేర్కొన్నారు. అలాగే పాక్ అణ్వాయుధాలను సౌదీ కూడా ఉపయోగించుకోవచ్చని ఆయన తెలిపారు.

భూములిచ్చి తీరాలి!

(మొదటిపేజి తరువాయి)

ప్రభుత్వం చూస్తోంది. ముఖ్యమంత్రి సొంత నియోజకవర్గం కుప్పంలో అభివృద్ధి పేరుతో ప్రభుత్వమే భూ దోపిడీకి పాల్పడుతోంది. మొన్నటివరకూ విమానాశ్రయానికి శాంతిపురం, కుప్పం మండలాల్లో 1849 ఎకరాల భూమిని త్యాగం చేశారు. హంద్రీనీవా కాల్వల కోసం మరో 700 ఎకరాలకు పైనే ఇచ్చారు. తాజాగా కుప్పం నియోజకవర్గానికి పరిశ్రమలు రానున్నాయని, ఇక ఉపాధే ఉపాధి అని ఊదరగొడుతూ రామకుప్పం మండలంలోని మణేంద్ర గ్రామ రెవెన్యూ పరిధిలో చింతకుప్పం, అత్తికుప్పం, వంకచేను గ్రామాల్లో 650 ఎకరాల్లో భూములు అవసరమని రెవెన్యూ అధికారులు డ్రోన్ సర్వే ప్రారంభించారు. మట్టి నమూనా పరీక్ష పేరుతో భూముల సర్వే సాగుతోంది. డ్రోన్ సర్వే ఎందుకు చేస్తున్నారని రైతులు రామకుప్పం తహశీల్దార్‌ను ప్రశ్నించగా ప్రభుత్వం పరిశ్రమలు పెడుతోందని, 650 ఎకరాలు అవసరమని, భూసేకరణ చేపడతున్నామని, పూర్తి వివరాలు తనకు తెలియదని మాట దాటవేశారు. రైతులు మాత్రం ఉన్న ఎకరా, అరెకరా భూములను లాక్కుంటే తమ పిల్లల భవిష్యత్ ఏంటని ఆందోళన చెందుతున్నారు. ఏడాదికి మూడు పంటలు పండే భూముల్లో వరి, మామిడి, కొబ్బరి, అరటి, వేరుశనగ, బీన్స్ లాంటి పంటలు వేస్తూ అన్నదాతలు జీవనం సాగిస్తున్నారు.

జూన్‌కు ప్లాస్టిక్ రహిత రాష్ట్రం

(మొదటిపేజి తరువాయి)


బీమా పథకం ప్రారంభించామన్నారు. అత్యంత పారదర్శకంగా 16,347 ఉపాధ్యాయ పోస్టులు భర్తీ చేశామని తెలిపారు. ఏడాదిన్నరలో రూ 10 లక్షల కోట్ల పెట్టుబడులు వచ్చాయని, తొమ్మిది లక్షల మందికి ఉద్యోగాలు వస్తాయని అన్నారు. పేదరిక నిర్మూలన కోసం పి–4 కార్యక్రమాన్ని అమలు చేస్తున్నామని తెలిపారు.

రాజకీయ ముసుగులో రౌడీయిజం, నేరాలు, ఘోరాలు చేస్తే సహించబోం

రాజకీయ ముసుగులో రౌడీయిజం, నేరాలు, ఘోరాలు చేస్తే సహించబోమని చంద్రబాబు హెచ్చరించారు. ప్రజలకు ప్రజాప్రతినిధులు రక్షణగా ఉండాలన్నారు. మాచర్ల ప్రజలు కూటమి ప్రభుత్వం వచ్చాక స్వేచ్ఛగా తిరగగలుగుతున్నారని తెలిపారు. రాజీవ్ గాంధీ హత్య అనంతరం మాచర్లలో రౌడీలు, ముఠా నేతలు... ప్రజల ఆస్తులను ధ్వంసం చేశారన్నారు. ఎన్నో ఏళ్లుగా మాచర్లలో ప్రజాస్వామ్యం, ఎన్నికలు లేవన్నారు. రాయలసీమలో ముఠా రాజకీయాలు లేకుండా చేశానని, పల్నాడులో రౌడీయిజం చేస్తే చూస్తూ ఊరుకోబోనని హెచ్చరించారు.

భారత ఐటి కంపెనీలపై తీవ్ర ప్రభావం

- హెచ్-1బి వీసాల ఫీజు పెంపుతో నష్టమే
- టెక్ పరిశ్రమ నాస్కామ్ ఆందోళన



న్యూఢిల్లీ : అమెరికా.. హెచ్-1బి వీసాల వార్షిక రుసుంను లక్ష డాలర్ల (దాదాపు రూ.88 లక్షలు)కు పెంచుతూ తీసుకున్న నిర్ణయం భారత సమాచార, సాంకేతిక (ఐటి) పరిశ్రమపై తీవ్ర ప్రతికూల ప్రభావం చూపనుందని నేషనల్ అసోసియేషన్ ఆఫ్ సాఫ్ట్‌వేర్ అండ్ సర్వీస్ కంపెనీస్ (నాస్కామ్) ఆందోళన వ్యక్తం చేసింది. ఈ రంగంలో ఉద్యోగాలు పడిపోవడంతో పాటు ఐటి కంపెనీల లాభదాయకత దెబ్బతింటుందని ఆ సంస్థ శనివారం ఓ ప్రకటనలో వెల్లడించింది. అమెరికా విధానాలు భారత ఐటి కంపెనీల విదేశీ ప్రాజెక్టులకు అంతరాయం కలిగించనుందని తెలిపింది. వీసా ఫీజుల పెంపు 24 గంటల్లోనే అమల్లోకి వస్తుందని పేర్కొనడం ప్రపంచవ్యాప్తంగా ఉన్న ఐటి వ్యాపార సంస్థలు, నిపుణుల్లో మరింత అనిశ్చితికి దారి తీసిందని తెలిపింది. 'హెచ్-1బి వీసా ఫీజుల పెంపు మోయలేని భారం. ఈ విధానం అమెరికా ఆవిష్కరణల వ్యవస్థతో పాటు ఉద్యోగాలపైనా తీవ్ర ప్రభావం చూపించనుంది. ఇది భారత కంపెనీల కోసం అమెరికాలో పని చేస్తున్న భారతీయులపైనా ప్రభావం చూపుతుంది' అని నాస్కామ్ తెలిపింది.

ఇప్పటి వరకు హెచ్-1బి వీసా ఫీజు 2,000 డాలర్ల నుంచి 5,000 డాలర్ల లోపు ఉంది. దీన్ని అమాంతం లక్ష డాలర్లకు పెంచడంతో ఐటి కంపెనీల సహా అమెరికాలో ఉద్యోగం, వీసా హెచ్-1బిపై ఆశలు పెట్టుకున్న ఉద్యోగుల్లో తీవ్ర ఆందోళన మొదలయ్యింది. ఈ వీసా కింద భారత్‌కు చెందిన అనేక కంపెనీలు ప్రయోజనం పొందుతున్నాయి. వేలాది మంది నిపుణులను అమెరికాకు పంపిస్తున్నాయి. అమెరికా ఇమిగ్రేషన్ విభాగం గణాంకాల ప్రకారం.. గడిచిన ఆర్థిక సంవత్సరం 2024-25లో హెచ్-1బి వీసా ఆమోదం పొందిన వాటిల్లో అమెజాన్, టిసిఎస్, మైక్రోసాఫ్ట్ అగ్రస్థానంలో ఉన్నాయి. హెచ్-1బి వీసాపై అమెజాన్‌లో 10,044 మంది, టిసిఎస్‌లో 5505 మంది, మైక్రోసాఫ్ట్‌లో 5189 మంది, మెటాలో 5123, ఆపిల్ 4202 మంది చొప్పున పని చేస్తోన్నారు. తర్వాత స్థానాల్లో గూగుల్ (4181), కాగ్నిజెంట్ (2493), జెపి మోర్గన్ చేజ్ (2440), వాల్‌మార్ట్ (2390), డెలాయిట్ కన్సల్టింగ్ (2353). ఇన్ఫోసిస్ (2004), హెచ్‌సిఎల్ అమెరికా (1728) టాప్‌లో 20 ఉన్నాయి.



విదేశాలపై ఆధారపడటమే.. మన శత్రువు : ప్రధాని మోడీ

అహ్మదాబాద్ : భారత్‌కు ప్రధాన శత్రువులు అంటూ ఎవ్వరూ లేరని, కానీ..విదేశాలపై ఆధారపడటమే మన ప్రధాన శత్రువు అని ప్రధానమంత్రి నరేంద్ర మోడీ అన్నారు. హెచ్-1బి వీసాల ఫీజులను అమెరికా భారీగా పెంచిన నేపథ్యంలో మోడీ వ్యాఖ్యలకు ప్రాధాన్యత ఏర్పడింది. గుజరాత్ పర్యటనలో భాగంగా శనివారం నాడు భావ్‌నగర్‌లో నిర్వహించిన ఒక సభలో మోడీ ప్రసంగించారు. 'నేడు భారత్ 'విశ్వబంధు' స్ఫూర్తితో ముందుకుసాగుతోంది. ప్రపంచంలో మనకు ప్రధాన శత్రువులు ఎవరూ లేరు. మన అతిపెద్ద శత్రువు ఇతరదేశాలపై ఆధారపడటమే. దీన్ని మనం ఓడించాలి. విదేశాలపై ఎక్కువగా ఆధారపడితే.. దేశ అభివద్ధి విఫలమవుతుంది. ప్రపంచ శాంతి, స్థిరత్వం, శ్రేయస్సు కోసం అత్యధిక జనాభా కలిగిన దేశం ఆత్మనిర్భర్‌గా మారాలి. ఇతరులపై ఆధారపడితే మన ఆత్మగౌరవం దెబ్బతింటుంది. దేశాభివృద్ధిని భావితరాలను పణంగా పెట్టలేం' అని ఆయన పేర్కొన్నారు.

అఘాయిత్యాన్ని ప్రతిఘటించిన మహిళకు నిప్పు

- బిజెపి మూకల దాష్టీకానికి బలైన బాధిత
- నిందితులందరూ ఎమ్మెల్యే మేనల్లుడి అనుచరులే
- త్రిపురలోని గోమతి జిల్లాలో ఘటన



అగర్తలా : త్రిపురలో బిజెపి మూకలు అరాచక దాడులతో రెచ్చిపోతున్నారు. గోమతి జిల్లాలోని కాకర్‌బన్ పోలీసు స్టేషన్ పరిధిలోని మీర్జాలో స్థానిక బిజెపి ఎమ్మెల్యే మేనల్లుడి నేతృత్వంలో ఆయన అనుచరులు ఈ నెల 19న రాత్రి ఓ మహిళపై అఘాయిత్యానికి ఒడిగట్టారు. ఈ యత్నాలను సదరు మహిళ తీవ్రంగా ప్రతిఘటించడంతో ఆమెకు నిప్పంటించారు. మంటల్లో సగం శరీరం కాలిపోవడంతో ఆమె చనిపోయారు. అత్యంత క్రూరమైన ఈ దాష్టీక దాడి పట్ల సర్వత్రా ఆగ్రహం వ్యక్తమవుతోంది. అయితే ఈ దాడిని ఆత్మహత్యగా చిత్రీకరించేందుకు బిజెపి నేతలు ప్రయత్నిస్తున్నారు. స్థానిక బిజెపి ఎంఎల్ఎ అనుచరులు దాడి చేయడం వల్లే తన భార్య బలైపోయిందని ఆమె భర్త చెప్పారు. అయితే ఈ ఘటనను ఆత్మహత్యకు ప్రేరేపించిన కేసుగా నమోదు చేసుకున్నట్లు పోలీసులు చెప్పారు. శనివారం తెల్లవారు జామున ఈ మృతదేహం లభ్యమైందని ఉదయ్‌పూర్ ఎస్‌డిపిఓ దేవాంజలి రే చెప్పారు. దర్యాప్తు కూడా ప్రారంభించామని ఆమె చెప్పారు. శుక్రవారం రాత్రి తనపై, తన భార్యపై కాకర్‌బన్-సల్గార్ బిజెపి ఎంఎల్ఎ జితేంద్ర మజుందార్ మేనల్లుడు మన్నా మజుందార్‌తో సహ ముగ్గురు వ్యక్తులు తీవ్రంగా దాడి చేశారని ఆ మహిళ భర్త చెప్పారు. ఆ తర్వాత తాము పోలీసు స్టేషన్‌కు వెళ్లి ఫిర్యాదు ఇచ్చామని, కానీ వారు ఫిర్యాదు తీసుకోవడానికి తిరస్కరించారని ఆయన విమర్శించారు. ఆ తర్వాత తాము ఇంటికి తిరిగి వచ్చామని, వేర్వేరుగా నిద్రపోయామని, ఉదయం లేచి చూసేసరికి, సమీపంలోని రోడ్డుపై తన భార్య సగం కాలిన మృత దేహం కనిపించిందని చెప్పారు. మన్నా మజుందార్ ఆయనతో పాటు వున్న మరో ఇద్దరు వ్యక్తులే తన భార్య మృతికి కారణమని ఆయన చెప్పారు. కాగా దీనిపై వ్యాఖ్యానించడానికి ఎంఎల్ఎ అందుబాటులో లేరు. ఈ దంపతులు కూడా ఆ ఏరియాలోని బిజెపి సభ్యులని స్థానికులు తెలిపారు.

కరేబియన్ ప్రాంతంలో అమెరికా అప్రకటిత యుద్ధం

- వెనిజులా ఆందోళన
- విచారణ జరపాలని ఐరాసకు వినతి


వెనిజులా రక్షణ మంత్రి వ్లాదిమిర్ పడ్రినో లోపెజ్

కారకాస్ : కరేబియన్ ప్రాంతంలో అమెరికా 'అప్రకటిత యుద్ధం' చేస్తోందని వెనిజులా ఆందోళన వ్యక్తం చేసింది. అమెరికా దాడులపై విచారణ జరపాలని ఐక్యరాజ్యసమితిని కోరింది. ఓడల ద్వారా మాదక ద్రవ్యాల రవాణా జరుగుతోందన్న ఆరోపణతో అమెరికా ఇటీవలి కాలంలో దాడులు చేస్తున్న విషయం తెలిసిందే. ఈ దాడుల్లో ఇప్పటికే 17 మంది ప్రాణాలు కోల్పోయారు. వెనిజులా తీరంలోని అంతర్జాతీయ జలాల్లో అమెరికా యుద్ధ నౌకలను మోహరించింది. మాదక ద్రవ్యాల రవాణాపై ఉక్కుపాదం మోపే పేరుతో పుయర్టో రికోకు ఎఫ్–35 ఫైటర్ జెట్లను కూడా పంపింది. అమెరికా చర్యలపై వెనిజులా ఆగ్రహం వ్యక్తం చేసింది. 'ఇది అప్రకటిత యుద్ధం. మాదక ద్రవ్యాలను రవాణా చేస్తున్నా లేకున్నా కరేబియన్ సముద్రంలో ప్రజలపై దాడులు చేసి చంపేస్తోంది. తమను తాము రక్షించుకునే హక్కు సైతం వారికి లేకుండా చేస్తోంది' అని రక్షణ మంత్రి వ్లాదిమిర్ పడ్రినో లోపెజ్ విమర్శించారు. అమెరికా హెచ్చరికల నేపథ్యంలో వెనిజులా నిర్వహించిన సైనిక విన్యాసాలకు ఆయన హాజరయ్యారు.

ఓ ఓడపై మరో సైనిక దాడి చేశామంటూ అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ ప్రకటన చేయడానికి కొద్ది గంటల ముందు లోపెజ్ ఈ వ్యాఖ్యలు చేశారు. తాము జరిపిన దాడిలో మాదక ద్రవ్యాలు సరఫరా చేస్తున్న ముగ్గురు హతమయ్యారని ట్రంప్ తెలిపారు. దీంతో అమెరికా దాడుల్లో ప్రాణాలు కోల్పోయిన వారి సంఖ్య 17కు చేరింది. అయితే ఈ దాడి ఎప్పుడు జరిగిందీ ట్రంప్ వివరించలేదు. అమెరికా దక్షిణ కమాండ్ ప్రాంతంలో జరిగిందని మాత్రం చెప్పారు. అసలు అమెరికా చట్టాల ప్రకారం మాదక ద్రవ్యాల రవాణా మరణశిక్ష విధించదగిన నేరమేమీ కాదు. అలాంటప్పుడు ఈ హత్యాకాండ ఎలా సాగిస్తారన్న చర్చ జరుగుతోంది. తాను దాడి చేసిన ఓడల్లో మాదక ద్రవ్యాల రవాణా జరిగిందా లేదా అనే విషయంపై కూడా అమెరికా స్పష్టత ఇవ్వలేకపోతోంది. కాగా ఓ చిన్న పడవలో నిరాయుధులైన మత్స్యకారులు ప్రయాణిస్తుంటే వారిపై క్షిపణులు, అణ్వాయుధాలు ప్రయోగించి చంపడం మానవతపై జరిగిన నేరమేనని వెనిజులా అటర్నీ జనరల్ తరేక్ విలియమ్ సాబ్ ధ్వజమెత్తారు. దీనిపై విచారణ జరపాలని ఐరాసను కోరారు.

కరేబియన్‌లో అమెరికా భారీగా నౌకా దళాన్ని మోహరించడం చూస్తుంటే వెనిజులా భూభాగంపై దాడికి అది సమాయత్తమవుతోందన్న అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. అమెరికా బెదిరింపుల నేపథ్యంలో వెనిజులా తన లా ఆర్చిలా దీవిలో మూడు రోజుల పాటు సైనిక విన్యాసాలు నిర్వహించింది. మాతృభూమిని కాపాడుకునేందుకు సైన్యంలో చేరాలని దేశాధ్యక్షులు నికొలస్ మదురో ప్రజలకు పిలుపునిచ్చారు.

ఇరాన్‌పై మళ్లీ ఆర్థిక ఆంక్షలు

- ఐరాస భద్రతా మండలి తీర్మానం

న్యూయార్క్ : ఇరాన్‌పై మరోసారి తీవ్రమైన ఆర్థిక ఆంక్షలు విధించాలని ఐక్యరాజ్యసమితి భద్రతా మండలి శుక్రవారం నిర్ణయించింది. ఈ మేరకు ఓ తీర్మానాన్ని ఆమోదించింది. ఇరాన్ చేపడుతున్న అణు కార్యక్రమం నేపథ్యంలో దానిపై ఆంక్షలు విధించాలని బ్రిటన్, ఫ్రాన్స్, జర్మనీ దేశాలు అంతకుముందు భద్రతా మండలిని కోరాయి. అణ్వాయుధాలు తయారు చేయకుండా ఇరాన్‌ను నిరోధించేందుకు ఉద్దేశించిన 2015 నాటి సంయుక్త సమగ్ర కార్యాచరణ ప్రణాళికపై (జెసిపిఒఎ) ఈ మూడు యూరోపియన్ దేశాలు సంతకాలు చేశాయి. ఒప్పందం మేరకు ఇచ్చిన హామీని ఇరాన్ ఉల్లంఘించిందని ఆ దేశాలు ఆరోపించాయి. కాగా ఆంక్షలు తిరిగి విధించకుండా ఉండేందుకు యూరోపియన్ దేశాలకు సహేతుకమైన, సమతూకంతో కూడిన ప్రతిపాదన చేశానని ఇరాన్ విదేశాంగ మంత్రి అబ్బాస్ అరాగ్చీ అంతకుముందు తెలిపారు. భద్రతా మండలి తీర్మానంపై ఓటు వేసిన అనంతరం బ్రిటన్ రాయబారి బార్బరా ఉడ్‌వర్డ్ మాట్లాడుతూ తీర్మానానికి అనుగుణంగా చర్య తీసుకోవాలని ఇరాన్‌ను కోరుతున్నామని చెప్పారు. వచ్చే వారం జరిగే ఐరాస సర్వసభ్య సమావేశంలో ఇరాన్ అణు కార్యక్రమంపై దౌత్య యత్నాలు కొనసాగుతాయని చెప్పారు. ఆంక్షలు విధించాలన్న తీర్మానంపై ఓటింగ్ జరగడానికి ముందు ఫ్రాన్స్ అధ్యక్షుడు ఇమ్మానుయేల్ మాక్రాన్ ఇజ్రాయిల్ టీవీ ఇంటర్వ్యూలో మాట్లాడుతూ ఈ నెలాఖరుకు ఇరాన్‌పై తిరిగి ఆంక్షలు విధిస్తారని ఆశిస్తున్నట్లు తెలిపారు. అయితే పరిష్కారం దిశగా చర్చలకు తలుపులు తెరిచే ఉన్నాయని ఐరాసలో ఫ్రాన్స్ రాయబారి అన్నారు. జెసిపిఒఎ కింద ఇచ్చిన అనేక హామీలను ఇరాన్ తుంగలో తొక్కిందని గత నెలలో మూడు యూరోపియన్ దేశాలు ఆరోపించాయి. ఒప్పందంలో అనుమతించిన దాని కంటే 40 రెట్లు అదనంగా యురేనియం నిల్వలను సమకూర్చుకుంటోందని విమర్శించాయి. ఇరాన్‌తో జరిగిన దౌత్య చర్చల్లో ఎలాంటి పురోగతి లేదని తెలిపాయి.

ఒబిసిల ఫెలోషిప్‌కు నిధులేవి?

- అనిశ్చితిలో వేలాదిమంది స్కాలర్లు

న్యూఢిల్లీ : జాతీయ ఫెలోషిప్‌కు అర్హత సాధించిన వేలాది మంది ఇతర వెనుకబడిన తరగతులు (ఒబిసి)కు చెందిన పరిశోధక అభ్యర్థులు (స్కాలర్లు) గత 15 నెలలుగా అనిశ్చిత పరిస్థితిలో కొట్టుమిట్టాడుతున్నారు. విశ్వవిద్యాలయాల గ్రాంటు కమిషన్ నిర్వహించే జాతీయ అర్హత పరీక్ష (యుజిసి - నెట్) లేదా విజ్ఞాన, పారిశ్రామిక పరిశోధక మండలి (సిఎస్ఐఆర్) నిర్వహించే సిఎస్ఐఆర్ నెట్ పరీక్షలో ఉత్తీర్ణులైన వారు జూనియర్ రీసెర్చ్ ఫెలోషిప్ (జెఆర్ఎఫ్) పొందడానికి అవసరమైన కట్-ఆఫ్‌ను సామాజిక, ఆర్థిక వెనుకబాటు నేపథ్యాల కారణంగా ఒబిసి అభ్యర్థులు తృటిలో చేజార్చుకుంటున్నారు. ఈ నేపథ్యంలో వీరి కోసం జాతీయ ఫెలోషిప్ కార్యక్రమాన్ని 2014-15లో ప్రారంభించారు. ఫెలోషిప్ పొందిన వారు జెఆర్ఎఫ్ అవార్డీలతో సమానంగా ప్రయోజనాలు పొందుతారు. జూనియర్ రీసెర్చ్ ఫెలోకు నెలకు రూ.37 వేలు, సీనియర్ రీసెర్చ్ ఫెలోకు రూ.42 వేలు లభిస్తాయి. దీనితో పాటు ఇంటి అద్దె అలవెన్స్, ద్వైవార్షిక కంటింజెన్సీ గ్రాంట్లు కూడా అందుతాయి. అయితే సెలక్షన్ జాబితాను విడుదల చేయాల్సిన జాతీయ వెనుకబడిన తరగతుల ఆర్థిక, అభివృద్ధి సంస్థ (ఎన్‌బిసిఎఫ్‌డిసి) గత మూడేళ్లుగా ఆ పని చేయడం లేదు. కేంద్ర న్యాయ, సాధికారత మంత్రిత్వ శాఖ నుంచి ఈ మేరకు రావాల్సిన అనుమతులు రావడం లేదని ఎన్‌బిసిఎఫ్‌డిసి పేర్కొంటోంది.

గతంలో ఫెలోషిప్‌కు అర్హులైన వారికి ప్రస్తుతం స్టయిఫండ్ అందుతోంది. అయితే సగటున రెండు నెలల ఆలస్యం జరుగుతోంది. ఒబిసిలకు ఏటా వెయ్యి జాతీయ ఫెలోషిప్‌లు అందజేయాలని కేంద్ర ప్రభుత్వం నిర్దేశించుకుంది. వీటిలో 750 ఫెలోషిప్పులను యుజిసి-నెట్ పరీక్షలో ఉత్తీర్ణులైన వారికి, 250 ఫెలోషిప్పులను సిఎస్ఐఆర్-నెట్‌లో ఉత్తీర్ణులైన వారికి అందజేస్తున్నారు. ఇతర తరగతులకు చెందిన అభ్యర్థులకు ఫెలోషిప్పులు విడుదల చేస్తున్నా.. తమను చిన్నచూపు చూడడమేమిటని ఒబిసి విద్యార్థులు ప్రశ్నిస్తున్నారు. స్టయిఫండ్ లేకుంటే సెమిస్టర్ ఫీజులు చెల్లించలేమని, ఫీల్డ్ వర్క్ చేయలేమని వారు అంటున్నారు. ఫెలోషిప్ ఇస్తున్నారన్న కారణంతో ఉద్యోగాలు ఇవ్వడం లేదని, ప్రభుత్వమేమో నిధులు విడుదల చేయడం లేదని, ఇలాంటి పరిస్థితులలో మనుగడ ఎలా సాధ్యమని వారు నిలదీస్తున్నారు. మరోవైపు పరిశోధనలకు స్వస్తి చెప్పి ఏదో ఒక ఉద్యోగం వెతుక్కోవాలని తల్లిదండ్రుల నుంచి ఒత్తిడి కూడా పెరుగుతోంది. వీరిలో కొందరికి వివాహాలు సైతం జరిగి కుటుంబాలు ఏర్పడ్డాయి. స్టయిఫండ్ లభించకపోవడంతో చదువులు కొనసాగించడం కష్టంగా మారింది. కొందరు విద్యార్థులైతే మానసిక రుగ్మతలతో బాధపడుతున్నారు.



త్రిపురలో బిజెపి గూండాల బీభత్సం

- సిపిఎం కార్యాలయం విధ్వంసం

అగర్తలా : పశ్చిమ త్రిపురలోని ప్రతాప్‌ఘర్ ఏరియాలో సిపిఎం పార్టీ కార్యాలయాన్ని బిజెపి గూండాలు ధ్వంసం చేశారు. ఈ నెల 19న అర్ధరాత్రి దాటిన తర్వాత 1.30 గంటల సమయంలో బుల్డోజరుతో వచ్చిన గూండాలు సిపిఎం స్థానిక కమిటీ కార్యాలయాన్ని కూల్చివేశారు. రాష్ట్రంలో బిజెపి అధికారంలోకి వచ్చిన తర్వాత సిపిఎం కార్యాలయంపై ఇలా దాడి చేయడం ఇది ఏడవసారి. బిజెపి మద్దతు గల గూండాలే ఈ విధ్వంసానికి పాల్పడ్డారనడానికి తమ వద్ద వీడియోక్లిప్‌లు వున్నాయని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి, త్రిపుర ప్రతిపక్ష నేత జితేంద్ర చౌదరి శనివారం తెలిపారు. ఈ విధ్వంసం, కూల్చివేతతో బిజెపి, ఆర్‌ఎస్‌ఎస్‌లు ప్రజాస్వామ్య విలువలను ఎంతలా గౌరవిస్తున్నాయో తెలుస్తోందని వ్యాఖ్యానించారు. తప్పుడు హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన బిజెపి, ప్రజా నిధులను కొల్లగొడుతూ రాష్ట్రంలోని ప్రజాస్వామ్య వాతావరణాన్ని నాశనం చేస్తోందని విమర్శించారు. ఈ దాడిని 'చీకటి ముసుగులో పాల్పడిన పిరికిపంద చర్య'గా ఆయన అభివర్ణించారు. ఈ సంఘటనపై తాము ఫిర్యాదు చేశామని, కానీ పోలీసులు ఇంతవరకు ఎలాంటి చర్యలు తీసుకోలేదన్నారు.

సిపిఎం జిల్లా కార్యదర్శి రతన్‌దాస్ మాట్లాడుతూ, ఇప్పటికి ఏడుసార్లు పార్టీ కార్యాలయాన్ని ధ్వంసం చేశారని చెప్పారు. ఈసారి గూండాలు కార్యాలయం ముందు గేటును, ఆఫీసు తలుపులను విరగ్గొట్టారని చెప్పారు. ముందస్తు ప్రణాళికతో జరిపిన దాడి ఇదని చెప్పారు. పోలీసులు ఇంతవరకు ఎవరినీ అరెస్టు చేయలేదన్నారు.

కాగా పోలీసులు దీనిపై స్పందిస్తూ, తమకు ఫిర్యాదు అందిందని చెప్పారు. దాడిలో ఉపయోగించిన జెసిబిని స్వాధీనం చేసుకున్నామని, దర్యాప్తు సాగుతోందని తూర్పు అగర్తలా పోలీసు స్టేషన్ ఆఫీసర్ ఇన్‌చార్జి సుబ్రతా దేవ్‌నాథ్ చెప్పారు. కాగా, బిజెపి జిల్లా అధ్యక్షుడు అషిమ్ భట్టాచార్జి ఈ సంఘటనపై వ్యాఖ్యానించడానికి తిరస్కరించారు.

ఐసిడిఎస్ పరిరక్షణకు మరో జాతీయ స్థాయి పోరాటం

(మొదటిపేజి తరువాయి)

చేపట్టిన తర్వాత 2014 నుంచి అంగన్‌వాడీలకు వేతనం పెంచలేదన్నారు. ఐసిడిఎస్ నిర్వీర్యానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పలు సంస్కరణలు చేపట్టి అంగన్‌వాడీలను వేధింపులకు గురిచేస్తున్నాయని వివరించారు. పౌష్టికాహారం అందించే విషయంలో విధించిన ఎఫ్ఆర్ఎస్ లాంటి నిబంధనల వల్ల అంగన్‌వాడీ సిబ్బంది, లబ్ధిదారులు ఇబ్బందులకు గురవుతున్నట్లు తెలిపారు. దీనివల్ల లబ్ధిదారుల సంఖ్య పడిపోతోందని, కొన్ని సందర్భాల్లో అంగన్‌వాడీలపై భౌతిక దాడులు జరగుతున్నాయని వివరించారు. ఉత్తరప్రదేశ్‌లో ఓ గర్భిణి భర్త అంగన్‌వాడీ కార్యకర్తపై దాడి చేసి గాయపర్చారని ఈ సందర్భంగా గుర్తు చేశారు. కోవిడ్ వంటి విపత్కర పరిస్థితిలోనూ అంగన్‌వాడీలు నూరు శాతం పౌష్టికాహారం పంపిణీ చేసినట్లు తెలిపారు. అంగన్‌వాడీ కేంద్రాల్లో తగిన హాజరు లేదంటూ షోకాజ్ నోటీసులు ఇచ్చి అంగన్‌వాడీలను వేధింపులకు గురిచేయడం దారుణమన్నారు.

మోడీ చర్యలను తిప్పికొట్టాలి : కెఎస్ లక్ష్మణరావు

మాజీ ఎమ్మెల్సీ కెఎస్.లక్ష్మణరావు మాట్లాడుతూ రాష్ట్రంలో ఏ పోరాటానికైనా స్ఫూర్తినిచ్చేది అంగన్‌వాడీల ఉద్యమమేనని తెలిపారు. మానవాభివృద్ధిలో కీలక భూమిక పోషిస్తోన్న ఐసిడిఎస్ వ్యవస్థను నిర్మూలించేందుకు ప్రధాని మోడీ కుట్ర పన్నుతున్నారని విమర్శించారు. కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ అంగన్‌వాడీ కేంద్రాలను ప్రైవేట్ రంగానికి అప్పగించే ప్రయత్నం చేయడం ఆక్షేపణీయమన్నారు.

గ్రామీణ ప్రాంతాల్లో శిశుమరణాలు తగ్గించాల్సిన, గర్భిణులకు పోషకాహారం అందించాల్సిన బాధ్యత ప్రభుత్వాలదేనని గుర్తు చేశారు. నిర్బంధాన్ని ఎదిరించి రాష్ట్రంలో రికార్డు స్థాయిలో 42 రోజులు పోరాడిన అంగన్‌వాడీలు వేతనం పెంపు, చట్టప్రకారం రూ.5 లక్షలు గ్రాట్యూటీ, పెన్షను లాంటి హక్కులు సాధించడం కోసం మరో ఉద్యమం చేపట్టాలన్నారు. ఆహ్వాన సంఘ అధ్యక్షులు డాక్టర్ ఎం.ఉదయిని తదితరులు ప్రసంగించారు. తొలుత మహాసభ ప్రారంభ సూచనగా సంఘం పతాకాన్ని సంఘం రాష్ట్ర అధ్యక్షులు బి.బేబీరాణి ఎగుర వేశారు. ఇటీవల మృతి చెందిన ఉద్యమ నేతల చిత్రపటాలకు మహాసభలో పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.సుబ్బరావమ్మ, సిఐటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సిహెచ్.నర్సింగరావు, రాష్ట్ర ఉపాధ్యక్షులు వి.ఉమామహేశ్వరరావు, రాష్ట్ర కార్యదర్శులు కె. ఉమామహేశ్వరరావు, కె.ధనలక్ష్మి, జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కాలం సుబ్బారావు, ఎం.రమేష్, అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు వై.సత్యవతి, ఈదర అన్నపూర్ణ తదితరులు పాల్గొన్నారు.

కొలువు వీసా @ రూ.కోటి

(మొదటిపేజి తరువాయి)

మాత్రమే వర్తిస్తాయి. అయితే కంపెనీలు ప్రతి దరఖాస్తుదారు కోసం ఆరు సంవత్సరాల పాటు అంతే మొత్తాన్ని చెల్లించాల్సి ఉంటుందని అమెరికా వాణిజ్య మంత్రి హోవర్డ్ లుత్నిక్ తెలిపారు. ప్రభుత్వానికి ఏటా లక్ష డాలర్లు చెల్లించి ఆ ఉద్యోగిని అట్టే పెట్టుకోవాలా లేక అతనిని స్వదేశానికి తిప్పి పంపాలా లేక అతని స్థానంలో అమెరికా ఉద్యోగిని తీసుకోవాలా అనేది కంపెనీయే నిర్ణయించుకోవాల్సి ఉంటుంది. 2004 నుంచి హెచ్-1బి దరఖాస్తుల సంఖ్యను అమెరికా ఏడాదికి 85,000కు పరిమితం చేస్తోంది. ఇప్పటి వరకూ హెచ్-1బి వీసాల కోసం వివిధ రకాల పాలనాసంబంధమైన ఫీజుల కింద 1,500 డాలర్లు మాత్రమే వసూలు చేస్తున్నారు.

చిన్న, స్టార్టప్ కంపెనీలకు శరాఘాతం

అమెరికా సిటిజన్‌షిప్ అండ్ ఇమ్మిగ్రేషన్ సర్వీసెస్ (యూఎస్‌సీఐఎస్) అందించిన డేటా ప్రకారం వచ్చే ఆర్థిక సంవత్సరంలో హెచ్-1బి వీసా దరఖాస్తుల సంఖ్య 3,59,000కు పడిపోయే అవకాశం ఉంది. ఇది నాలుగు సంవత్సరాల కనిష్ట సంఖ్య. గత ఆర్థిక సంవత్సరంలో ఈ కార్యక్రమం కింద అమెజాన్ ఎక్కువగా ప్రయోజనం పొందగా టెక్ కంపెనీలైన టాటా, మైక్రోసాఫ్ట్, మెటా, యాపిల్, గూగుల్ కూడా లబ్ది పొందాయని ప్రభుత్వ గణాంకాలు చెబుతున్నాయి. అయితే చిన్న వ్యాపార సంస్థలు, స్టార్టప్ కంపెనీలకు ట్రంప్ నిర్ణయం శరాఘాతమని వాట్సన్ ఇమ్మిగ్రేషన్ లా సంస్థకు చెందిన ఫౌండింగ్ అటర్నీ తెహ్మీనా వాట్సన్ చెప్పారు. లక్ష డాలర్ల వార్షిక ఫీజు ప్రతికూల ప్రభావం చూపుతుందని ఆమె తెలిపారు. చిన్న, మధ్య తరహా కంపెనీలు ఉద్యోగులను నియమించుకోలేక చేతులెత్తేస్తాయని అన్నారు. కాగా లక్ష డాలర్ల ఫీజు టెక్ రంగంలోనూ, అన్ని పరిశ్రమలలోనూ అమెరికా పోటీతత్వానికి అవరోధాలు సృష్టిస్తుందని కొందరు నిపుణులు చెప్పారు. కొన్ని కంపెనీలు అమెరికా వెలుపల కార్యకలాపాలు నిర్వహించే అవకాశం లేకపోలేదని వారు తెలిపారు.

ఇక ట్రంప్ కార్డులు

విదేశీ ఉద్యోగుల హెచ్-1బీ వీసా వార్షిక ఫీజును లక్ష డాలర్లకు పెంచాలన్న ట్రంప్ నిర్ణయం భారతీయులపై తీవ్ర ప్రభావం చూపబోతోంది. ఎందుకంటే వీరిలో చాలా మంది అమెరికా టెక్ కంపెనీలు, ఇతర సంస్థలలో ఉద్యోగాలు చేస్తున్నారు. ట్రంప్ నిర్ణయంతో నైపుణ్యం కలిగిన ఉద్యోగుల వీసా ఫీజు 215 డాలర్ల నుంచి భారీగా పెరుగుతుంది. అనేక యూరోపియన్ దేశాలలో సర్వసాధారణమైన ఇన్వెస్టర్ వీసా ఫీజు కూడా సంవత్సరానికి 10,000–20,000 డాలర్ల నుంచి పెరుగుతుంది. ట్రంప్ ప్రభుత్వం గోల్డ్ కార్డ్ వీసా ప్రోగ్రామ్‌ని కూడా ప్రకటించింది.

ఇందులో వ్యక్తులకు ట్రంప్ గోల్డ్ కార్డ్, ట్రంప్ ప్లాటినమ్ కార్డ్, వ్యాపారాలకు ట్రంప్ కార్పొరేట్ గోల్డ్ కార్డ్ ఉంటాయి. ప్రొఫెసర్లు, శాస్త్రవేత్తలు, ఆర్టిస్టులు, అథ్లెట్లు సహా పౌరసత్వానికి బాటలు వేసే ఉద్యోగ ఆధారిత వీసాల స్థానంలో ఈ కార్డులను ప్రవేశపెడతారు. ట్రంప్ గోల్డ్ కార్డు ధర మిలియన్ డాలర్లు. ఈ కార్డు ఉన్న వారు అమెరికాలో ఎక్కడైనా దానిని ఉపయోగించుకోవచ్చు. ట్రంప్ ప్లాటినమ్ కార్డు ధర ఐదు మిలియన్ డాలర్లు. ఈ కార్డు ఉన్న వారు అమెరికా యేతర ఆదాయంపై ఎలాంటి పన్నులు చెల్లించాల్సిన అవసరం లేకుండా ఆ దేశంలో 270 రోజులు ఉండవచ్చు. ట్రంప్ కార్పొరేట్ గోల్డ్ కార్డు ధర రెండు మిలియన్ డాలర్లు. ఈ కార్డును కొంత ఫీజుతో ఒక ఉద్యోగి నుంచి మరో ఉద్యోగికి బదిలీ చేయవచ్చు.

జీవన సౌరభం

చిన్నప్పుడు మంచి అలవాట్లు చేసుకుంటేనే పెద్దయ్యాక గొప్ప లక్ష్యాలను సాధించగలరు.

మీ కోసం

ఐదు మిరియాలు, రెండు యాలకులు, చిన్న దాల్చిన చెక్క ముక్కను మెత్తటి పొడిలా చేసుకొని, ఐదు నిమిషాలు మరిగించాలి. ఆపై ఫిల్టర్ చేసుకుని, ఒక చెంచా తేనె కలిపి ప్రతి రోజూ ఉదయాన్నే తాగడం వల్ల కఫం పోతుంది.



ఆటలు ఆడుకుందాం



తొక్కుడు బిళ్ళ ఆటంట
కుంటుతూ ఎగరాలంట
బిల్లను తొక్కుతు పెట్టెలు
జాగ్రత్తగా దాటించాలంట

కోతి కొమ్మెచ్చి ఆడాలంట
కొమ్మల్లో దాగుండాలంట
దొరికిన వారే దొంగంట
తిరిగి తిరిగి పట్టుకోవాలంట

కబడ్డీ కబడ్డీ ఆటంటా
ఆడుతు గుక్క పట్టాలంట
అవతలి వారిని తాకాలంట
దొరక్కుండా తప్పుకోవాలంట

కోకో ఆట కోలాహలమంట
ఎవర్నో ఒకర్ని లేపాలంట
లేచిన వాళ్ళు తరమాలంట
ముట్టుకోకనే కూర్చోవాలంట

దాగుడు
మూతలు
ఆడాలంట
చాటున దాగి
వుండాలంట
వెతుకులాటతో కనిపెట్టాలంట
కనిపించిన వారు ఓడిపోతారంట

కర్రా బిళ్ళ ఆడుకోవాలంట
బిళ్ళను ఎగరేసి కొట్టాలంట
అవతలి వారు పట్టుకోవాలంట
పట్టకపోతే తిరిగి విసరాలంట

గోలీలాటలో మునగాలంట
వృత్తంగా గీత గీయాలంట
అందులో గోళీలు వేయాలంట
చూపించినదాన్నే కొట్టాలంట


పులి మేకాట ఆడాలంట
మేక గట్టున మేయాలంట

పులి గాండ్రిస్తూ రావాలంట
మేక దొరక్క పారిపోవాలంట

రూకను ఎగురవేయాలంట
రాజు రాణి చెప్పాలంట
చెప్పింది పడితే గెలుస్తారంట
పడకపోతే ఓడిపోతారంట

అలనాటి ఆటలు మేలంట
ఆరోగ్యానికి హేతువులంట
విజ్ఞానానికి ప్రతీకలంట
మస్తిష్కానికి మెరుగులంట!

– నరెద్దుల రాజారెడ్డి,
96660 16636



దారి చూపండి!

పిల్లలూ, ఇక్కడ కనిపిస్తున్న రెండు ట్రక్కులు, ఓడ మీదకి వెళ్లాలి. కాస్త దారి చూపరూ!

నేను గీసిన బొమ్మ





- కె.హేమనాగశ్రీ,
4వ తరగతి,
ఎంపిపిఎస్, టి టెంపుల్,
విస్సన్నపేట.

పిల్లలూ, మీ కథలు, బొమ్మలూ పంపండి. ఇదిగో మెయిల్ ఐడీ: chinnaarips@gmail.com

నియమాలు పాటిస్తే.. నియంత్రించొచ్చు!



మనిషి రక్తంలో చక్కరస్థాయి అనియంత్రిత స్థాయిలో ఉండటమే మధుమేహం (షుగర్). ఇది వ్యాధి కాదు. శరీరంలో ఇన్సులిన్ తగ్గడం వల్ల ఏర్పడే ఒకానొక అసమానత. ఆహారం శరీరంలో జీర్ణంకాబడి గ్లూకోజ్‌గా మారుతుంది. ఇది కణజాలంలోకి గ్రహింపలేకపోవడంతో రక్తంలో చక్కర స్థాయి ఎక్కువగా ఉంటుంది. గ్లూకోజ్ కణాల్లోకి గ్రహించబడాలంటే ఇన్సులిన్ అనే హార్మోను స్రవించబడాలి. ఇన్సులిన్‌ను స్రవంచే క్లోమగ్రంధి సక్రమంగా పనిచేయకపోతే– రక్తంలోని గ్లూకోజ్ కణాల్లోకి గ్రహించబడదు. దీనివల్ల శరీరంలోని జీవకణాలకు శక్తి అందక వివిధ అవయవాలు అనారోగ్యానికి గురౌతాయి. మధుమేహ వ్యాధిగ్రస్తులు తమ ఆరోగ్య స్థితి పట్ల అప్రమత్తమై కొన్ని ఆరోగ్యపరమైన జాగ్రత్తలు పాటిస్తే దీన్ని అదుపులో ఉంచుకోవచ్చు.

ప్రపంచవ్యాప్తంగా నేడు విస్తరిస్తున్న వ్యాధుల్లో డయాబెటిక్ (మధుమేహం) లేదా షుగర్ ఒకటి. భారతదేశంలో ఈ కేసులు ఎక్కువగా నమోదవుతుండటం ఆందోళన కల్గించే అంశం. మధుమేహం నియంత్రణకు అవగాహనకు మించిన మందు లేదు. ఆహారపు అలవాట్లు, వ్యాయామం వంటివి వ్యాధి బారినపడకుండా రక్షణ కవచంలా పనిచేస్తాయి. ప్రస్తుత జీవన శైలి కారణంగా చిన్న వయస్సులోనే హార్ట్ ఎటాక్, పక్షవాతం వంటి జబ్బుల బారిన పడటం ఆందోళన కల్గిస్తోంది. కాలుష్యం మధుమేహంపై తీవ్ర ప్రభావాన్ని చూపుతోంది. వ్యాధి ప్రారంభంలోనే గుర్తించి చికిత్సలు మొదలు పెడితే త్వరగానే తగ్గిపోయే అవకాశం ఉంటుంది. అనుమానాలను పక్కన పెట్టేసి అవగాహనతో ముందుకు సాగితే మధుమేహాన్ని నియంత్రించొచ్చు. మధుమేహంతో నరాలు, గుండె, ఊపిరితిత్తులు, రక్తనాళాలు, మూత్రపిండాలు, కళ్లు, పాదాలు లాంటి ఎన్నో అవయవాలు దెబ్బతింటాయి. అందరూ ఈ వ్యాధి గురించి తెలుసుకుని దాని నుంచి రక్షణ పొందాలి.

పోషకాహారం తీసుకోవాలి

మధుమేహం వచ్చినా ఆరోగ్యకరమైన, సమతులాహారం తీసుకోవాలి. మాంసకృత్తులు, పిండి పదార్థాలు, పండ్లు, కూరగాయల వంటివన్నీ సమృద్ధిగా ఉండేలా చూసుకోవాలి. వచ్చిందని తినే ఆహారాన్ని పూర్తిగా తగ్గించేయొద్దు. ఆహార వ్యాయామాలు వంటివి ముఖ్యమే. గ్లూకోజు నియంత్రణకు వైద్యులు చెప్పినట్టుగా మందులు వేసుకోవటం, క్రమం తప్పకుండా పరీక్షలు చేసుకోవటం మరింత ముఖ్యమనే విషయాన్ని గుర్తించాలి. అవసరమైతే పోషకాహార నిపుణుల సలహా మేరకే ఆహార నియమాలు పాటించాలి.



చికిత్సా ముఖ్యమే!

ఏళ్ల తరబడి నిర్లక్ష్యం చెయ్యటం వల్ల శరీరంలోని రకరకాల అవయవాలు మళ్లీ కోలుకోలేనంత తీవ్రంగా దెబ్బతినిపోయే ప్రమాదం ఉంటుంది. మధుమేహ దుష్ప్రభావాలతో పదేళ్లకల్లా కిడ్నీలు విఫలమయ్యే ప్రమాదం ఉంది. దాన్ని గుర్తించిన ఏడాదిలోనే కిడ్నీ మార్పిడి చేస్తే మంచి ఫలితాలు ఉంటాయి. ఇతరత్రా సమస్యలు, లక్షణాలు లేవనే భ్రమలో రక్తంలో గ్లూకోజును ఏమాత్రం నిర్లక్ష్యం చెయ్యొద్దు.

అపోహలు వద్దు

సమాజంలో కొందరు తమకు 'మధుమేహం వచ్చిందని' బయటకు చెప్పుకోవాలంటేనే ఇబ్బందిపడతారు. కొంతమందిలో మందులు, ఇన్సులిన్‌పై రకరకాల అపోహలు ఉంటున్నాయి. చిట్కా వైద్యాలను పాటించటం ద్వారా అనారోగ్యాన్ని కొనితెచ్చుకున్నట్లే. షుగర్‌ను నియంత్రణలో ఉంచుకోవటానికి ఇప్పుడు సమర్థమైన మందులున్నాయి. దాన్ని నియంత్రణలో పెట్టుకుంటే దాంపత్య జీవితం విషయంలోగానీ, సంతానం విషయంలోగానీ ఎలాంటి సమస్యలుండవు.

తగిన మోతాదులో మందులు

మధుమేహ వ్యాధిగ్రస్తులు రక్తంలో గ్లూకోజుతో పాటు– ఊబకాయం, హైబీపీ, కొలెస్ట్రాల్, ట్రైగ్లిజరైడ్లు వంటి వాటి గురించి ఖచ్చితంగా పట్టించుకోవాలి. వీటిలో హైబీపీ, కొలెస్ట్రాల్, ట్రైగ్లిజరైడ్లు ఎక్కువగా ఉంటే వాటికి ఖచ్చితంగా మందులు కూడా వాడుకోవటమే మేలు.

అప్రమత్తం కావాలి

షుగర్ వ్యాధిని అదుపులో ఉంచుకోకపోతే రక్తంలో గ్లూకోజ్ ఎక్కువగా ఉండటం వల్ల నీరసంగా ఉండటం, బరువు తగ్గి నీరసంగా ఉండటం, బరువు తగ్గిపోవటం, అతిమూత్రం వంటి సమస్యలు ఎదురౌతాయి. రక్తనాళాల గోడలు త్వరితంగా పెళుసు బారతాయి. దానివల్ల కొవ్వు పదార్థాలు అడ్డుపడి రక్తనాళాలు మూసుకుపోతాయి. ఫలితంగా శరీరంలోని ముఖ్య అవయవాలు దెబ్బతినే ప్రమాదం ఉంది. త్వరితగతిన ముసలితనం ఆవరిస్తుంది. వయోబేధం లేకుండా సంక్రమించే వ్యాధి ఇది. అందువల్ల అందరూ అప్రమత్తంగా ఉండాల్సిందే.

పరీక్షలతో ఆరోగ్య పరిస్థితిపై అంచనా

ఈ వ్యాధిగ్రస్తులు ఏడాదికి ఒక్కసారైనా కొలెస్ట్రాల్ లాంటి వైద్య పరీక్షలు చేయించుకోవాలి. షుగర్ బాధితులు ఆల్కహాల్‌తోపాటుగా ధూమపాన అలవాటు, బిపి, కొవ్వు, ఊబకాయం లాంటివి ఉంటే చిన్న వయస్సులోనే గుండెపోటు, పక్షవాతం బారినపడే అవకాశం ఉంది. వ్యాధిగ్రస్తులు ఏడాదికి ఒక్కసారైనా సంబంధిత పరీక్షలు చేయించుకోవాలి.



నియంత్రణకు ఇవి పాటించండి

- ప్రతిరోజూ క్రమం తప్పకుండా వ్యాయామం చేయాలి
- ఎక్కువగా ఒకేసారి తినకుండా కొద్దిగా ఎక్కువసార్లు తినటం మేలు
- ఒత్తిడి లేని జీవితాన్ని గడపాలి. ప్రశాంతంగా ఉండటాన్ని అలవర్చుకోవాలి.
- ప్రతి చిన్న విషయానికి భయపడకుండా, ఆందోళన చెందకుండా ఉండాలి.
- మందులు మానేయకుండా ఖచ్చితంగా వాడాలి.
- పస్తులు, ఉపవాసాలకు దూరంగా ఉండాలి.
- వ్యాధి నియంత్రణ తీరుపై తరచుగా పరీక్ష చేయించుకోవాలి.
- పాదాలకు రక్షణ ఉంచుకోవాలి. చెప్పులు లేకుండా నడవరాదు.

సరైన మందులు వాడి నియంత్రణలో పెట్టుకోవాలి. మద్యపానం, ధూమపానం మానేయాలి. బిపి, షుగర్‌లను నియంత్రణలో ఉంచుకోవాలి. చెడు కొలెస్ట్రాల్ శరీరంలో ఎక్కువగా ఉంటే చిరుతిళ్ల, నూనెలో వేపిన పదార్థాలు, శీతల పానీయాలు తీసుకోవడం మానేయాలి. మంచి కొలెస్ట్రాల్ పెంచుకోవటానికి వాల్‌నట్స్, చియా విత్తనాలు తీసుకోవాలి. వారానికి 150 నిముషాలు వ్యాయామం చెయ్యాలి. మనసును ప్రశాంతంగా ఉంచుకొని, మానసిక ఒత్తిడిని తగ్గించుకోవాలి. వీటిని పాటించడం ద్వారా బాధితులు తమ ఆరోగ్యాన్ని మెరుగ్గా ఉంచుకో వచ్చు.



– డాక్టర్
కె.వేణుగోపాలరెడ్డి,
చైర్మన్,
విజిఆర్ డయాబెటిక్స్
ఆసుపత్రి,
విజయవాడ.
సెల్ : 77029 54455




ఆస్కార్ ఎంపిక జాబితాలో ఐదు తెలుగు సినిమాలు

వచ్చే ఏడాది జరగబోయే ఆస్కార్ అవార్డ్స్ కోసం ఐదు తెలుగు సినిమాలు ఎంపిక జాబితాలోకి వెళ్లాయి. ఫిల్మ్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా వీటిని ఫైనల్ చేసింది. మన దేశం నుంచి ఆస్కార్స్–2026 కోసం 24 సినిమాల్ని ఫిల్మ్ ఫెడరేషన్ ఎంపిక చేసింది. వాటిలో తెలుగు నుంచి పుష్ప 2, సంక్రాంతికి వస్తున్నాం, కన్నప్ప, కుబేర, గాంధీతాత చెట్టు చిత్రాలు ఉన్నాయి. హిందీ నుంచి ఐ వాంట్ టూ టాక్, తన్వీ ది గ్రేట్, ద బెంగాల్ ఫైల్స్, హోమ్ బౌండ్, కేసరి 2, సూపర్ బాయ్స్ ఆఫ్ మలేగావ్, హ్యూమన్స్ ఇన్ ద లూప్, జగ్నుమా, పూలే, ఫైర్ మూవీస్ ఉన్నాయి. మరాఠీ నుంచి 6, కన్నడ నుంచి ఒకటి, మణిపురి నుంచి 1, మూకీ సినిమా ఒకదాన్ని ఎంపిక చేశారు. ఇవన్నీ దేశస్థాయిలో ప్రాథమిక పరిశీలనకు ఎంపికయ్యాయి.



ఘనంగా అక్కినేని జయంతి వేడుకలు


అక్కినేని నాగేశ్వరరావు 101వ జయంతి వేడుకలు రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో శనివారం ఘనంగా జరిగాయి. హైదరాబాద్‌లోని అన్నపూర్ణ స్టూడియోలో ఆయన కుమారులు అక్కినేని వెంకట్, నాగార్జున, మనవలు నాగచైతన్య, అఖిల్ పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. సినీ, నాటకరంగ ప్రముఖులు ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఎపి, తెలంగాణా సిఎంలు చంద్రబాబు, ఎ.రేవంత్‌రెడ్డి సోషల్‌మీడియా ద్వారా అక్కినేని నాగేశ్వరరావును గుర్తుచేస్తూ సందేశాలు ఉంచారు.



నవంబర్ 14న 'శివ' రీ-రిలీజ్

అక్కినేని నాగార్జున నటించిన చిత్రాల్లో 'శివ' చాలా ప్రత్యేకం. ఇదే సినిమాతో రామ్‌గోపాల్‌వర్మ దర్శకునిగా పరిచయమయ్యారు. అక్కినేని వెంకట్, యార్లగడ్డ సురేంద్ర నిర్మించిన ఈ సినిమా 1989 అక్టోబర్ 5న రిలీజై బ్లాక్‌బస్టర్‌గా నిలిచింది. ఇళయరాజా సంగీతంలో ఈ సినిమా మ్యూజికల్ హిట్‌గానూ నిలిచింది. ఈ సినిమాని 'శివ' (1990) పేరుతోనే హిందీలో రీమేక్ చేసిన రామ్‌గోపాల్‌వర్మ అక్కడ కూడా హిట్ అందుకున్నారు. 35 ఏళ్ల తర్వాత 'శివ' మళ్లీ ప్రేక్షకుల ముందుకు నవంబర్ 14న రానుంది. ఈ విషయాన్ని నాగార్జున ప్రకటించారు.

ఆకెళ్ల భౌతిక కాయానికి అంత్యక్రియలు



ప్రముఖ సినీ, నాటక రచయిత ఆకెళ్ల వెంకట సూర్యనారాయణ (77) భౌతిక కాయానికి శనివారం అంత్యక్రియలు జరిగాయి. గత కొన్నాళ్ళుగా అనారోగ్యంతో చికిత్స పొందుతున్న ఆయన శుక్రవారం హైదరాబాద్‌లో తుదిశ్వాస విడిచారు. ఆయనకు భార్య, నలుగురు కుమార్తెలు, ఒక కుమారుడు ఉన్నారు. ఆకెళ్ళ అనే ఇంటిపేరుతోనే ఆయన సుప్రసిద్ధులు. స్వస్థలం కాకినాడ. హైదరాబాద్‌లో స్థిరపడ్డారు. ప్రభుత్వ ఉద్యోగంలో ఉంటూనే– 80 పైగా సినిమాలకు కథలు, మాటలు, 200 కథలు, 20 నవలలు రాశారు. రేడియో నాటికలు, రంగస్థల పద్య, సాంఘిక నాటకాలు, నాటికలు ఎన్నో రచించారు. వెయ్యికి పైగా టివి ఎపిసోడ్స్‌కు రూపకర్త ఆయనే. వ్యవస్థ అనే ఆయన నవల మెగాస్టార్ చిరంజీవికి సూపర్ హిట్ ఇచ్చిన మగ మహారాజు సినిమాగా రూపొందింది. అమ్మ, కళ్ళు, కాకి ఎంగిలి, క్రాస్ రోడ్స్, తలుపు, జీవన వేదం, మూడోపాదం, కొత్త సైన్యం, భయం ... లాంటి నాటికలు ఎన్నో ప్రేక్షకులను అలరించాయి. స్వాతి ముత్యం, శృతిలయలు, సిరివెన్నెల, ఆడదే ఆధారం, శ్రీమతి ఒక బహుమతి, ఆయనకు ఇద్దరు, చిలకపచ్చ కాపురం, పచ్చని సంసారం ఇలాంటి ఎన్నో సూపర్ హిట్ సినిమాలకు ఆయన రచయిత. నాటక రచయితగా 13 సార్లు నంది అవార్డులు పొంది రికార్డు సృష్టించారు. గెజిటెడ్ అధికారి స్థాయిలో రిటైరయ్యారు. అమెరికా నుంచి పిల్లలు రావటంతో అంత్యక్రియలు శనివారం పూర్తిచేశారు. పలువురు సినీ, నాటక రంగ, రాజకీయ ప్రముఖులు ఆయన భౌతికకాయాన్ని సందర్శించి ఘనంగా నివాళులర్పించారు. గుంటూరుజిల్లా తాడేపల్లిలోని అరవింద ఆర్ట్స్ కార్యాలయంలో ఆకెళ్ల చిత్రపటానికి అరవింద ఆర్ట్స్ నిర్వాహకులు గంగోత్రిసాయి, వివి స్వామి, పున్నయ్య చౌదరి, సూర్యదేవర జగన్నాథరావు, బడుగు మోహనరావు, పోలుదాసు రంగనాయకులు తదితరులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.



మంధాన మెరుపు శతకం

- 50 బంతుల్లో సెంచరీతో కోహ్లి రికార్డు బ్రేక్
- మూడో వన్డేలో టీమిండియా 43 పరుగుల తేడాతో ఓటమి
- వన్డే సిరీస్ 2-1తో ఆస్ట్రేలియా మహిళలు కైవసం



న్యూఢిల్లీ: టీమిండియా ఎడమచేతి వాటం ఓపెనర్ స్మృతి మంధాన వరుసగా మరో శతకంతో మెరిసింది. ఆస్ట్రేలియా మహిళలతో శనివారం జరిగిన మూడో, చివరి వన్డేలో మంధాన కేవలం 50బంతుల్లోనే శతకం కొట్టి టీమిండియా స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లి రికార్డును బ్రేక్ చేసింది. 2012–13లో కోహ్లి 52బంతుల్లో ఆస్ట్రేలియాపై సెంచరీ కొట్టగా.. తాజాగా మహిళా క్రికెటర్ మంధాన ఆస్ట్రేలియా మహిళలపై కేవలం 50బంతుల్లోనే శతకాన్ని పూర్తి చేసింది. కేవలం 23 బంతుల్లోనే అర్ధ సెంచరీ పూర్తి చేసిన మంధాన.. భారత మహిళల జట్టు తరఫున వన్డేల్లో వేగవంత మైన ఫిఫ్టీతో రికార్డు నెలకొల్పింది. అషే గార్డ్‌నర్ ఓవర్లో రెండు ఫోర్లతో యాభైకి చేరువైన ఈ డాషింగ్ ఓపెనర్ బౌండరీలతో ఆసీస్ బౌర్లను ఊచకోత కోస్తోంది. ఆస్ట్రేలియా నిర్దేశించిన 414 పరుగుల భారీ లక్ష్యాన్ని ఛేదించే క్రమంలో మంధాన(125; 63బంతుల్లో 17ఫోర్లు, 5సిక్సర్లు) ధనా ధన్ ఇన్నింగ్స్‌కి తోడు కెప్టెన్ హర్మన్‌ప్రీత్ కౌర్(52), ఆల్‌రౌండర్ దీప్తి శర్మ(72) బ్యాట్ ఝుళిపించారు. చివరి వరకు పోరాడిన హర్మన్‌ప్రీత్ సేన 47ఓవర్లలో 369పరుగులకు ఆలౌటైంది. హర్మన్, మంధాన క్రీజ్‌లో ఉన్నంతసేపు టీమిండియా భారీ లక్ష్యాన్ని ఛేదించేలా కనిపించినా.. వీరిద్దరి నిష్క్రమణ తర్వాత దీప్తి శర్మ మాత్రమే ఆసీస్ బౌలర్లపై ఎదురుదాడికి దిగింది. ఆస్ట్రేలియా బౌలర్లు కిమ్ గ్రాత్‌కు మూడు, మేఘ్నా స్కట్‌కు రెండు, గార్డ్‌నర్, మెక్ గ్రాత్, హారీస్, వారేహామ్‌కు ఒక్కో వికెట్ దక్కాయి. అంతకుముందు టాస్ గెలిచిన బ్యాటింగ్‌కు దిగిన ఆస్ట్రేలియాను టాపార్డర్ బ్యాటర్లు బెత్ మూనీ(138) శతకానికి తోడు జార్జియా(81), ఎలైసా పెర్రీ(68) అర్ధసెంచరీలతో రాణించారు. మరోవైపు గార్డ్‌నర్(39) కూడా రాణించడంతో ఆస్ట్రేలియా జట్టు 47.5ఓవర్లలో 412పరుగులకు ఆలౌటైంది. అరుంధతి రెడ్డికి మూడు, దీప్తి శర్మ, రేణుకా సింగ్‌కు రెండేసి, క్రాంతి గాడ్, స్నేహ్ రాణాకు ఒక్కో వికెట్ దక్కాయి. ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ బెత్ మూనీకి, సిరీస్ స్మృతి మంధానకు దక్కాయి. దీంతో మూడు వన్డేల సిరీస్‌ను ఆస్ట్రేలియా 2–1తో చేజిక్కించుకొంది.

స్కోర్‌బోర్డు...

ఆస్ట్రేలియా మహిళల ఇన్నింగ్స్: ఎలైసా హీలీ (సి)హర్మన్‌ప్రీత్ (బి)క్రాంతి గాడ్ 30, జార్జియా వోల్ (సి)ఉమా ఛెత్రి (బి)స్నేహ్ రాణా 81, ఎలైసా పెర్రీ (సి)క్రాంతి గాడ్ (బి)అరుంధతి రెడ్డి 68, బెత్ మూనీ (రనౌట్) స్నేహ్ రాణా/రీచా 138, గార్డ్‌నర్ (సి)రాధా యాదవ్ (బి)రేణుకా సింగ్ 39, తహియా మెక్‌గ్రాత్ (ఎల్‌బి)దీప్తి 14, గ్రేస్ హ్యారీస్ (సి అండ్ బి)దీప్తి 1, వారేహామ్ (సి)హర్మన్‌ప్రీత్ (బి)రేణుకా సింగ్ 16, కింగ్ (సి)స్నేహ్ రాణా (బి)అరుంధతి రెడ్డి 12, కిమ్ గ్రాత్ (సి అండ్ బి)అరుంధతి రెడ్డి 1, మేఘన్ స్కట్ (నాటౌట్) 1, అదనం 11. (47.5ఓవర్లలో ఆలౌట్) 412పరుగులు. **వికెట్ల పతనం:** 1/43, 2/150, 3/256, 4/338, 5/378, 6/379, 8/399, 9/406, 10/412 **బౌలింగ్:** క్రాంతి గాడ్ 6–0–56–1, రేణుకా సింగ్ 9–0–79–2, స్నేహ్ రాణా 10–0–68–1, అరుంధతి 8.5–0–86–3, దీప్తి వర్మ 10–0–75–2, రాధా 4–0–48–0.

భారత మహిళల ఇన్నింగ్స్: ప్రతిక రావల్ (సి)బెత్ మూనీ (బి)కిమ్ గ్రాత్ 10, మంధాన (సి)అష్లీ గార్డ్‌నర్ 125, హర్లీన్ డియోల్ (సి)బెత్ మూనీ (బి)స్కట్ 11, హర్మన్‌ప్రీత్ (ఎల్‌బి)కిమ్ గ్రాత్ 52, దీప్తి శర్మ (సి)ఛార్లీ (బి)మెక్‌గ్రాత్ 72, రీచా ఘోష్ (రనౌట్) కింగ్ 6, రాధా యాదవ్ (సి)జార్జియా (బి)వారేహామ్ 18, అరుంధతి రెడ్డి (ఎల్‌బి)గార్డ్‌నర్ 10, స్నేహ్ రాణా (స్టంప్)హీలీ (బి)స్కట్ 35, క్రాంతి గాడ్ (నాటౌట్) 8, రేణుకా సింగ్ (సి)జార్జియా (బి)కిమ్ గ్రాత్ 2, అదనం 20. (47ఓవర్లలో ఆలౌట్) 369పరుగులు. **వికెట్ల పతనం:** 1/32, 2/85, 3/206, 4/216, 5/231, 6/251, 7/289, 8/354, 9/364, 10/369 **బౌలింగ్:** స్కట్ 7–1–53–2, కిమ్ గ్రాత్ 9–1–69–3, గార్డ్‌నర్ 8–0–80–1, మెక్‌గ్రాత్ 7–0–44–1, కింగ్ 7–0–60–0, హ్యారీస్ 2–0–20–1, వారేహామ్ 7–0–42–1.

సూపర్-4లో టీమిండియాకు తొలి పరీక్ష

నేడు పాకిస్తాన్‌తో కీలక పోరు
రాత్రి 8.00గం॥లకు



దుబాయ్: ఆసియాకప్ సూపర్–4లో టీమిండియా కీలక పోరుకు సిద్ధమైంది. దుబాయ్ ఇంటర్నేషనల్ స్టేడియంలో పాకిస్తాన్‌తో ఆదివారం తలపడనుంది. ఈ మ్యాచ్‌కు కూడా రిఫరీగా జింబాబ్వేకు చెందిన ఆండీ పైక్రాఫ్ట్‌ను నియమించారు. ఎలైట్ ప్యానెల్‌లో ఉన్న పైక్రాఫ్ట్‌నే ఇండో–పాక్ మ్యాచ్‌కు రిఫరీగా ఎంపిక చేసినట్లు సమాచారం. లీగ్ దశలో భాగంగా పాకిస్తాన్‌పై ఏడు వికెట్ల తేడాతో ఘన విజయం సాధించిన టీమిండియా.. మరోదఫా ఆ జట్టును చిత్తుచేయాలని చూస్తోంది. మరోవైపు పాకిస్తాన్ జట్టు లీగ్ దశలో ఓటమికి బదులు తీర్చుకోవాలని వేచి చూస్తోంది. ఈ క్రమంలో నేడు జరిగే సూపర్–4 మ్యాచ్ హోరాహోరీగా సాగడం ఖాయం. షేక్ హ్యాండ్ ఇవ్వని విషయాన్ని మ్యాచ్ రిఫరీ తమకు తెలియజేయడం నిబంధనలకు విరుద్ధమని పాకిస్తాన్ క్రికెట్‌బోర్డు(పిసిబి) ఐసిసి, ఎసిఎకు ఫిర్యాదు చేసినా ప్రయోజనం లేకపోయింది. దీంతో కన్ను లొట్టబోయి చావుదెబ్బ తిన్న పాకిస్తాన్.. ఈ మ్యాచ్‌లో ఎలా స్పందిస్తుందో వేచిచూద్దాం.. ఎలైట్ ప్యానెల్ రిఫరీలకు అండగా ఐసిసి నిలిచింది. పైక్రాఫ్ట్ విషయంలో పాకిస్థాన్ అసంతృప్తితో ఉన్నా.. ఐసిసి మాత్రం ఆ ఎలైట్ ప్యానెల్ అంపైర్‌ను తొలగించేందుకు సుముఖంగా లేదు. దీంతో రెండోసారి కూడా ఆయనే రిఫరీగా కొనసాగనున్నాడు. **జట్లు (అంచనా..)**

భారత్: సూర్యకుమార్(కెప్టెన్), శుభ్‌మన్, అభిషేక్ శర్మ, దూబే, సంజు శాంసన్(వికెట్ కీపర్), తిలక్ వర్మ, హార్దిక్ పాండ్యా, అక్షర్ పటేల్, కుల్దీప్, వరుణ్ చక్రవర్తి, బుమ్రా.

పాకిస్తాన్: అఘా సల్మాన్(కెప్టెన్), సైమ్ అయుబ్, ఫర్హాన్, హ్యారిస్(వికెట్ కీపర్), ఫకర్ జమాన్, హసన్ నవాజ్, మహ్మద్ నవాజ్, ఫాహీమ్ అష్రాఫ్, షాహీన్ అఫ్రిది, ముఖీమ్, అబ్రార్ అహ్మద్.

ఫైనల్‌కు సాత్విక్-చిరాగ్

- చైనా మాస్టర్స్ బ్యాడ్మింటన్ టోర్నీ



లీ–నింగ్(చైనా): చైనా మాస్టర్స్ బ్యాడ్మింటన్ టోర్నీ పురుషుల డబుల్స్‌లో చిరాగ్, సాత్విక్ అదరగొట్టారు. 8వ సీడ్‌గా బరిలోకి దిగిన భారత డబుల్స్ ధ్వయం.. ఏకంగా 2వ ర్యాంక్ ఆటగాళ్లను చిత్తు చేసి ఫైనల్లోకి దూసుకెళ్లారు. శనివారం జరిగిన సెమీఫైనల్లో సాత్విక్ సాయిరాజ్ రంకిరెడ్డి–చిరాగ్ శెట్టి 21–17, 21–14తో వరుససెట్లలో మలేషియాకు చెంది న ఆరోన్ ఛియా–షో వూల్‌ను చిత్తుచేశారు. మరో డబుల్స్ సెమీస్‌లో టాప్‌సీడ్, కొరియాకు చెందిన కిమ్– ఉన్–హో, సంజ్ జీ 21–13, 21–17తో ఇండోనేషియాను ఓడించి ఫైనల్‌కు చేరారు.

Published and Printed by Mallajosyula Venkata Subrahmanya Sarma on behalf of Prajasakti Printers & Publishers Private Limited from D.No.27-30-4,Akulavari Street,Governorpet, Vijayawada, Krishna Dt., and Printed at Prajasakti Printers & Publishers Private Limited, D.No.14-12-19, Krishna Nagar, Tadepalli (M), Guntur Dt., Editor : Bendi Tulasi Das, Ph : 9490099275, email:editorprajasakthi@gmail.com, RNI Regd.No. 15795/68